వాసుల్ గత వారంలోని విశేషాల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP కపిల్ చిట్స్ 46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-1-2026 ఆదివారం సంపుటి: 31 సంచిక: 334 పేజీలు: 8+4 వెల: 8.00


## వెనిజులాపై అమెరికా దాడి

### కరాకస్‌పై భీకర దాడులు

**యుద్ధ విమానాల గర్జనతో వణికిపోయిన రాజధాని**



# మదురో బందీ

## ప్రత్యేక విమానంలో అమెరికాకు తరలింపు

ధ్రువీకరించిన యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

డ్రగ్స్‌ను అమెరికాలోకి పంపుతున్నారని ఆరోపణ

ఇక సైనిక దాడులు చేయబోమని స్పష్టీకరణ 5లో

వారి ఆధారాలు ఇవ్వండి: వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్

ఇది సైనిక దురాక్రమణే: రష్యా మండిపాటు



అమెరికా సైనికుల బందీగా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో

# పెట్టుబడుల ఊపు

### కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం

### దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం మనదే

### అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానం ఏపి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రం మారిందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'సామాజిక మాధ్యమం వేదిక సీఎం ట్వీట్ చేసారు. ఇదే అంశంపై సీఎంవో కార్యాలయం సమాచారం విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటితొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీ దక్కించుకున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ)నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల జోరు, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని వ్యాఖ్యానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని అన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన, ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. >>2



శనివారం గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విశ్వయోగి విశ్వంజీ

# తేట తెలుగు!

### భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు

### అది మన జీవన విధానం, సంస్కృతి

### శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### ఒక ప్రపంచాన్ని సృష్టించే బలం భాషలో ఉంది

### సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహా

### గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు ఆరంభం

### ఆకట్టుకున్న ఎన్టీఆర్ విగ్రహం, ఛాయాచిత్రపదర్శన



ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు అనేది కేవలం మాట్లాడే భాష మాత్రమే కాదని, అది మన జీవన విధానం. సంస్కృతి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఉద్ఘాటించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులో మూడో ప్రపంచతెలుగు మహాసభలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. సభా ప్రాంగణంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేసి, అక్కడ అతిథులు నీరాజనాలు అర్పించారు. నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలకు తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేశాయి. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వహిందీ పరిషత్తుసభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్యఅతిథిగా ఒడిశా గవర్నర్ కంభం పాటి హరిబాబు హాజరు కానున్నారు. మహాసభల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథి >>2



ట్రయల్ రన్‌కు సిద్ధమైన భోగాపురం ఎయిర్ పోర్టు

# భోగాపురానికి నేడు ఫస్ట్ ఫ్లైట్!

### ట్రయల్ రన్ ప్రారంభించనున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

### ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురానికి విమానంలో రాక

### మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు

**విజయనగరం, జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్ర చరిత్రలో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. ఈ పరిణామంతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారిపోనున్నాయి. జిల్లాలోని భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ >>2

# అంజన్న దయతోనే నాకు పునర్జన్మ



శనివారం కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకుంటున్న డిసిఎం పవన్

### ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు

### కొండగట్టు గిరిప్రదక్షిణ మార్గానికి కృషి

### అవసరమైతే తానే కరసేవకుడిగా మారుతా

### రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

### కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన

**జగిత్యాల, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో:** కొండగట్టు ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు అని గిరిప్రదక్షిణ మార్గానికి నా వంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం డిప్యూటీ సిఎంపవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితోపాటు టిటిడి బోర్డు చైర్మ న్ బి.ఆర్.నాయుడుటిటిడిసభ్యులు పాల్గొన్నారు. మొదటహెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూకు చేరుకున్న పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ >>2

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### సుక్మా జిల్లాలో 12 మంది మావోలు మృతి

### మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు

### ఎకె-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు స్వాధీనం

### అటు బీజాపూర్‌లోనూ ఎదురుకాల్పులు

### ఇద్దరు మావోయిస్టులు మృతి



**చర్ల, జనవరి 3 ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకపక్క డిజిపి శివధర్ రెడ్డి ఎదుట పిఎల్‌జిఏ కమాండర్ మావోయిస్టు కీలకనేత బాడ్సే సుక్కా అలియాస్ దేవా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకనాల రాజిరెడ్డితో సహా 21మంది మావోయిస్టులు లొంగిపోయిన సమయంలోనే ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా, బీజపూర్‌జిల్లాలలో జరిగిన రెండు వేర్వేరు >>2



దేవా

## గెరిల్లా ఆర్మీ చీఫ్ దేవా లొంగుబాటు

### తెలంగాణ డిజిపి ఎదుట కంకణాల రాజిరెడ్డి సహా 20 మంది మావోయిస్టులు కూడా.. 2లో



బళ్లారి ఎస్పీ పవన్ నెజ్జూర్(ఫైల్)

## బళ్లారి ఎస్పీ ఆత్మహత్యాయత్నం

### మొన్న పోస్టింగ్.. నిన్న సస్పెన్షన్

2లో

## డ్రగ్స్‌తో పట్టుబడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు

### హైదరాబాద్ ఓ ఇంటిపై ఈగల్ టీం దాడి

### సుధీర్‌రెడ్డిని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలింపు






కొండగట్టు అంజన్న ఆలయంలో డిసిఎం పవన్, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

# అంజన్న దయతోనే నాకు పునర్జన్మ

>> వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో ఆలయ అధికారులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు మాట ఇచ్చినట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షనీయం అన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే స్వయంగా కర సేవకుడిని అవుతానని మాట ఇచ్చారు. భవిష్యత్తులో సైతం ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొండగట్టు ఆంజనేయ స్వామికి నిధులు కేటాయించినందుకు ఏపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబుకు మరియు టిటిడికి నా ధన్యవాదాలు అని అన్నారు. కొండగట్టు అంజన్న స్వామి ఆజ్ఞ వల్లే టిటిడి వారు అమోదం లభించిందని తెలిపారు. కొండగట్టు అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించడం అభినందనియం అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఘనంగా స్వాగతం తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిప్రదిక్షణ తెలుగు రాష్ట్రాలకి, దేశానికి కూడ రక్ష అని అన్నారు. కొండగట్టు గిరి ప్రదిక్షణ కి అందరం కలిసి కరసేవా చేద్దాం అని తెలిపారు. అలాగే కొండగట్టు ఆలయ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఉత్తర తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి ఉప ముఖ్యమంత్రి వచ్చి 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయం అభివృద్ధి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు వచ్చే దీక్ష విరమణ, దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు గదుల వసతి సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘటించారు. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు సమకూర్చడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూకొండగట్టు ఆంజనేయ స్వామి అలయంకు ఏపి డిప్యూటీ సిఎం సహకారంతో 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధిలో పాలు పంచుకున్న ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మరింత ఆలయం అభివృద్ధి చేయడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సీ. చైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ , జిల్లా అధికారులు, ఆలయ ఈ.వో, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# గెరిల్లా ఆర్మీ చీఫ్ దేవా లొంగుబాటు

### తెలంగాణ డిజిపికి ఆయుధాలు అప్పగింత, రూ.20 లక్షల నగదు పోలీసులు స్వాధీనం

### బేషరతుగా లొంగిపోండి: నక్సల్స్‌కు తెలంగాణ శివధర్ రెడ్డి పిలుపు

### దేవాపై ఎన్ఐఎ రూ.75 లక్షల రివార్డు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఎపిలలో ఓ వైపు నిర్బంధం, మరోవైపు ఎదురు కాల్పులు, లొంగుబాట్లు జరుగుతుండగా తాజాగా శనివారం నాడు ఆ పార్టీ అగ్రనేత పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆ ర్మీ (పిఎల్‌జిఎ) కమాండర్ బడ్సె సుక్కా అలియాస్ దేవా, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి సహా 20 మంది నక్సలైట్లు ఆయు ధాలతో డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో ఆరుగురు మహిళలు వున్నారు. వీరి వద్ద నుంచి రెండు ఎల్ఎంజి, అమెరికాలో తయా రైన అధునాతన తుపాకి, ఇజ్రాయిల్‌లో తయారైన మరో తుపాకి. ఎనిమిది ఎకె 47 తుపాకులు, పది ఇన్సాస్ తుపాకులు, ఎనిమిది ఎస్ఎల్ఆర్ తుపాకులు, నాలుగు బిజిఎల్ తుపాకులు, 11 సింగిల్ షాట్స్ తుపాకులు, రెండు గ్రేనేడ్లు, ఒక ఎయిర్ గన్ పెద్ద ఎత్తున తూటాలను స్వాధీనం చే సుకున్నారు. లొంగిపోయిన వారిలో తెలంగాణకు చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు వుండగా మిగతా వారంతా ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన వారు.

వచ్చే మార్చి నెలాఖరుకు దేశంలో నక్సలైట్ల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ దిశగా గట్టి చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించిన నేపథ్యంలో తెలంగాణ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు ఓవైపు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు లొంగుబాట్లను ప్రోత్సహిస్తోంది. తెలంగాణలో గత ఏడాది 576 మంది నక్సలైట్లు ఆయుధాలతో పాటు లొంగిపోగా ఈ ఏడాదిలో మొదటి లొంగుబాటులో భాగంగా 20 మంది స రెండర్ అయ్యారు. లొంగిపోయిన వారిలో పిఎల్‌జిఎ కమాండర్ ఛత్తీస్‌ఘడ్‌లోని పువర్తికి చెందిన దేవాతో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి వున్నారు. ఇందులో దేవాపై 75 లక్షల రూపాయల రివార్డు వుంది. ఇతను మావోయిస్టు అగ్రనేత హిడ్మా స్వగ్రామానికి చెందిన వ్యక్తి. మావోయిస్టు పిఎల్‌జిఎలో దేవాల కీలకంగా వున్నాడు. కాగా దేవాతో పాటు లొంగిపోయిన వారిలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందినమ అవులం సోమా (32), కుంజం పొడియా అలియాస్ శ్రీకాంత్ (30). కోవసి పైకు (20), మడకం లక్కె (20), కర్టం జోగ (20), మడవి అండు (31), కుంజం చోట (21), మడకం అండా (23), కుంజం భీమా (27), మడవి కోసి (25), వేముల రాజు (35), పోడియం చైతే (25) పునెం భీమా (25) మడ కం నందయ్య (22), పుల్సం (24)తో పాటు ఎపికి చెందిన కంకణాల రాజిరెడ్డి సతీమణి ఈశ్వరి (45), హనుమకొండకు చెందిన దార సారయ్య (49)లు వున్నారు. వీరంతా దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యులుగానూ, పార్టీ క్షేత్రస్థాయి సభ్యులుగానూ వున్నారు.

**అజ్ఞాతంలో వున్న నక్సలైట్లు లొంగిపోవాలి, తెలంగాణ నుంచి 17 మందే మిగిలారు..డిజిపి వెల్లడి**

గత ఏడాది తెలంగాణలో 576 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు, 11 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ముగ్గురు డివిజనల్ కమిటీ కార్యదర్శులు, 17 మంది డివిజన్ కమిటీ సభ్యులు, 57 మంది ఏరియా కమిటీ సభ్యులు వున్నారని డిజిపి శివధర్ రె డ్డి తెలిపారు. నక్సలైట్లు ఇంత భారీ సంఖ్యలో లొంగి పోవడం వెనుక పోలీసుల సమిష్టి వ్యూహం, ప్రభుత్వ ప్రోత్సాహం వుందని ఆయన తెలిపా రు. ఇది మావోయిస్టులపై పోలీసుల విజయంగా డిజిపి తెలిపారు. గత అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నక్సలైట్లను లొంగిపోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగిపోతున్నట్లు డిజిపి తెలిపారు. మావోయిస్టు పా ర్టీలో జాతీయ స్థాయిలో కేవలం అజ్ఞాత కేడర్‌లో వున్న వారు తెలంగాణకు చెందిన వారు కేవలం 17 మంది మాత్రమే వున్నారని ఆయన తెలిపా రు. పిఎల్‌జిఎ పతనం దిశగా సాగుతోందని ఆయన తెలిపారు. అజ్ఞాతంలో వున్న మావోయిస్టులు జనంలోకి రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. లొంగిపోయిన వారికి రివార్డులు ఇవ్వడంతో పాటు సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం కల్పిస్తామని, వారిపై ఎలాంటి కేసులు వుం డకుండా చూస్తామని ఆయన తెలిపారు. తాజాగా ఛత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణకు వచ్చి ఆయుధాలతో పాటు వారే లొంగిపోయారని డిజిపి తెలిపా రు. వీరిని ఛత్తీస్‌ఘడ్‌కు పంపి అక్కడ పునరావాసం అమలయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. లొంగిపోయిన వారి పేరిట వున్న కోటీ 81 లక్షల రూపాయల రివార్డును వారికే ఇస్తున్నామని డిజిపి తెలిపారు. నక్సలైట్ల లొంగుబాటులో విశేషంగా కృషి చేస్తున్న ఎస్ఐబి పోలీసులను డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్. గ్రే హౌండ్స్ అదనపు డిజి అనిల్ కుమార్, ఇంటెలి జెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఎస్ఐబి ఐజి సుమతి తదితరులు సాల్గొన్నారు.

# పెట్టుబడుల ఊపు

>> ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషిని ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీ తర్వాత స్థానాల్లో ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) ఉన్నాయి. గతంలో ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, ఒడిశాలను దాటి పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ 9.5 శాతం, గుజరాత్ 7.1 శాతం పెట్టుబడులతో ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి. పెట్టుబడుల సదస్సుకు ముందే జరిగిన ఎంఓయూల ద్వారా భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. పలు కీలక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రెన్యూ పవర్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్, యాక్సిస్ ఎనర్జీ ఉన్నాయి. ఓర్వకల్లులో సాలిడ్ స్టేట్ బ్యాటరీ పరిశ్రమ, కుప్పంలో పాదరక్షల తయారీ యూనిట్ కి తైవాన్ సంస్థలు ముందుకు వచ్చాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో జాయింట్ వెంచర్ ద్వారా ఎడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఈజౌల్ ఇండియా ముందుకు వచ్చింది. 19వేల 500 కోట్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఆర్థిక అభివృద్ధి బోర్డు(ఈడీబీ)తో ఒప్పందం చేసుకుంది. కుప్పంలో 400 కోట్లతో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అలీజియన్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పాదరక్షల తయారీ సంస్థ పౌ చెన్ గ్రూప్ ఓ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సర్ యూనిట్ల ఉత్పత్తికి క్రియేటివ్ సెన్సర్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించాలని కోరింది. విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంతో దేశవిదేశాల పెట్టుబడిదారులు 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని గతంలో సంబంధిత అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సదస్సులో దాదాపు 5,587 మంది పాల్గొని కలసికట్టుగా విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లో రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామన్నారు. విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ 2 రోజుల భాగస్వామ్య సదస్సులో 613ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని వెల్లడించారు. వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 2019-24 రాష్ట్రానికి చీకటి పాలన అని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు 5ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు హామీ ఇచ్చామని ఇప్పటి వరకూ చేసుకున్న ఒప్పందాలు ద్వారా 25 లక్షల ఉద్యోగాల హామీ ఇస్తున్నామని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

>> ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకున్నదన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఒకేరోజు కీలక నేతల లొంగుబాటు, ఎన్ కౌంటర్లలో 14 మంది మృతిచెందడం సంచలనంగా మారింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన గడువుకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉండగా ఇప్పటికే అగ్రనేతలు అందరూ లొంగిపోతున్నారు. మరికొందరు ఎన్ కౌంటర్లలో మృతిచెందారు. కాగా మావోయిస్టు చీఫ్ తిప్పరి తిరుపతి ( దేవ్ జీ) గణపతి పాపారావు దామోదర్ తోపాటు మరో ఇద్దరు నాయకులే మావోయిస్టు పార్టీని నడిపిస్తున్నారు. వీరు సైతంలొంగిపోయే ఆస్కారం ఉందని వదంతులు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి. అదే జరిగితే మావోయిస్టు పార్టీ కనుమరుగు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి..కాగాబస్తర్ రేంజ్ పరిధిలోని సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్న సమాచారంతో డిఆర్జీ సిఆర్ పి ఎఫ్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరు వర్గాల మధ్య పలు దఫాలుగా హోరాహోరీగా కాల్పులు చోటుచేసుకోగా 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మరోవైపు బీజపూర్ జిల్లా దక్షణ ప్రాంతంలో చోటు చేసుకున్న మరో ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. రెండు ఎన్ కౌంటర్ల నుండి మొత్తం 14 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాదీన పరుచుకున్నారు. వీరిని గుర్తించాల్సి ఉంది. ఎన్ కౌంటర్ ప్రాంతం నుండి ఏకే 47, ఇన్ సాస్ రైఫిల్స్, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, భారీ సంఖ్యలో ఆయుదాలు, పేలుడు పదార్ధాలు, ఇతర మావోయిస్టు వస్తువులను స్వాదీన పరుచుకున్నారు. ఎన్ కౌంటర్లను బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజ్, సుక్మా జిల్లా ఎస్ పి గౌరవ్ రాయ్, బీజపూర్ జిల్లా ఎస్ పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ ధృవీకరించారు.

# బళ్లారి ఎస్పీ ఆత్మహత్యాయత్నం

**బళ్లారి,జనవరి 3:** కర్ణాటకలో సంచలనం సృష్టించిన బళ్లారి కాల్పుల ఘటన కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ సస్పెన్షన్‌కు గురైన జిల్లా ఎస్పీ పవన్ నెజ్జూర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, తుమకూరు జిల్లాలోని తన స్నేహితుడి ఫామ్‌హౌస్‌లో నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈనెల ఒకటోతేదీ బళ్లారిలో జరిగిన హింసాత్మక ఘటనకు కేవలం రెండు గంటల ముందే పవన్ నెజ్జూర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. 11 ఏళ్ల సర్వీసులో ఆయనకు ఇదే తొలి ఎగ్జిక్యూటివ్ పోస్టింగ్. ఈ ఘటనలో ఓ కాంగ్రెస్ కార్యకర్త మరణించడంతో, ప్రభుత్వం ఆయనపై నిర్లక్ష్యం ఆరోపణలతో వేటు వేసింది. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సర్కార్ ఒక హంతక ప్రభుత్వంగా మారిందని ప్రతిపక్ష నేత ఆర్.అశోక ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఈ ఘటనలో ఎస్పీని బలిపశువును చేశారు. బళ్లారిలో ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డిని హత్య చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలే ప్రయత్నించి, తమ సొంత కార్యకర్తనే కాల్చి చంపుకున్నారు. అధికారులపై ఒత్తిడి పెంచి వారి ఆత్మహత్యలకు ఈ ప్రభుత్వం కారణమవుతోంది. ఇది ఆత్మహత్య గ్యారెంటీ ఇచ్చే ప్రభుత్వమని అశోక తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఎస్పీ సస్పెన్షన్‌ను కర్ణాటక ప్రభుత్వం సమర్థించుకుంది. ఘటనా స్థలానికి వెంటనే వెళ్లడంలో ఎస్పీ విఫలమయ్యారని, అందుకే ఆయనపై చర్యలు తీసుకున్నామని న్యాయశాఖ మంత్రి హెచ్.కె. పాటిల్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన 30 నిమిషాలైనా సరే, ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారి వెంటనే స్పందించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్‌తో పట్టుబడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 3 ప్రభాతవార్త :** డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నానక్‌రాంగూడలో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుధీర్‌రెడ్డి డ్రగ్స్‌తో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ సమయంలో ఇంట్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ముగ్గిరిని పోలీసులు అదుపులోకి తీసుకొని పరీక్షలు చేయగా సుధీర్‌రెడ్డికి పాజిటివ్, మిగితా ఇద్దరికి నెగెటివ్ వచ్చినట్లు తెలిసింది. దీంతో సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసు స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఆతరువాత ఇతడిని బంజారాహిల్స్‌లోని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఇతడిపై గతంలో రెండు డ్రగ్స్ కేసులు ఉన్నట్లు తెలిసింది. గత కొంత కాలంగా ఈగల్ టీం ప్రతినిధులు గంజాయి, డ్రగ్స్‌విక్రేతలు, వాడకం దారులపై ప్రత్యేక నిఘాను ఉంచి తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలలో భాగంగానే శనివారం సుధీర్‌రెడ్డి పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ అంశంపై అధికారికంగా పోలీసులు స్పందించడం లేదు. సుధీర్‌రెడ్డి కుటుంబ సమస్యల కారణంగానే మనస్థాపం చెంది డ్రగ్స్‌కు అలవాటుపడ్డట్లు తెలుస్తుంది. ఇతడికి డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తుంది?ఎవరు సరఫరా చేస్తున్నారు? ఇతడితో పాటు ఎవరెవెరూ డ్రగ్స్‌కు బానిసలుగా ఉన్నారు?అన్న అంశాలను విచారణఅనంతరం పోలీసులువెల్లడించే అవకాశం కనిపిస్తుంది.

**డ్రగ్స్ కేసు విషయం నాకేమీ తెలియదు : ఇన్‌స్పెక్టర్:** డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యే కుమారుడు సుధీర్‌రెడ్డిని అరెస్టు చేశారా? అని ప్రభాతవార్త నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని వివరణ అడిగితే... డ్రగ్స్ కేసు విషయం నాకేమీ తెలియదని వివరించారు. నేను చాలా ప్రశాంతంగా ఉన్నాను. ఎలాంటి డ్రగ్స్ కేసులు నమోదు చేయలేదు. ఓ ఎమ్మెల్యే కుమారుడిని అదుపులోకి తీసు కుంటే ఇంత ప్రశాంతంగా స్టేషన్‌లో ఎలా కూర్చుంటా అన్నారు. ఎవరు డ్రగ్స్ కేసును నమోదు చేశారో? ఎవరిని అరెస్టు చేశారో? నాకెలాంటి సమాచారం లేదు. నార్సింగి పోలీసు స్టేషన్‌లో అలాంటి కేసులు నమోదు చేయలేదని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.



శనివారం గుంటూరులో తెలుగుతల్లి విగ్రహానికి నీరాజనాలు అర్పిస్తున్న ప్రముఖులు



ప్రపంచ తెలుగు మహాసభలో ఆకట్టుకున్న ఎన్టీఆర్ విగ్రహం, ఛాయాచిత్ర ప్రదర్శన

# తేట తెలుగు!

>> పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నేటి తరం పిల్లలకు మన ఆచారాలు, సంప్రదాయాలు తెలియకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అమ్మలు చందమామను చూపిస్తూ పిల్లలకు గోరుముద్దలు తినిపించేవారని, కానీ నేడు సెల్ ఫోన్లను చూపిస్తూ అన్నం తినిపించే పరిస్థితి దాపురించిందన్నారు. అమ్మ పాడే లాలిపాటలో, చెప్పే కథల్లో, జరుపుకునే పండుగల్లో తెలుగు మాధుర్యం దాగి ఉందని గుర్తుచేశారు. **పండుగల శోభ మళ్ళీ రావాలి:** గ్రామాల్లో ఒకప్పుడు సంక్రాంతి, దసరా, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలు వస్తే పండగ వాతావరణం ఉట్టిపడేదని, హరిదాసులు, గంగిరెద్దులతో సందడిగా ఉండేదని ఆయన గుర్తుచేసుకున్నారు. కానీ నేడు గ్రామాల్లో ఆ కళ కనుమరుగవుతోందన్నారు. మన పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని హితవు పలికారు. తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలుగు ఖ్యాతిని దేశవిదేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని స్పీకర్ కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ద్వారానే సామాన్యులైన ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగారని, 25 ఏళ్ల వయసులో తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి నేడు సభాపతి స్థానంలో కూర్చునేలా చేసింది ఎన్టీఆరేనని భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసంలో మాతృభాష ఆవశ్యకతను నొక్కిచెప్పిన స్పీకర్.. ప్రభుత్వం తరఫున తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభల్లో మేధావులు చేసే తీర్మానాలను తనకు పంపాలని కోరారు. ఆ తీర్మానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, చర్చించి, ప్రభుత్వం ద్వారా అమలు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సత్యసాయి బాబా సన్నిధిలో, ఎన్టీఆర్ కళావేదికపై ఈ కార్యక్రమం జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం మూడు రోజులూ తాను ఈ సభల్లోనే ఉంటానని స్పష్టం చేశారు.

మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ పాల్గొని ప్రసంగించారు. 'ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి' అని ఆకాంక్షి ంచారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. "తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి" అని సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నారు. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వాహకులు పలువురు న్యాయమూర్తులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ఛాయచిత్ర ప్రదర్శన ,ఆయన కృష్ణ ఆహార్యంలో విగ్రహం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సభలకు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. శనివారం రాత్రికే ఆయన గుంటూరు చేరుకోనున్నారు. ఉత్తరాఖండ్ జ్యోతిష్మఠ్ జగద్గురు ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి స్వామి ప్రత్యక్ చైతన్య ముకుందానందగిరి శంకరాచార్య మహరాజ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శాసనమండలి ఛైర్మన్ పి.మోషేనురాజు, మంత్రులు పాల్గొంటారు. సాయంత్రం జరిగే కార్యక్రమాలకు త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి హాజరవుతారు. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత సేవా పురస్కారాల ప్రదానం జరగనుంది.

# భోగాపురానికి నేడు ఫస్ట్ ఫ్లైట్!

>> విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి విమానం దిగబోతోంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11గంటలకు కేంద్ర పౌర విమాన యానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు విమానయానశాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈమే నెల నుంచే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనున్నది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారే అవకాశం ఉంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ దిశ మారిపోతుంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రూపు దిద్దుకుంటోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. భూ సేకరణ, న్యాయపరమైన చిక్కులు అధిగమించి 2023మే 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆ రోజే ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న దాని కంటే ముందే సిద్ధం అయ్యింది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. విమానాశ్రయంలో డిసెంబర్ 2025 నాటికి 91.7 పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4న విమానాల ట్రయల్‌రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ, గ్రౌండ్ స్టాఫ్, సెక్యూరిటీ, టికెటింగ్,కార్గో హ్యాండ్లింగ్‌లో సుమారు 5,000 నుండి 10,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. క్యాబ్ సర్వీసులు, హోటల్ పరిశ్రమ, టూరిజం గైడ్‌లు మరియు మెయింటెనెన్స్ సర్వీసుల ద్వారా మరో 20,000 మందికి పైగా ఉపాధి లభిస్తుంది. భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు, అరకు తదితర పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది.

## వారం - వర్జ్యం

04-01-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
కృ.పాడ్యమి మ.12.34
పునర్వసు మ.3.15
వర్జ్యం : ఉ.10.12-12.07
దు.సా.4.15-5.00
శుభసమయం : సా.6.25-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆశాంతం వినండి. తొందరపాటు మాటలు, పరుష సంభాషలు తగాదాలు లాభించవు.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఋణం చేయడం, ఋణం ఇవ్వడం రెండూ కలిసి రావు.

**మిథునం:** సినీ, కళా రంగాలలోని వారు వస్త్ర వ్యాపారస్తులు జాగరూకతతో మెలగవలసి వుంటుంది. ప్రయాణాలు.

**కర్కాటకం:** ఒకటికి రెండు సార్లు ఆలోచించి విదానంగా అడుగులు వేయడం మంచిది. పనులు మందకొడిగా సాగుతాయి.

**సింహం:**పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరిస్తుంది. వెనువెంటనే పూర్తవుతాయి. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందనంగా ఎవరికీ సర్ది చెప్పలేరు.

**తుల :** దైవం మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు పరుస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**వృశ్చికం:** సాధ్యమైనంత వరకు పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. ప్రయత్నంలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**ధనుస్సు:** బాధ్యతలు అధికమవుతాయి. వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి. ఉద్యోగులకు బదిలీలువుంటాయి.

**మకరం:**రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. నూతన ఒప్పందాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:**ఉపయుక్తం లేని అంశాలు ఈరోజు కాలహరణానికి కారణం అవుతాయి. కోర్టు తీర్పులు అలసటకు గురిచేస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. స్వల్ప ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన సావిత్రిబాయి పూలే

### - సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ఘన నివాళి అర్పించారు. మహిళలకు విద్యావంతులుగా చేయాలనే లక్ష్యంతో ఆనాడు సమాజ కట్టుబాట్లను ధిక్కరించి ఆమె చేసిన సాహసం నేటి ఆధునిక మహిళా శక్తికి బలమైన పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మహిళల విద్యకే పరిమితం కాకుండా, పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకునే స్థాయికి మహిళలను తీసుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఆమె చూపిన దారిలోనే నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. సమాజంలో సగభాగమైన మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర పోషించారని సీఎం గుర్తు చేశారు. అందుకే ఆధునిక మహిళలు ఆమెకు సదా కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా విద్యకు వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలేకు మరోసారి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ట్వీట్‌లో తెలిపారు. దేశ మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే .. లోకేశ్ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని, స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం జీవితాంతం కృషిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తిమంతమైన సాధనంగా భావించారన్నారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారని, నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అనీ అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని లోకేశ్ పేర్కొన్నారు.



పైలాన్‌ను ఆవిష్కరణ

## వైసిపి పాలనలో డ్రగ్స్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్

### అభ్యుదయం సైకిల్‌యాత్రలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

### ఇచ్ఛాపురంలో డ్రగ్స్ వద్దు బ్రో పైలాన్ ఆవిష్కరించిన హోం మంత్రి అనిత

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 3 ప్రభాతవార్త:** గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో డ్రగ్స్ రాకెట్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు ఇచ్ఛాపురంలో జరిగింది. డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నవంబర్ 12న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభించిన సైకిల్‌యాత్ర 1300 కిలోమీటర్లు మేర సాగి ఇచ్ఛాపురంలో ముగిసింది. ఇందుకు చిహ్నంగా స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద పైలాన్‌ను ఏర్పాటు చేశారు. ఈ పైలాన్‌ను రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గతంలో దేశంలో ఏ మూలన డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవని అన్నారు. రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ అప్పటి పాదయాత్రలో గంజాయి దుస్థితి తెలుసుకుని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గంజాయిపై ఉక్కుపాదం మోపారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడమే సంకల్పమని అన్నారు. పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిసై రాష్ట్రం చిన్నాభిన్నమైందని అటువంటి దుస్థితి రాష్ట్రానికి రాకూడదని ఈగల్ టీం ఏర్పాటు చేసి డేగ కళ్లతో పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గంజాయి వ్యాపారులతో కూడా కమిషన్‌కు మాట్లాడుకుని ఒరిస్సా నుంచి గంజాయి రవాణాకు ప్రోత్సహించేవారని అన్నారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా గంజాయి పంటలను నాశనం చేసి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించామని అన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ గంజాయి పేరెత్తితే మొక్క తేవాలన్నా భయపడే విధంగా వ్యవస్థ పని చేస్తోంది.

# తిరుమల సమాచారం

## ముందస్తు ప్రణాళికలతోనే ఆలయాల్లో సమయానికి కైంకర్యాలు, వాహనసేవలు

### - టిటిడి ఇఒ ఎకె సింఘాల్



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం అనుబంధంగా ఉన్న ఆలయాలు,స్థానిక ఆలయాల విశిష్టతను భక్తులకు అందించేందుకు అనవరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఆలయాల్లో క్యూలైన్లు, సిసిటివిలు, సెక్యూరిటీ, రవాణా, ట్రాఫిక్ తదితర అంశాలపై ,సరైన సమయానికి కైంకర్యాలు, వాహనసేవలకు సంబంధించి ,ప్రధాన ఉత్సవాలు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు ఉండాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాల ప్రాశస్త్యం, శిల్ప సౌందర్యం ప్రధాన అంశాలు.

## 'గోవింద'రాజ ఆలయంలో భద్రతా వైఫల్యం!

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామికి అన్నగా పిలువబడే తిరుపతినగరం నడిబొడ్డున కొలువైన శ్రీగోవిందరాజస్వామి ఆలయం గోపురంపైకి ఓ వ్యక్తి రాత్రివేళ ఎక్కి కలశాలు లాగడానికి చేసిన విఫలయత్నం తిరుమల తిరుపతిదేవస్థానం పెద్దలనేగాక తిరుపతివాసులను భయభ్రాంతులకు గురిచేసింది. శుక్రవారం రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఏకాంతసేవ ముగిసిన తరువాత ఆలయ అధికారులు, అర్చకులు భద్రత సిబ్బంది ఆలయ ప్రధాన ద్వారం తలుపులు, మహద్వారం తలుపులు మూసివేశారు. అంతా వారివారి ఇళ్ళకు చేరుకున్నారు.సరిగ్గా అదే సమయంలో భక్తుడి రూపంలో ఓ వ్యక్తి అప్పటికే మద్యంసేవించిన మత్తులో ఆలయం గోడపైకి ఎగబడి లోపలకు వెళ్ళాడు. ఆలయ మహద్వారం దాటుకుని ఏకం గా గోపురంపైకి రాత్రి 11గంటల ప్రాంతంలో చేరుకున్నాడు. అక్కడ బంగారుపూతతో ఉన్న కలశాలను మూడింటిని లాగడానికి ప్రయత్నిం చాడు. కొంతసేపటి తరువాత చిన్నపాటి శబ్దాలు రావడంతో స్థానికులు గమనించి భద్రత సిబ్బందికి తెలిపారు. అప్రమత్తమైన భద్రత సిబ్బంది ఆలయంలోపలకు చేరుకుని గోపురంపైన కూర్చున్న వ్యక్తిని గుర్తించారు. వెంటనే తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, ఈస్టు పోలీసులు, అగ్నిమాపకశాఖసిబ్బంది, టిటిడి విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని గోపురంపై కూర్చున్న వ్యక్తిని క్రిందకు దించేందుకు చేసిన ప్రయత్నాలు, మంచిమాటలు ఫలించలేదు. తనకు 90ఎంఎల్ మద్యంసీసా తీసుకువస్తే క్రిందకు దిగుతానని పోలీసులతో వాదనలకు దిగాడు. తీరా రెండుగంటల తరువాత అగ్నిమాపక సిబ్బంది బలమైన త్రాళ్ళ సాయంతో గోపురంపైకి చేరుకుని అక్కడ ఉన్న వ్యక్తిని క్రిందకు దించారు. తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అంతా ఊపిరిపీల్చుకున్నారు.

**- సినిమా ఫక్కీలో ఆలయంలోపలకు:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో భద్రత వైఫల్యం మరోసారి ప్రస్ఫుటమైంది. నిత్యం ఇరవైవేలమంది నుండి ముప్పైవేలమందివరకు భక్తులు ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ఉదయం నుండి రాత్రి 9గంటల వరకు ఆలయంలో భక్తులకు నిరంతరంయంగా దర్శనం కల్పిస్తున్నారు. రాత్రి ఏకాంతసేవ తరువాత ఆలయంలోపల భక్తులు ఎవరూ లేరని నిర్ధారించుకున్న తరువాత ఆలయం తలుపులు మూసివేస్తారు. అలాంటిది శుక్రవారం రాత్రి కట్టుదిట్టమైన భద్రత ఉండే గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి 11గంటల ప్రాంతంలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు బయటపడింది. ఆలయం గోడ దూకి గోపురంపైకి చేరుకున్నా భద్రత సిబ్బందిగానీ, సిసికెమెరాలద్వారా టిటిడి కమాండ్ కంట్రోల్ కేంద్రం సిబ్బందిగానీ గుర్తించలేకపోవడం పనితీరు వైఫల్యం తేటతెల్లం చేసింది. పైకి ఎగబడిన వ్యక్తిని తెలంగాణ నిజామాబాద్ జిల్లా కూర్మవాడ పెద్దమల్లారెడ్డి కాలనీకి చెందిన "కుతడి తిరుపతి"(43)గా పోలీసులు తేల్చారు.యాత్రికులతో కలసి ఆలయంలోపల ఉన్న టెంట్‌కొయ్యలమీదుగా గోపురంపైకి ఎక్కినట్లు తెలిపాడు. మతిస్థిమితం లేని వ్యక్తిగా, మద్యం మత్తులో ఉన్నట్లు అతనిని పోలీసులు అదుపులోకితీసుకున్నట్లు టిటిడి వర్గాల ప్రకటన . తిరుపతినగరం నడిబొడ్డున ఉన్న టిటిడి గోవిందరాజస్వామి ఆలయం ఒక పవిత్రమైన క్షేత్రం.

## రిలయన్స్‌సంస్థ టిటిడికి రూ.3కోట్లు విరాళం

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కు రిలయన్స్ సంస్థ పలు పథకాలకు మూడుకోట్ల రూపాయలు విరాళం అందించింది. ఆ సంస్థ సిఇఒ ,ఇడి పిఎంఎస్ ప్రసాద్ శనివారం ఉదయం టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్‌కు డిడిని అందజేశారు. రిలయన్స్ సంస్థ పలు దఫాలుగా పలు రకాలుగా టిటిడికి ఇతోధిక సేవలం దించడమే గాక విరాళాలు అందిస్తోంది.

## ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు దాత విరాళం అందించాడు. ఒడిశ్శాకు చెందిన శివంకాండీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిని ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందించారు.

## సూర్యజయంతికి విస్తృత ఏర్పాట్లు

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథి ఘడియల్లో ఈనెల 25వతేదీ సూర్య జయంతి (రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభ వంగా జరిపించేందుకు టిటిడి అధి కారులు సన్నాహాలు చేస్తున్నారు. 25న ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఒకేరోజు ఏడు వాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆరోజు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దు చేసింది. ఈ మినీబ్రహ్మోత్సవం కోసం అన్ని రకాల ఏర్పాట్లు, మాఢవీధుల్లో గ్యాలరీలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, జర్మన్ షెడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు.


**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
ANANTHAPURAMU - 515 002 (A.P.) INDIA

**XV CONVOCATION NOTIFICATION**

The XV Convocation of Jawaharlal Nehru Technological University Anantapur, Ananthapuramu is tentatively scheduled in the month of February/March, 2026. All UG, PG and Ph.D. Candidates who are qualified for the award of degree during the Academic year 2024-25 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in / originaldegree) on or before **15.02.2026.** Only Ph.D. Awardees and Gold Medalists will receive the degrees on the dais and others will receive their degrees through registered Post/Courier. Further details can be seen in the web site: www.jntua.ac.in under Examinations section.

Date: 04.01.2026 **Sd/- REGISTRAR**

**AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.**
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237

**CORRIGENDUM**

**Employment Notification No.3/2025, Dt. 03.01.2026**

In continuation of the recruitment notification Issued earlier for various **contract/ deputation posts** in **Amaravati Growth and infrastructure Corporation Limited (AGICL)**, it is hereby informed that the **salary and allowance details for the following posts stand revised** as indicated below:

| Sl. No. | Name of the Post | Details as Published | Revised Details |
|---|---|---|---|
| 1 | Receptionist | Salary: Rs.50,000/-p.m. | Salary: Rs. 25,000/-p.m. |
| | | Health Insurance Allowance: Rs. 10,000/- p.m. | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 2 | Data Entry Operator (DEO) | As per earlier notification | Salary: Rs. 25,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 3 | ITSupport/IT Executive | As per earlier notification | Salary: Rs. 40,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 4 | Assistant Engineer(AE) | As per earlier notification | Salary: Rs. 55,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 10,000/- p.m. |
| 5 | Administrative Officer(AO) | As per earlier notification | Salary: Rs. 40,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |

All other **terms and conditions**, including **nature of engagement, eligibility, selection process, and contract conditions,remain unchanged.**
This corrigendum shall form an **integral part of the original recruitment notification** and shall be read in conjunction with the same.

**Sd/- Managing Director, AGICL, Amaravati.**


## ప్రణాళికలతో రికార్డు స్థాయిలో వైకుంఠదర్శనాలు

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు పటిష్టవ్యూహంతో ముందస్తు ప్రణాళికలతో చక్కగా అమలుచేస్తున్న టిటిడి అధికారులు తొలిమూడురోజులు సఫలీకృతులయ్యారు. ఆ తరువాత సామాన్యభక్తులకు సర్వదర్శనాలు అమలుచేయడంతో నాల్గవరోజు శుక్రవారం ఏకధాటిగా 83,032మంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించడం దశాబ్దకాలంలో టిటిడి రికార్డు సృష్టించింది. శుక్రవారం శ్రీవారికి అభిషేకసేవ జరుగుతుంది. అయినా సర్వదర్శనంలో భక్తులను ఆ సేవ నిర్వహించే సమయంలో కూడా అనుమతించడంతో తమజన్మధన్యమైందని చూసినవాళ్ళు పునీతులయ్యారు. కాగా ఐదవరోజు శనివారం తిరుమలలో సాధారణ సర్వదర్శనంలో భక్తులు ఎటువంటి టోకెన్, టిక్కెట్ లేకున్నా కృష్ణతేజ కూడలి నుండి క్యూలైన్లలోనికి ప్రవేశిస్తున్నారు. రాత్రి 7గంటల వరకు 43వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించడంలో టిటిడి పూర్తిస్థాయిలో విజయవంతమవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన వైకుంఠద్వార దర్శనాలు కల్పించడంలో పెద్ద పొరబాట్లు, నిర్లక్ష్యంతో ఈ ఏడాది టిటిడిలో బోర్డు సభ్యుల నుండి ఉన్నతాధికారులు, క్రిందిస్థాయి అధికారులు వరకు ప్రతి ఒక్కరి బాధ్యతను, భద్రతను గుర్తుచేసేలా పక్కా వ్యూహంతో సాఫీగా చేస్తున్నారు. తమిళనాడు, కర్నాటక,మహారాష్ట్ర, కేరళ తెలుగురాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. టిటిడి ఉన్నతాధికారులు ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎక్కడా చిన్నపాటి పొరబాట్లు, తప్పిదాలు జరగకుండా ఎవరికివారే అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు బాధ్యతతో ఆలయ మాఢవీధులు, వెలుపల క్యూలైన్లలో సకల సౌకర్యాలు భక్తులకు కల్పిస్తూ క్యూలైన్లను చక్కగా తోపులాటకు అవకాశం లేకుండా నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేయడం టిటిడి అధికారుల పనితీరుకు నిదర్శనం, భక్తులు ప్రశాంతంగా,సాఫీగా క్యూలైన్లలోనికి చేరుకునేలా,ఆలయంలోపలకు చేరుకునే వరకు తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. లక్షమందికిపైగా భక్తులు చేరుకున్నా వైకుంఠమ్ 1లోని ఇంటిగ్రేటెడ్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరాయంగా ఏఐ విధానంలో పర్యవేక్షిస్తూ క్యూలైన్లను కదిలేలా చూస్తున్నారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ,టీ,పాలు అందించేలా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వయంగా పరిశీలిస్తున్నారు. పదిరోజుల వైకుంఠ దర్శనాలను మరో ఐదురోజులు కూడా మరింత ప్రశాంతంగా, భక్తులు ఆనందించేలా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు నిమగ్నమయ్యారు. వైకుంఠద్వార దర్శనాల్లో తొలిరోజు డిసెంబర్ 30న 67,053మంది భక్తులు, 31న 70,256మంది భక్తులు, జనవరి 1న 65,225మంది భక్తులు, నాల్గవరోజు శుక్రవారం 83,032మంది భక్తులకు దర్శనాలు చేయించడం టిటిడి అధికారుల సమిష్టికృషికి నిదర్శనం.

## సంక్రాంతి పండుగ దృష్ట్యా - విజయవాడ వెస్ట్ బైపాస్‌లో కాజ నుంచి గొల్లపూడి వరకు ఒకవైపే వాహనాలకు అనుమతి

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ దృష్ట్యా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ వెస్ట్ బైపాస్‌లో కాజ నుంచి గొల్లపూడి వరకు ఒకవైపు వాహనాలకు అనుమతినిచ్చింది. తొలుత కార్లు, ద్విచక్ర వాహనాలను ఈ మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్ మీదుగా నేరుగా గొల్లపూడి, అక్కడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా ఏలూరు వైపు వెళ్లవచ్చు. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాక్షి కంగా ఒక వైపు వాహనాలు వెళ్లేందుకు అనుమతినిచ్చే దిశలో ఆలోచన చేస్తున్నారు. వెస్ట్ బైపాస్‌లో భాగంగా కాజ- గొల్లపూడి మధ్య 17.88 కి.మీ, గొల్లపూడి- చిన్నఅవుటపల్లి మధ్య 30 కి.మీ. ఆరు వరుసల హైవే నిర్మాణం చేపట్టారు. గొల్లపూడి- చిన్నఅవుటపల్లి మధ్య నిర్మాణం పూర్తికాగా నవంబరు నుంచి ఇందులో అన్ని వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. ఇప్పుడు కాజ- గొల్లపూడి మధ్య కూడా ఒకవైపు వాహనాలను అనుమతించనున్నారు. కాజ నుంచి గొల్లపూడి వైపు (ఒకవైపు) మార్గాన్ని సంక్రాంతికి సిద్ధం చేస్తున్నారు. చెన్నై- కోల్‌కతా హైవేకు ఈ వెస్ట్ బైపాస్‌లోకి అనుసంధానం అయ్యే పనుల్లో ఒకవైపు పూర్తయ్యాయి. దీంతో చెన్నై, ఒంగోలు, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలను కాజ సమీపంలో వెస్ట్ బైపాస్‌లోకి వెళ్లి గొల్లపూడి చేరుకొని, అక్కడ విజయవాడ- హైదారాబాద్ హైవేలో కలవవచ్చు. ఏలూరు వైపు వెళ్లే వాహనాలు గొల్లపూడి వద్ద దిగకుండా నేరుగా చిన్నఅవుటపల్లి మీదుగా ఏలూరు రోడ్డుపైకి చేరుకోవచ్చు. దీనివల్ల గుంటూరు వైపు నుంచి వచ్చే కార్లు విజయవాడ నగరంలోకి రావాల్సి అవసరం లేకుండానే బైపాస్‌లో ఒకవైపు ప్రయాణించి హైదరాబాద్ వైపుగాని, ఏలూరువైపు వెళ్లవచ్చు. ఇందుకు వీలుగా సంక్రాంతి నాటికి అధికారులు పనులు పూర్తి చేయనున్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank**

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020, ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్ ఐడి: cb13591@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది 20.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం: 20.01.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 19.01.2026, సా॥ 06.00 గం॥ లోపు**

| ప. నెం | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | బకాయి మొత్తం | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు |
|---|---|---|---|
| 1 | శ్రీ కనమర్లపూడి శ్రీనివాసరావు, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు మరియు శ్రీ చక్కా మల్లిఖార్జునరావు, తండ్రి: వరప్రసాద్ | రూ. 388.13 లక్షలు తేది 30.11.2025 నాటికి | పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-జిల్లా, దెందులూరు మండలం, గోపన్నపాలెం గ్రామ పంచాయతీ, వీరవరం గ్రామం, ఆర్.ఎస్ నెం. 108/5, (1 నుండి 25 ఐటెంలు), ప్లాట్ నెంబు. 33 నుండి 57 వరకు (మొత్తం 25 ప్లాట్లు) కలిపి మొత్తం విస్తీర్ణం 6404.60 చ॥గ॥లు ఖాళీ స్థలం (లేఅవుటు) యావత్తు. సేల్ డీడ్ నెం.1920/2012 ద్వారా శ్రీ కనమర్లపూడి శ్రీనివాసరావు, తోలం శ్రీనివాసరావు మరియు చక్కా మల్లిఖార్జునరావు పేరున రిజిస్టర్ అయినది. హద్దులు డీడ్ ప్రకారం. |

ఐటెం నెం.1 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.33 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 5.35 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.54 లక్షలు
ఐటెం నెం.2 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.34 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.33 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.0.44 లక్షలు
ఐటెం నెం.3 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.35 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 5.35 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.54 లక్షలు
ఐటెం నెం.4 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.36 లోని 300.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 5.39 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.54 లక్షలు
ఐటెం నెం.5 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.37 లోని 140.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 2.52 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.26 లక్షలు
ఐటెం నెం.6 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.38 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.31 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.44 లక్షలు
ఐటెం నెం.7 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.39 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.8 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.40 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.9 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.41 లోని 260.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.67 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.47 లక్షలు
ఐటెం నెం.10 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.42 లోని 226.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.11 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.43 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.12: సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.44 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.13 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.45 లోని 340.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 6.11 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.62 లక్షలు
ఐటెం నెం.14 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.46 లోని 286.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 5.14 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.52 లక్షలు
ఐటెం నెం.15 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.47 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.16 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.48 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.17 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.49 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు
ఐటెం నెం.18 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.50 లోని 320.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 5.80 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.58 లక్షలు
ఐటెం నెం.19 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.51 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.85 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.49 లక్షలు
ఐటెం నెం.20 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.52 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.85 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.49 లక్షలు
ఐటెం నెం.21 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.53 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.32 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.44 లక్షలు
ఐటెం నెం.22 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.54 లోని 138.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 2.57 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.26 లక్షలు
ఐటెం నెం.23 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.55 లోని 155.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 2.79 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.28 లక్షలు
ఐటెం నెం.24 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.56 లోని 225.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.06 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.41 లక్షలు
ఐటెం నెం.25 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.57 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
రిజర్వు ధర : రూ. 4.32 లక్షలు ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.44 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 12.01.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7095199455, 8332956773

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 19.01.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 29.12.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్ Canara Bank**

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020.
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 22.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం: 22.01.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 21.01.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు**

| ప. నెం | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|
| 1 | M/s శ్రీ బాలాజీ రైస్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ. మేడపాటి నరేంద్ర రెడ్డి, తండ్రి: ఎమ్ వీర రాఘవ రెడ్డి మరియు శ్రీమతి మేడపాటి పద్మావతి, భర్త: మేడపాటి నరేంద్ర రెడ్డి. తేది 30.11.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 64.88 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | పశ్చిమగోదావరి, పెనుగొండ ఎస్ఆర్‌ఒ, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ గ్రామం, ఆర్.ఎస్. నెం. 132/12 నందు మొత్తం ఎ. 0.99 సెంట్లులో దక్షిణంవైపు ఎ. 0.60 సెంట్లులో పడమరవైపు ఎ. 0-45 సెంట్లులో మధ్యలోనున్న ఎ. 0.15 సెంట్లులో ఉత్తరంవైపునున్న ఎ. 0-10 ½ సెంట్లు = 522 చ॥గ॥ ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 30.53 లక్షలు | రూ. 3.06 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం: 19.01.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 21.01.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 30.12.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జిల్లాల మార్పులు అధికారికంగా అమల్లోకి గత నెలాఖరు నుంచే వచ్చాయి, జిల్లాల పునర్విభజన, రెండు కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు ప్రజలకుమరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని సీఎం చంద్రబాబు కేబినెట్ భేటీలో స్పష్టం చేసినట్లు సమాచారం. కొత్తగా ఏర్పడిన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు స్థానిక అభివృద్ధి, పాలనా సమన్వయానికి కీలకంగా మారనున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడం, అభివృద్ధి వికేంద్రీకరణ, పాలనా వేగం పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గూడురులోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. రంపచోడవరం ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు, ఒకే పార్లమెంట్ పరిధిలో మూడు జిల్లాలు ఉన్నా కూడా ఈ జిల్లా ఏర్పాటు చేశామని వివరించారు. సామర్లకోట మండలాన్ని పెద్దాపురం నియోజకవర్గానికి మార్చినట్లు తెలిపారు. అలాగే పెనుగొండ గ్రామానికి వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్చినట్లు వివరించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండ పాలెం నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలోకి చేర్చామని తెలిపారు. రాజంపేటను ఎప్పటి నుంచో జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రజల అభిప్రాయం మేరకు కడప జిల్లాలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మదనపల్లిని జిల్లాగా చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదని, అందువల్ల రాయచోటి నుంచి మదనపల్లికి హెడ్ క్వార్టర్ మార్చి అన్నమయ్య జిల్లాగా మార్పు చేశామని వివరించారు.

# సంస్కరణల బాటలో రెవెన్యూ వ్యవస్థ

ఘంటా విజయకుమార్

ఏపీలో రెవెన్యూ వ్యవస్థలో వినూత్న సంస్కరణలతో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సంచలనాలు సృష్టించింది. గత ఏడాది రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా పునర్విభజన జరిపింది. ఈ అంశంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధి హద్దుగా 26 జిల్లాలను ఏర్పాటు చేసారు. అయితే ఈజిల్లాల ఏర్పాటుపై తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకుంది. జిల్లా కేంద్రాలకు దగ్గర ఉండే మండలాలను మరో జిల్లా చేర్చిన పరిస్థితి. వీటన్నింటిని గమనించి రాష్ట్రంలో కొత్తగా అయిదు రెవెన్యూ డివిజన్‌లు, కొత్తగా పోలవరం, మార్కాపురం జిల్లాలు ఏర్పడ్డాయి. దీంతో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. అభ్యంతరంగా పలకడానికి కష్టంగా కొన్ని గ్రామాలు, మండలాల పేర్లను మార్చారు. రవాణా సదుపాయాలు, మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకుని మొత్తం 17 జిల్లాల్లో మార్పులు చేసింది. జిల్లా కేంద్రాన్ని మార్చింది. రైతాంగం గత ప్రభుత్వంలో భూముల సమగ్ర సర్వే విధానం, పాస్‌పుస్తకాలపై నాటి సీఎం చిత్రం, సరిహద్దు రాళ్లపై నాటి సీఎం బొమ్మలు వివాదానికి గురయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పట్టదారు పుస్తకాలను వెనుక తీసుకుంది. రాజముద్రతో దగ్గర,దగ్గరగా 22లక్షల మందికిపైగా రైతులకు పట్టాదారు పాస్‌లు అందజేస్తుంది. ఇందుకుగాను గ్రామ సభలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంలోనే రాష్ట్రంలో 22ఎ జాబితాలో ఉన్న ఐదురకాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన దస్త్రంపై ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కీలక ప్రకటన చేసారు. నూతన సంవత్సర కానుకగా రైతులకు, భూయాజమానులకు ఉపశమనం కల్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుంచి తొలగించామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 1954 జూన్ 18కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రైవేట్ పట్టా భూములను 22ఎ నుంచి తొలగించినట్లు చెప్పారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ గానీ 10(1) రిజిస్టర్, అడంగల్, ఎస్ఎఫ్ఎ వంటి పాత రెవెన్యూ రికార్డులు, ఎసైన్‌మెంట్ రిజిస్టర్లు లేదా డికెఆర్ డికెటి పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22ఎ నుంచి తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. అధిక పత్రాలు కావాలంటూ భూ



యజమానులను తిప్పుకోవద్దన్నారు. కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంటే ఆటువంటి భూమిని సబ్ డివిజన్ చేసి నిషేధిత జాబితాలో ఉంచుతామని తెలిపారు. షరతులు గల పట్టా భూములు, సర్వీస్ ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుంచి తొలగించినప్పటికీ సర్వే సమయంలో మరలా 22ఎ చేర్చిన మళ్ళల భూములు, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ఆసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని అదనపు సిబ్బందిని ఈ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. నకిలీ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షించవబోమని, వీటిని రద్దు చేసే అధికారం జిల్లాల కలెక్టర్లకు ఇస్తున్నామని వివరించారు. గ్రామసభల నిర్వహించి పాస్ పుస్తకాలను అందజేస్తామని ఆయన తెలిపారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వివరాల ప్రకారమే, ఎలాంటి తప్పులు లేకుండా పాస్‌పుస్తకాలు పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.అయితే పాస్‌పుస్తకాల ఇచ్చేటప్పుడు రైతుల వద్ద నుంచి తప్పకుండా వేలిముద్ర తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఆ పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులే స్వయంగా రైతుల ఇళ్లకు వచ్చి తప్పులు సరి చేస్తారని మంత్రి వెల్లడించారు. అన్ని జిల్లాల్లో రెవెన్యూ క్లినిక్‌లు విస్తరించి భూసమస్యలు త్వరగా పరిష్కారిస్తామని తెలిపారు. ప్రభుత్వ చర్యలవల్ల ఈసంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని ఆయన అన్నారు. రంపచోడవరం డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం,గుర్తేడు, అడ్డతీగల,గంగవరం,మారేడుమిల్లి, రాజవొమ్మంగి, మండలాలున్నాయి.చింతూరు రెవెన్యూ డివిజన్‌లో ఎటపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం మండలాలు ఉన్నాయి. మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా మార్కాపురం కేంద్రంగా నూతనంగా ఏర్పాటైన జిల్లాలో 21 మండ లాలు ఉన్నాయి. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లున్నాయి. మార్కాపురం డివిజన్ పరిధిలో గిద్దలూరు, బేస్త వారిపేట, రాచర్ల, కొమరోలు,కంభం, అర్ధవీడు, మార్కాపురం, తర్లుపాడు, యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపు రాంతకం, దోర్నాల,,పెద్దారవీడు, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో హనుమంతుని పాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు మండలాలు ఉన్నాయి. కొత్త రెవెన్యూ డివిజనలలో అద్దరోడ్డు జంక్షన్ (7 మండలాలు)లో యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్ రాయవరం. అద్దంకి (10మండలాలు)లో అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు, ముండ్ల మూరు, తాళ్లూరు, దర్శి,దొనకొండ, కురిచేడు పీలేరు, అన్న మయ్య జిల్లా (8 మండలాలు)లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ,కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకీపురం మడకశిర, సత్యసాయిజిల్లా (5మండలాలు)లో మడకశిర, గుడిబండ, రోళ్ల, అమరాపురం,అగళి బనగానపల్లె,నంద్యాల జిల్లా (5 మండలాలు)లో బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల కొత్త మండలం ఆదోని మండలం రెండుగా విభజన ఆదోని1 (29 గ్రామాలు), ఆదోని2 (17 గ్రామాలు) అన్నమయ్య జిల్లా సర్దుబాటుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలోకి చేరింది. కందుకూరు డివిజన్‌లోని వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లో కలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని 5మండలాలను బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలోకి మార్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్‌లోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలిపారు. తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూడివిజన్‌లో మర్రిలు, చేర్పులు చేశారు. గూడూరు,చిల్లకూరు, కోట మండలాలను కొత్తగా గూడూరు రెవెన్యూడివిజన్ నెల్లూరు జిల్లాలో కలిపారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లోకి కలువాయి మండలాన్ని కలిపారు.నెల్లూరు డివిజన్‌లో రాపూరు,సైదాపురం మండలాలు కొనసాగనున్నాయి.సిద్దవటం,ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఆదోనిలో పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల సంఖ్యను పెంచి ఆదోని-1,ఆదోని-2గా విభజించినట్లు ప్రకటించారు. రాయచోటి జిల్లాకేంద్రం అంశంపైప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లాస్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి హామీఇచ్చారు.ముఖ్యంగా జిల్లాలపునర్విభజన, పరిపాలనా మార్పులు,రెవెన్యూ, పోలీస్‌వ్యవస్థల సరిపోలిక, అలాగే కొన్ని ప్రాంతాల అభివృద్ధి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో మంత్రులకు,ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు.రాష్ట్రపరిపాలన మరింత సమర్థవంతంగా ఉండాలంటే భౌగోళిక,జనాభా,పరిపాలనా అవసరాలకు అనుగుణంగా జిల్లాలనిర్మాణం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ●

మహారాష్ట్ర

# మరో మలుపు!

ఎ.వి.వి ప్రసాద్

పోరు నష్టం, పొందు లాభం.. అన్నారు. ఎన్నికల విజయమే పరమావధి అయినప్పుడు ఎలాంటి సైద్ధాంతిక అవరోధాలు ఉండవనడానికి ఇద్దరు పవార్‌ల తాజా ఎత్తుగడే ఉదాహరణ. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం థాకరే సోదరులిద్దరూ చేతులు కలుపుతున్నపుడు తామెందుకు దూరంగా ఉండడం అనుకున్నారో ఏమో! శరద్ పవార్, అజిత్ పవార్ కూడా ఒక్క పీటపైకి వచ్చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గతవారం ఇది కీలక పరిణామం. విడిపోయిన రాజకీయ కుటుంబాలు తిరిగి కలవడంలో తప్పులేకపోయినా ఎన్నికలే లక్ష్యంగా సాగడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పుడందరి దృష్టి ముంబయి కార్పొరేషన్ పైనే పడింది. అక్కడ పట్టు దొరికితే రాష్ట్ర రాజకీయాలను శాసించవచ్చని నాయకులు భావిస్తుండడంతో ప్రత్యర్థులు కూడా చేతులు కలిపి తమ సత్తా నిరూపించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. శివసేన ఒకవర్గం అధినేత ఉద్ధవ్ థాకరే,మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అధినేత రాజ్ థాకరే రెండు వారాల క్రితం కార్పొరేషన్ ఎన్నికలకు పొత్తు కుదుర్చుకొనడంతో మిగిలిన పక్షాల్లో కూడా ఆలోచన మొదలయింది. 'కయ్యమెందుకు, కలిసి సాగుదాం' అనుకొంటూ ఒకరితో ఒకరు పొత్తులు కుదుర్చుకొంటున్నారు. అదే బాటలో ఎన్సీపి వర్గాల అధినేతలు అజిత్ పవార్, ఆయన బాబాయ్ శరద్ పవార్ జతకట్టడం తాజా విశేషం.కుటుంబ మంతా ఒక్కటేనని చేరిందని అజిత్ పవార్ ప్రకటించడంతో ఇతర పార్టీల అధినేతలలోకూడా 'పునరేకీకరణ' ఆలోచనలు మొదలయ్యాయి. తమ గుర్తు గడియారం, శరద్‌పవార్ గుర్తు బాకా కలిసి పోయాయని అజిత్ ఆనందం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సూచిక అని చెప్పవచ్చు. పింప్రి చించ్వాడ్ కార్పొరేషన్ విషయంలో సీట్ల సర్దుబాటు జరిగిందని, పుణే, ముంబయి కార్పొరేషన్‌లకు సంబంధించి వారి మధ్య పరిధిలో పోయాయంటారా ఒక అవగాహన కుదిరిందని తెలుస్తోంది. రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లలో మెజారిటీ సంఖ్య దక్కించుకొనడానికి అటు అధికార మహా యుతితో పాటు ఇటు విపక్షాలు కూడా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే అధికార కూటమిలోనే ఉన్న అజిత్ ఎన్సీపి విపక్ష ఎన్సీపీతో చేతులు కలపడంతో కార్పొరేషన్ ఎన్నికలు చాలా ఆసక్తికరంగా మారాయి. 1999లో శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినప్పటినుంచి రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్రనే పోషిస్తోంది. అంతకు ముందు కాంగ్రెస్‌లో చక్రం తిప్పినశరద్ పవార్ సొంత పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కూడా జాతీయ రాజకీయాల్లో సైతం కీలక పాత్రనే పోషిస్తూ వచ్చారు. తర్వాత కాంగ్రెస్, బిజెపి కూడా ఆయనతో జతకట్టే ప్రయత్నాలు చేశాయి. అదే ఎన్సీపి చరిత్రను అనేక మలుపులు తిప్పింది. శరద్ సోదరుని కుమారుడైన అజిత్ పవార్ పార్టీలో సీనియర్ నాయకుడే గాక పలుమార్లు డిప్యూటీసీఎం కూడా కావడంతో ఆయన శరద్‌కు దీటుగా ఎదిగారు. 2023 జులైలో ఎన్సీపికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అజిత్ నాయకత్వంలో ఎన్డీయేతో చేతులు కలపడంతో ఇద్దరు పవార్‌ల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరి పార్టీలో చీలికకు దారితీశాయి. శరద్ పవార్ అంతకు ముందు బిజెపితో పొత్తుకు యత్నించినప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన అజిత్ తర్వాత అదే బాటపట్టడం అప్పట్లో తీవ్ర విమర్శలకు గురైంది. డిప్యూటీ సీఎం పదవి కోసమే ఆయన ఆలా ప్లేటు ఫిరాయించారని కూడా అప్పట్లో వినిపించింది. ఆయనకు అప్పటి లక్ష్యం (అప్పటికీ) ముఖ్యమంత్రి పదవి. కాంగ్రెస్, శివసేనతో పొత్తు కారణంగా అజిత్ ఆ పదవిని సాధించలేకపోయారు. చివరికి బిజెపితో చేతులు కలిపినా మళ్లీ డిప్యూటీ సీఎం దగ్గరే ఆగిపోయారు. శరద్ కుమార్తె సుప్రియా సులే పార్టీలో కీలకం



అజిత్, శరద్

కావడాన్ని భరించలేకపోయిన అజిత్ పార్టీలో చీలిక తెచ్చిన్నా, ఎన్డీయేలో చేరినా ఆశించిన ఫలితం దక్కకపోవడంతో ఇప్పుడు మళ్లీ శరద్‌తో చేతులు కలిపే ప్రయత్నాలు చేస్తున్నారు. కమారునిపై గల వివిధ భూ కుంభకోణ ఆరోపణలు కూడా అజిత్‌ను ఆలోచింపజేస్తున్నాయని పరిశీలకుల భావిస్తున్నారు. కూటమిలోని షిండే శివసేన ఎన్నికలు జరిగినప్పటి నుంచి అనేక ముట్టుపెట్టుకున్న ఉంటోంది.దానికి కారణం షిండేకు మళ్లీ సీఎం పదవి లభించకపోవడం.కూటమి నుంచి ఆయన బయటకు వెళ్లిపోవచ్చని కొద్ది అంతా అనుకున్నారు కానీ ఎదురుదెబ్బలు తప్పవని గ్రహించి అలాగే కొనసాగుతున్నారు.అయితే తాజా స్థానిక ఎన్నికల్లో ఆయన వర్గానికి తక్కువ సీట్లు కేటాయించడంతో పొరుగు పార్టీల వైపు దృష్టి సారించడం ఆరంభించారు. ఇప్పుడుకార్పొరేషన్ ఎన్నికల కోసం శరద్ అజిత్ వర్గంతో చేతులు కలపడానికి షిండే నిర్ణయించడం మరో ఆసక్తికర పరిణామం. నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసినా ఆయా పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందాలు జరుగుతున్నట్లు సమాచారం. మునిసిపల్ కౌన్సిల్, పంచాయతీ ఎన్నికల్లో అధికార కూటమి ఘనవిజయం సాధించడంతో కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి బిజెపి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు వచ్చాయి. దానివల్లే షిండే, అజిత్ వర్గాలు బిజెపికి దూరమవుతున్నట్లుగా కనిపిస్తోంది.అజిత్ కుమారునిపై గల భూకుంభకోణ ఆరోపణలపై దర్యాప్తుకు ఫడ్నవీస్ ప్రభుత్వం సిద్ధం కావడం కూడా తాజా పరిణామాలకు కారణం కావచ్చు. సమీకరణాలు ఇలాగే మారితే మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చాలా రాజకీయ పరిణామాలే సంభవించవచ్చు. శివసేన వర్గాలు,ఎన్సీపి వర్గాలు, కాంగ్రెస్ తిరిగి ఏకమైతే అసెంబ్లీ ఫలితాలు కూడా తారుమారు కావొచ్చు. అయితే బిజెపి అలాంటి పరిణామాలను సాగనివ్వకపోవచ్చని కూడా అంటున్నారు. ఏదిఏమైనా కార్పొరేషన్ ఎన్నికలతో మహారాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయనే చెప్పాలి. ●

ఇరాన్

# 'జెన్‌జెడ్' వణుకు

గన్ని మోహన్

జెన్‌జెడ్ ఉద్యమం ఇప్పుడు మరో దేశానికి పాకింది. మొదట శ్రీలంక,ఆ తర్వాత నేపాల్ తాజాగా బంగ్లాదేశ్ ఇప్పుడు పశ్చిమాసియా పర్యవసితేని ఇరానుకు ఎగబాకింది. ఇరాన్ దేశ ప్రజలు ప్రత్యేకించి యువత ఆదేశ సుప్రీం అధినేత అయతొల్లా ఖమైనీ పేరువింటే చాలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో ఎగజిమ్మిన ఈఉద్యమం ఎటువైపు వెళతాం దోనన్న ఆందోళన పెరుగుతోంది.ఓవక్క అధికార పెద్దలు అయితే ఇదంతా అమెరికా ఎగదోస్తున్న కుట్రలని చెప్తున్నా దేశంలోని టీనేజ్‌లోకం మొత్తం జెన్‌జెడ్ ఉద్యమంవైపు పరుగులు తీస్తోరు. అయితోల్లాఖమైనీ శకం ముగిసిపోవాలని దేశం అభివృద్ధిలో రావాలని యువత కోరుతోంది. దేశంలో చమురు, సహజవాయునిల్వలు అపారంగా ఉన్నప్పటికీ అమెరికా ఆంక్షలు, యాజమాన్యలోపం, పెచ్చుమీరిన అవినీతి కారణంగా ఇప్పటికీ అల్పాదాయ దేశంగానే కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం ముందెన్నడూ లేని విధంగా 42శాతానికి పెరిగింది. అంటే ఇక నిత్యావసర వస్తువులేవీ కూడా సామాన్య, మధ్య తరగతికి అందుబాటులో లేనట్లే. ఉపాధికోరవడి పేదరికం పెరిగిపోతోంది.అత్యధిక ఉన్నత విద్యావంతులున్నప్పటికీ ఆర్థికంగా ఎదిగేస్తాయి ఉన్నప్పటికీ ఆగ్రహావేశాలు ఆంక్షలు ఇరాన్‌ను ఎదగనీయడంలేదన్న దుగ్గ ఆదేశ యువతలో పేరుకుపోయింది. ఇందుకు ప్రధాన కారణం దేశంలో ఉన్న ఛాందసవాద ప్రభుత్వం మారాలనే కోరుకుంటున్నది. దేశంలోని లార్డెగాన్, కుహాదష్ట్, ఇస్ఫాహాన్‌లో హింస ప్రజ్వరిల్లింది. నిరసనకారులకు భద్రతా సిబ్బందికి తీవ్రస్థాయిలో జరిగిన ఘర్షణల కారణంగా పదిమందికిపైగా ఈ ఆందోళనలకు బలైపోయారు. షియామతాధికారులున్న కోమ్‌కు సైతం ఈ నిరసనలు చేరాయి. టెహ్రాన్, మషద్, ఇస్ఫహాన్, లోరెస్తాన్, ఖుజెస్తాన్ వంటి నగరాల్లో ఈ ఆందోళనలు జరుగుతున్నాయి. దేశంలో ఉన్న పదికిపైగా యూనివర్సిటీల విద్యార్థులు ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. దేశంలో నియంతలకు మరణశిక్ష విధించాలంటూ నినాదాలు చేస్తూ సైతం పెట్టిన నినాదాలతో వీధుల్లో ర్యాలీకి సైతం తెగబడ్డారు. ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, అమెరికా డాలర్‌తో ఇరాన్ రియాల్ విలువలు భారీగా పడిపోయాయి. ఒక డాలరు విలువ ఏకంగా 1.38 మిలియన్ రియాల్స్‌గా మారింది.మూడేళ్ల క్రితం సెంట్రల్ బ్యాంకు గవర్నర్ మహ్మద్ రెజా ఫర్జిన్ బాధ్యతలు చేపట్టినప్పుడు కరెన్సీ విలువ డాలరుకు 4.30లక్షల రియాల్స్‌గా ఉండేది. మూడేళ్లలోనే విలువలు మిలియన్ దాటిపోయాయి. సగటు ఉద్యోగి నెలకు 100 డాలర్లు అంటే 9 వేలు సంపాదించగలుగుతున్నారు. కేవలం నిత్యావసర సరుకుల కొనుగోలుకే సరిపోతున్నాయి. చమురు ఉత్పత్తి, విక్రయాలపై అమెరికా ఆంక్షలతో ఇప్పుడు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ రాజీనామా కూడా చేసారు. ఆహారం, మందులు కొనలేనిపరిస్థితి. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు వంటి వాటి తోప్రజలు విసిగిపోయారు. ముఖ్యంగా 1997 నుంచి 2010 మధ్య జన్మించిన జెనరేషన్ జూమర్స్‌లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఫలితంగానే కొత్తసంవత్సరం ముందు నుంచే ఆందోళనలు మిన్నంటాయి. దీనికితోడు గత ఏడాదిజూన్ ఇజ్రాయెల్ మధ్య జరిగిన యుద్ధం కూడా ఇరాన్‌కు షాక్ తగిలింది. ఇరాన్ రక్షణ వ్యవస్థ, అణుకేంద్రాలు ధ్వంసం అయ్యాయి. ఖమేనీ ఇక ఇనుక్లియర్ బాంబు ఉండకూడదన్న ఇజ్రాయెల్ వ్యాఖ్యలతో ఇరానీయులు సైతం గండిపడే ప్రయత్నాన్ని తప్పించారు. ప్రస్తుత సుప్రీం లీడర్ ఖమేనీకి 86 ఏళ్లు. ఖమేనీ వారసుడుగా ఎవరు వస్తారన్న అంశంపైనా దేశంలో అంతర్గతపోరు సాగుతోంది. నిరసనలు తీవ్రం అయితే ఖమేనీ అధికారం నుంచి అనివార్యంగా తప్పుకుంటారని వినిపిస్తోంది. అయితే అదేమీ అంత సులువేమీ కాదని, భద్రతా సంస్థలు, మతపరమైనసంస్థల్లో ఆయనకు మంచి పట్టుఉందని అందువల్లనే ఇప్పట్లోవారసుడు అనేప్రశ్న ఉత్పన్నం కాదన్నవాదన వస్తోంది.ప్రస్తుత దేశంలో ఉన్నపరిస్థితుల దృష్ట్యా తలసరి ఆదాయం 4300 డాలర్లుగా ఉంది. పేదరికం36శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా పెరిగింది. కేవలం కొద్ది మంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమైంది. సుపరిపాలన కొరవడి,అవినీతి పెచ్చుమీరడం, వనరుల బదలాయింపు పెరిగిపోవడం వల్లనేఇరాన్ పతనం అంచున ఉన్నట్లు తెలుస్తోంది. చమురు రాబడులు సంక్షేమం కంటే ఎక్కువగా మిలిటరీ, ప్రాంతీయ కార్యకలాపాలకే కేటాయింపులు జరుగుతుండటంతో యువతలో ఆక్రోశం పెరిగిపోయింది. విద్యుత్ ,మంచినీటి కొరత కూడా మరోపక్క ప్రజలనుపీడిస్తోంది. మూడేళ్లక్రితంమహసా అమ్మిణనే యువతి బురఖా సరిగ్గా వేసుకోలేదని మోరాలిటీ పోలీసులు కస్టడీలోకి తీసుకున్న తర్వాత ఆమె కస్టడీలోనే మరణించింది. ఆనాడే పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి.తిఅపరిస్థితిలోనే అమెరికా జోక్యం తప్పదంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలు మరింత ఆగ్రహిస్తున్నాయి. ప్రజలను కాల్చిచంపుతుంటే ఉపేక్షించేదిలేదని అమెరికా జోక్యం అనివార్యమంటూ ట్రంప్‌చేసిన హెచ్చరికలు ఇరాన్ పాలకుల్లో ఆగ్రహం రప్పించాయి. దేశాన్ని రెడీమేస్సిన ప్రమాదాల్లో జరుగుతున్న ఆందోళనలన్నీ కూడా ఈ పాశ్చాత్య కుట్రలేనని ప్రత్యారోపణలు చేసారు. కేవలం 9.28 కోట్లమంది మించని జనాభాలోని ఇరాన్‌లో 90 శాతం షియాముస్లింలే ఉన్నారు. సున్నీముస్లింలు మైనార్టీలు, స్వల్పమోతాదులో క్రైస్తవులు, జ్యూష్‌ తెగలు, జోరాస్ట్రియన్లు, బహాయిస్ ఉన్నారు. అధికారం మొత్తం షియాల ఆధీనంలోనే ఉంది. దీనివల్లనే ఇప్పుడు గల్ఫ్‌దేశాలు కూడా ఇరాన్‌కు మద్దతిచ్చే అంశం కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదిఏమైనా ఉన్నా ఇప్పుడు ఇరాన్‌లో వెల్లువెత్తిన ఈ జెన్‌జెడ్ నిరసనలు ప్రభుత్వ పతనంవైపు దారితీస్తున్నాయి.ఆ దిశగానే ఇప్పుడు పాలకుల్లోకూడా ఆందోళనలు పెరిగాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఖమైనీ

# ఆరావళి ఆర్తనాదం ప్రమాదంలో పర్యావరణం



సుంకవల్లి సత్తిరాజు

మన దేశంలో ఆరావళి పర్వత పంక్తులు, పశ్చిమ కనుమలు, హిమాలయాలు పర్యావరణ, జీవవైవిధ్య పరిరక్షణలో విశేష భూమిక పోషిస్తున్నాయి. ఆరావళి పర్వత శ్రేణి సుమారు 2బిలా 3 బిలియన్ల సంవత్సరాల క్రితం ఏర్పడిన అత్యంత ప్రాచీనమైన భారతీయ సహజ సంపదగా పేర్కొంటారు. అయితే ఆరావళి పర్వత శ్రేణుల్లో ఖనిజ నిక్షేపాల కోసం తవ్వకాలు జరపడంవలన పర్యావరణం దెబ్బతింటుందనే ఆందోళన ప్రారంభమైంది. ఆరావళి పర్వత శ్రేణుల నిర్వచనాన్ని మార్చి, చట్టబద్ధత కల్పించి మైనింగ్ జరుపుకునేందుకు ప్రయత్నాలు చేయడం సహించరాని విషయం.ఆరావళి పర్వత శ్రేణుల్లో ఎలాంటి తవ్వకాలు జరపకుండా, పాత తవ్వకాలతో పాటు, ఇక ముందు జరపబోయే కొత్త తవ్వకాలపై కూడా పూర్తిగా నిషేధం విధించాలి. పర్యావరణాన్ని పణంగాపెట్టి, ప్రజలకు ప్రాణసంకటంగా మారిన మైనింగ్‌ను స్వస్తిచెప్పాలి. ఈ సందర్భంగా మన భారత దేశంలోని పర్వత శ్రేణులను, వాటి ఉపయోగాలను, పర్యావరణానికి, జీవ వ్యవస్థల రక్షణకు వాటివలన కలిగే లాభాలను కూలంకషంగా అధ్యయనం చేయాలి. భూగోళంపై ఏర్పడిన సహజసిద్ధమైన భౌగోళిక వ్యవస్థలు మానవ మనుగడకు, ఇతర ప్రాణుల రక్షణకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ప్రకృతిలో ఏర్పడిన భౌగోళిక వ్యవస్థలను నాశనం చేయడం వలన అనేక విపత్కర పరిణామాలు సంభవిస్తాయి. యునెస్కో వారసత్వ సంపదగా ప్రకటించబడిన పశ్చిమ కనుమలు సుమారు లక్షా అరవై వేల చదరపు కిలోమీటర్ల మేర పలు రాష్ట్రాల గుండా విస్తరించి వాతావరణాన్ని,రుతుపవనాల నిర్ణయించడంలో కీలక పాత్ర నిర్వహిస్తున్నాయి. పశ్చిమ కనుమలు గల కేరళలో అభివృద్ధి పేరిట జరిగిన విధ్వంసం వలన పర్యావరణం దెబ్బతిని వయనాడ్ జిల్లాలకపెద్ద వాతావరణ మార్పులతో,భారీ వర్షాలతో అతలాకుతలమైన సంగతి మన స్మృతి పథం నుండి ఇంకాచెరిగిపోలేదు.పశ్చిమ కనుమలకు సంబంధించి, పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యల గురించి గాడ్గిల్ కమిటీ సిఫార్సులను పట్టించుకోకుండా, ఎక నామిక్ జోన్ల ఏర్పాటుకు, ఇసుక తవ్వకాలకు అనుమతులిచ్చిన కారణంగానే ప్రకృతి ప్రకోపించి విలయ తాండవం చేసిన వాస్తవాన్ని గమనించాలి. అలాగే హిమాలయాల్లో కూడా మానవ కార్యకలాపాల వలన, పర్యాటక ప్రాంతం పేరుతో జరుగుతున్న అటవీ నిర్మూలన, రహదారుల నిర్మాణంవలన అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. హిమాలయాలు ఎన్నో మిలియన్ల సంవత్సరాల క్రిందట సంభవించిన భౌగోళిక మార్పుల వలన ఏర్పడ్డాయి. ఇవి భారత దేశానికి శత్రుదుర్భేద్యమైన గోడగా "ఎబోడ్ ఆఫ్ స్నో"గా పిలవబడుతున్నాయి. వాతావరణ పరిస్థితులను నియంత్రించడంలోను, అపారమైన జల రాశులను అందించడంలోను హిమాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గంగ, సింధు, బ్రహ్మపుత్ర వంటి నదులు ఉద్భవం హిమాలయాల్లోనే జరిగింది. గంగా నదికి ఉపనదులైన యమునా నదితోపాటు, సింధునదికి ఉపనదులైన పంజాబులలోని పిలవబడే జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్‌లు కూడా హిమాలయాల్లోనే ఉద్భవించాయి. హిమాలయాల వలన బయోడైవర్సిటీ, పర్యావరణం పరిరక్షించబడుతున్నాయి. ఇప్పుడు ఆరావళి పర్వత శ్రేణుల విషయానికొస్తే వాయువ్య భారతదేశంలో విస్తరించి ఉన్న ఈ పర్వతశ్రేణులు అతి ప్రాచీనమైనవిగా గుర్తించబడినవి. 670 కి.మీ పొడవునా విస్తరించిన ఆరావళి పర్వత శ్రేణులు హస్తినలో ఆరంభమై, హర్యానా రాజస్థాన్‌ల మీదుగా గుజరాత్ వరకు విస్తరించి అహ్మదాబాద్‌లో పరిసమాప్తమౌతాయి. రాజస్థాన్‌లోని ఆరావళి పర్వత శ్రేణుల్లోని పలు కోటలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యునెస్కో గుర్తింపు పొందిన రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ వారసత్వ సంపదగా విరాజిల్లుతున్నాయి. భారత దేశంలో రుతుపవనాలకు, వర్షాలకు అనుకూలంగా గల పర్వత శ్రేణులన్నాయి.ఇవి విభిన్నమైన భౌగోళిక స్వరూపాలతో సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఎన్నో పర్వత శ్రేణులు భౌగోళిక, సాం



స్కృతిక, జీవవైవిధ్య ప్రాధాన్యతను కలిగి అంతర్జాతీయ వారసత్వ గుర్తింపును పొందాయి. ఆరావళి పర్వత శ్రేణులు, హిమాలయాలు, పశ్చిమ కనుమలు మొదలైనవి జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నాయి.ప్రపంచంలో పురాతన పర్వత శ్రేణులుగా ప్రసిద్ధిగాంచిన ఆరావళి పర్వత పంక్తులు జీవవైవిధ్య రక్షణకు అనుకూలంగా ఉన్నాయి. గాలిలో నాణ్యత లోపించి, నరకప్రాయంగా మారిన ఢిల్లీ వాసులకు ఆరావళి పర్వత శ్రేణి వరప్రదాయినిగా పని చేస్తూ, పర్యావరణ పరిరక్షకు దోహదం చేస్తున్న విషయం విదితమే. ఆరావళి 'గ్రీన్ షీల్డ్ ఆఫ్ నార్త్ ఇండియా' గాను,'గ్రీన్ బ్యాక్ బోన్' గాను పేరొందింది. రాజస్థాన్‌లోని ఎడారి నుండి వచ్చే ఇసుక మేఘాలు ఢిల్లీని కమ్మేయడం వలన అనేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఆరావళి మైనింగ్ జరిగితేజరుగన్న నష్టాలను అంచనా వేయలేము. థార్ ఎడారి లోని ఇసుక తూర్పు వైపు పయనించకుండా అడ్డుకుంటూ, నగరాలను, వ్యవసాయ భూములను ఎడారులు కాకుండా ఆరావళి పర్వతశ్రేణులు కాపాడుతున్నాయి. ఆరావళి తవ్వకాల వలన పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందనే నిపుణుల వాదన వాస్తవం. పర్యావరణానికి పెట్టని గోడలా,మానవాళికి రక్షణ కవచంగా ఉన్న ప్రాచీనకాల నాటిఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ కోసం జరుగుతున్న చర్యలను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలుపుదల చేయడం, ఇంతకు ముందు తానిచ్చిన ఉత్తర్వులను, మార్గదర్శకాలను నిలుపుదల చేయడం పర్యావరణ ప్రేమికులకు దక్కిన తాత్కాలిక ఉపశమనంగా భావించాలి. ఆరావళి పర్వత శ్రేణులపై మైనింగ్‌కు అనుకూలంగా ప్రయత్నాలు చేస్తూ ప్రాచీన ఆరావళి పర్వత శ్రేణుల నిర్వచనం మార్చడం, 100 మీటర్ల కంటే ఎక్కువ ఉన్న వాటినే ఆరావళి పర్వత శ్రేణులుగా నిర్వచిస్తూ, అంతకంటే తక్కువ ఎత్తులో ఉన్న పర్వతాలను మైనింగ్ రూపంలో విధ్వంసం చేసే చర్యలకు పూనుకోవడం పర్యావరణానికి పెను విఘాతం. సుప్రీం కోర్టు ఇందుకు తొలుత అంగీకరించినా, తిరిగి తన ఉత్తర్వులను రద్దు చేసి పునర్విచారణ చేపట్టాలని నిర్ణయించడం సమంజసం. పూర్తి స్థాయిలో ఆరావళిపై సుప్రీం తీర్పు వచ్చేవరకు పర్యావరణ ప్రేమికులకు ఆహ్లాదంగా ఉండాలి. ఆరావళిని నరికివేయడం చూస్తున్నాం. దీని పరిణామాలను అనుభవిస్తున్నాం. ఇప్పుడు పర్వత శ్రేణులపై దాడికి ఉపక్రమించడం అనుచితం. వర్తమాన ప్రపంచంలో అనుసరిస్తూ భూమిపై దాడి కొనసాగుతున్నది.వాతావరణ సమస్యల వలన వేలాది జంతువులు,వృక్ష జాతులు అంతరిస్తున్న జాబితాలో ఉన్నాయి. ఎన్నో రకాల కీటకాలు, పక్షులు, వృక్షజాతులు అధికశాతం అంతరించిపోయే దశలో ఉన్నాయి. జీవులన్నీ ప్రకృతిలో మనతోపాటు జీవించే అవకాశాన్ని మనమే లేకుండా చేస్తున్నాం. జీవవైవిధ్యం మానవాళి మనుగడకు అవసరం.జీవ సమతుల్యత లోపిస్తే జరగబోయే పరిణామాలు మానవ వినాశనానికి దోహదం చేస్తాయి. 'ప్రకృతి' ఈ సమస్త సృష్టికి నిలయమని అందాన్నిసమకూర్చిపెట్టింది.ఇలాంటి ప్రకృతిలో మానవులతోపాటు జంతుజాలం, వృక్షజాలం, క్రిమికీటకాలు, భౌతిక, రసాయనిక పదార్థాలు నిండి ఉన్నాయి. అరణ్యాలు, నదీనదాలు, పర్వతాలు, లోయలు, ఇతర అనేకమైన ఏర్పాట్లు సహజ సిద్ధంగా నెలకొని ఉన్నాయి. భూవాతావరణాన్ని నాశనం చేసి, కొట్టాడి జీవరాశులను ప్రాణ సంకటంలోకి నెట్టడంలో గల ఔచిత్యమేమిటో ఆలోచించాలి కదా. జీవవైవిధ్యం దెబ్బతినడంతో ప్రకృతిలో అనేకవాంఛనీయ మార్పులు సంభవిస్తున్నాయి. మానవాళికి పలురకాలుగా ఉపయోగపడే జీవనంవద మానవ స్వార్థచింతన వలన సంభవిస్తుంది.ఒకవైపు ప్రకృతి విధ్వంసం వలన భూవాతావరణంలో మార్పులు పోటుచేసుకుంటున్నాయి. భూవాతావరణం పెరిగిపోవడం వల్ల పర్యావరణం దెబ్బతిన్నది. మనతో కలిసి జీవిస్తున్న జీవరాశులన్నీ ప్రకృతిలో పోటు చేసుకుంటున్న వివరీతమైన పోకడలకు నిలవలేక ఇప్పటికే అదృశ్యమైపోయాయి.ప్రస్తుత పర్యావరణ సమస్యలకు మూలకారణాన్ని అన్వేషించి, కలుషితభరిత వాతావరణంనుండి మానవాళిని కాపాడాలి. ప్రపంచ వ్యాప్తంగా భీకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్న వైరస్‌లు మనుష్యుల మరింత విజృంభిస్తున్నాయి.సకలజీవరాశులను ఉనికిని భూమండలంపై సుస్థిరం చేయడానికి ప్రయత్నాలు జరగాలి.ఈ కాలాలను మనిషి పరిరక్షించుకుంటేనే మానవాళిని సురక్షితంగా కాపాడాలి.భవిష్యత్తులో ఆరావళి పర్వత శ్రేణిలో మైనింగ్‌జరపకుండా పటిష్టమైనచట్టాలు తీసుకురావాలి. ●

# పేలుళ్లతో దద్దరిల్లిన వెనిజులా

## ఎమర్జెన్సీ విధింపు





**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశాడు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి కోసం అవసరమైతే వెనిజులాపై సైనిక చర్యకు దిగుతామని ప్రకటించినట్లుగా దాడికి పాల్పడింది. వెనిజులా రాజధాని కరాకస్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. దేశ వ్యాప్తంగా సైనిక స్థావరాలు లక్ష్యంగా విరుచుకుపడింది. అంతేగాక వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను, అతని భార్యను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకుని తమ దేశానికి తరలించింది. ఈ విషయాన్ని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ధ్రువీకరించారు. మదురో తమ అదుపులో ఉన్నందున ఇక సైనిక దాడులు చేయబోమని స్పష్టం చేశారు. అంతకు ముందు అమెరికా వైమానిక దాడుల నేపథ్యంలో వెనిజులా ప్రభుత్వం దేశంలో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించింది. చమురు నిల్వల కోసమే దాడి చేశారని ఆరోపణలు గుప్పించింది. మదురోను అమెరికా సైన్యం బందీగా పట్టుకోవడంపై వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆధారాలు ఇవ్వాలని అమెరికాకు విజ్ఞప్తి చేశారు. అటు రష్యా, అమెరికా చర్యను తీవ్రంగా తప్పుపట్టింది. ఇది సైనిక దురాక్రమణేనని ఆరోపించింది.**

**కారకాస్, జనవరి 3:** వెనుజులా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అగ్రరాజ్యం అమెరికా ఈ దాడులకు దిగింది. రాజధాని కరాకస్‌లో శనివారం తెల్లవారుజామున ఏడు చోట్ల భారీ పేలుళ్లు సంభవించాయి. దీంతో దేశంలో అత్యయిక పరిస్థితి విధించాల్సిన పరస్థితి తలెత్తింది. ట్రంప్ ఆదేశాలతోనే తమ సైన్యం ఈ దాడులు చేస్తోం దని అమెరికా ధ్రువీకరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యంగా అమెరికా శనివారం దాడులకు పాల్పడినట్లు వెనుజులా వెల్లడించింది. దీంతో సైనిక స్థావరాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపింది. దాడులు జరిగిన ప్రదేశాల్లో పరిస్థితిని సమీక్షించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఈ దాడులతో దేశంలో జాతీయ అత్యయిక పరిస్థితి విధిస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా వీధుల్లోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**అమెరికన్ ఎయిర్‌లైన్లకు నోటమ్**

ఈ దాడులకు ముందు అమెరికా విమానయాన సంస్థలకు యు ఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నోటమ్ జారీ చేసింది. అమెరికా విమానాలు వెనుజులా గగనతలాన్ని వినియోగించొద్దని హెచ్చరించింది. తాజా పరిణామాలపై కొలం బియా ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనుజులా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఈ ముఠాలతో వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ఆరోపిస్తుండడంతో అక్కడి ప్రభుత్వాన్ని కూల్చడానికి ట్రంప్‌కార్యవర్గం ప్రణాళికలు రచిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఇప్పటికే కరేబియన్ సముద్రంలో అమెరికా భారీగా బలగాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించింది.

**వెనుజులా అధ్యక్షుడు మదురో మా కస్టడీలోనే: ట్రంప్:** అమెరికా-వెనుజులా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుఎస్ సైన్యం శనివారం తెల్లవారుజామున వెనుజులా రాజధాని కరాకస్‌పై భీకరదాడులు జరిపిన సంగతి తెలిసిందే. వాటిని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ధ్రువీకరించారు. అలాగే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి తమ కస్టడీలో ఉన్నారని వెల్లడించారు. వారిద్దరిని వెనుజులా వెలుపలకు తరలించినట్లు వెల్లడించారు. దీనిపై అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నామని తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా సైన్యానికి చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్‌లో భాగమైంది.

**ఆధారాలు ఇవ్వండి : ఉపాధ్యక్షురాలు**

తమ అధ్యక్షుడిని అమెరికా కస్టడీలోకి తీసుకోవడంపై వెనుజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ స్పందించారు. మదురో, ఆయన సతీమణి ఇప్పుడు ఎక్కడున్నారో తమకు తెలియనదని చెప్పారు. వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వాలని అమెరికాను డిమాండ్ చేశారు. 1989 తర్వాత ఒక లాటిన్ అమెరికన్ దేశంలో అమెరికా నేరుగా జోక్యం చేసుకోవడం ఇదే తొలిసారి. ఈ పరిణామాల వేళ వెనుజులా పక్క దేశమైన కొలంబియా అప్రమత్తమైంది. ఆ దేశ సరిహద్దుల్లో బలగాలను మోహరించింది.

**ఇక సైనిక దాడులు చేయబోం: అమెరికా**


మదురో అమెరికా కస్టడీకి చిక్కడంతో వెనుజులాలో తమ సైనిక చర్య పూర్తయిందని యుఎస్ సెనెటర్ మైక్ లీ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అమెరికా ఈ దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే తమ చమురు కోసమే అమెరికా దాడులు చేయనుందని గతంలో వెనుజులా ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా గతంలోనే తాను దేశాన్ని వీడేందుకు సిద్ధమని మదురో చెప్పినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. తాను, తనకుటుంబంతో సహా దేశాన్ని వీడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే తనకు, తన కుటుంబానికి ఆంక్షల నుంచి పూర్తి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారని వారి సారాంశం. యుఎస్ విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేయడంతో పాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి తాను ఎదుర్కొంటున్న కేసులను మూసివేయడం వంటి వాటి గురించి వాషింగ్టన్ వద్ద ప్రస్తావించినట్లు వెల్లడించాయి.



# బిహార్‌లో రూ.20వేలకే అమ్మాయిలు పెళ్లికి రెడీ

## ఉత్తరాఖండ్ మంత్రి భర్త వివాదాస్పద వ్యాఖ్యలు

**డెహ్రాడూన్:** బీహార్‌లో రూ.20,000కే అమ్మాయిలు పెళ్లికి అందుబాటులో ఉన్నారని ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళా మంత్రి భర్తచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఆయన చేసిన వ్యాఖ్యల విడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ మంత్రి రేఖా ఆర్య ఆ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రి. ఆమె భర్త గిరిధారి లాల్ సాహు, అల్మోరాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మీరు వృద్ధాప్యంలో పెళ్లి చేసుకుంటారా మీరు పెళ్లి చేసుకోలేకపోతే మీ కోసం బీహార్ నుంచి అమ్మాయిని తీసుకు వస్తాం. రూ.20,000 నుంచి రూ.25,000కే అక్కడి నుంచి అమ్మాయిలను తెచ్చుకోవచ్చు అని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మహిళా, శిశు సంక్షేమ మంత్రి రేఖా ఆర్య భర్త గిరిధారి లాల్ సాహు వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశంలోని మహిళలను ఆయన అవమానించారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ విమర్శించింది. అధికార బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరో వైపు బీహార్ మహిళా కమిషన్ కూడా దీనిపై స్పందించింది. ఆ రాష్ట్ర అమ్మాయిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గిరిధారి లాల్ సాహుకు నోటీస్ జారీ చేస్తామని పేర్కొంది. అయితే ఆయన వ్యాఖ్యలతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ తెలిపింది.



# రాజస్థాన్ స్కూళ్లలో దినపత్రికల పఠనం తప్పనిసరి

**జైపూర్, జనవరి 3:** ఉత్తరప్రదేశ్ దారిలోనే రాజస్థాన్ ప్రభుత్వంకూడా పాఠశాల విద్యార్థులకు దినపత్రికల పఠనం తప్పనిసరిచేసింది. అన్ని ప్రభుత్వ పాఠశాల్లలో రోజూ వార్తా పత్రిక చదవడం తప్పనిసరి చేసింది. ప్రభుత్వ సెకండరీ పాఠశాలలు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు కనీసం రెండు వార్తాపత్రికలు తీసుకోవాలని తెలిపింది. అందులో ఒక హిందీ, ఒక ఇంగ్లీష్ పేపర్ల తప్పనిసరిగా సభ్యత్వం ఉండాలని తెలిపింది. విద్యార్థులలో పఠన అలవాట్లను ప్రోత్సహించడానికి, పదజాలాన్ని మెరుగుపరచడానికి, సాధారణ అంశాలపై అవగాహనను పెంపొందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాజస్థాన్ విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులు ఉదయం అసెంబ్లీలో కనీసం 10 నిమిషాలు వార్తాపత్రికలు చదవాలి.

# బిజెపిని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థంచేసుకోవాలనుకోడం పొరపాటే

## ఆర్‌ఎస్‌ఎస్-చీఫ్ మోహన్ భగవత్



**భోపాల్,జనవరి 3:**యూనిఫాం, శారీరక వ్యాయామాలు ఉన్నప్పటికీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) పారామిలటరీ సంస్థ కాదని, బీజేపీని చూసి ఆర్‌ఎస్‌ఎస్‌ను అర్థం చేసుకోవాలనుకుంటే అది పెద్ద పొరపాటని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సమాజాన్ని ఏకం చేయడం, భారతదేశం మరోసారి విదేశీ శక్తుల గుప్పిట్లోకి వెళ్లకుండా అవసరమైన లక్షణాలు, సద్గుణాలను నింపడానికి ఆర్‌ఎస్‌ఎస్ పని చేస్తుందని భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన తెలిపారు. మేము యూనిఫాం ధరిస్తాం. కవాతులు, కర్రలతో ఎక్సర్‌సైజ్‌లు చేస్తాం. ఇది చూసి మమ్మల్ని ఎవరైనా పారామిలటరీ సంస్థ అనుకుంటే పొరపడినట్టే. సంఘ్ ఒక విలక్షణ సంస్థ. సంఘ్‌ను అర్థం చేసుకోవడం కష్టం అని భగవత్ అన్నారు. జన్‌సంఘ్, దాని నుంచి వచ్చిన బీజేపీకి ఆర్‌ఎస్‌ఎస్ మాతృసంస్థనే విస్తృతాభిప్రాయం ఉందని, అయితే అవి సంఘ్ కు వ్యతిరేకంగా అల్లుకున్న కథనాలేనని అన్నారు. ఇవాళ ప్రజలు సరైన సమాచారం కోసం లోతుగా వెళ్లడం లేదని, మూలాలకు వెళ్లరని, వికీపీడియాకు వెళ్తుంటారని, అయితే అక్కడి సమాచారం అంతా నిజం కాదని పేర్కొన్నారు. ఎవరైతే సంఘ్ గురించి విశ్వసనీయ వనరుల నుంచి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారో వారికే సంఘ్ గురించి తెలుస్తుందని అన్నారు. ఇలాంటి అపోహల రీత్యా ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర, మిషన్ గురించి వివరించాల్సిన అవసరం ఏర్పడిందని సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న భగవత్ తెలిపారు. స్వయం సేవకులకు సంఘ్ తీర్దిదిద్దుతుందని, భారతదేశ పరమ వైభవం కోసం పనిచేసేందుకు విలువలు, ఆలోచన, లక్ష్యాలను పెంపొందిస్తుందని, రిమోట్ ద్వారా నియంత్రించదని భగవత్ వివరించారు. దేశభక్తి వాతావరణాన్ని నిర్మించే కార్మికులను సృష్టించడానికి సంఘ్ తన శాఖల ద్వారా పనిచేస్తుందన్నారు. సంఘ్ అనేది ఒక ప్రతిచర్యగా పుట్టిందనే సాధారణ భావన ఉందని, అయితే అది నిజం కాదని చెప్పారు. సంఘ్ దేనికీ ప్రతిచర్య, వ్యతిరేకం కాదని, సంఘ్ ఎవరితోనూ పోటీ పడటం లేదని అన్నారు. దేశంపై మొదటగా దండెత్తిన వాళ్లు బ్రిటిషర్లు కాదని, భారతీయుల కంటే తక్కువ స్థాయిలో ఉన్న కొందరు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి మనలను ఓడించారని చెప్పారు. ఇది ఏడుసార్లు జరిగిందని, ఎనిమిదవ ఆక్రమణదారులు ఆంగ్లేయులని వివరించారు. అలాంటప్పుడు స్వాతంత్ర్యానికి హామీ ఏమిటి ఇది పదే పదే ఎందుకు జరుగుతోందో మనం ఆలోచించాలని భగవత్ సూచించారు. మనను మనం అర్థం చేసుకుని స్వార్థానికి అతీతంగా ఎదగాలని, సద్గుణాలతో సమాజం ఏకతాటిపై నిలిస్తే దేశానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాజకీయ బానిసత్వానికి తెరపడినా, మానసిక బానిసత్వం కొంతవరకూ కొనసాగుతోందన్నారు. దానికి చరమగీతం పాడాలన్నారు. స్వదేశీ అంటే ప్రపంచంతో వాణిజ్యాన్ని తగ్గించుకోవడం కాదని, భారతదేశంలో తయారుకాని మందులు వంటి ముఖ్యమైన వస్తువులను మాత్రమే దిగుమతి చేసుకోవాలని అన్నారు. వాణిజ్యం అనేది ఒత్తిడి, సుంకాల భయంతో జరక్కూడదని, సొంత నిబంధనల ప్రకారమే జరగాలని సూచించారు. సంఘ్ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని, సంఘ్ ఎప్పుడూ బయట నుంచి వచ్చే నిధులు, విరాళాలపై ఆధారపడదని భగవత్ చెప్పారు. సంఘ్‌ను బాగా అర్థం చేసుకోవాలకుంటే సంఘ్ శాఖలకు రావాలని కోరారు. చక్కెర రుచి గురించి తాను రెండు గంటల పాటు వివరించినా ఒక టీ స్పూన్ చక్కర తాగితేనే అర్థమవుతుందని, అదేవిధంగా శాఖలకు వస్తేనే సంఘ్ గురించి అర్థమవుతుందని చెప్పారు.

# విజయ్ స్నేహ 'హస్తం'



**చెన్నై, జనవరి 3:** తమిళ స్టార్ హీరో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై జోరుగా అంచనాలున్నాయి. పొత్తులతోవెలుతుందా లేక ఒంటరిగా పోటీచేస్తుందా లేక మరో పార్టీతో పొత్తు పెట్టుకుంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం టీవీకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారంలోకి వచ్చింది. దీనిపై టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు అని చెప్పారు. రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకమని తెలిపారు. అందుకే రెండు పార్టీలు సహజ భాగస్వాములని, తమ అధినేత విజయ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులని కూడా గెరాల్డ్ అన్నారు. అయితే, రెండు పార్టీలు కలిసి పనిచేసే విషయంలో కొన్ని సమస్యలున్నాయని, ముఖ్యంగా తమిళనాడు కాంగ్రెస్ విభాగంతో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. భవిష్యత్ లో టీవీకే, కాంగ్రెస్ కలిసి పనిచేయొచ్చు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై టీవీకేతో చర్చించేందుకు అడ్డు పడుతుండొచ్చు అని గెరాల్డ్ అభిప్రాయపడ్డారు. కాగా, రెండు పార్టీల పొత్తు గురించి ఇటీవల ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన టీవీకే సమావేశానికి కొందరు కాంగ్రెస్ నేతలు కూడా హాజరవ్వడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లైంది. ఒకవేళ టీవీకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు టీవీకేతో పొత్తు కోసం తమిళనాడులోని ఏఐఏడీఎంకే పార్టీ కూడా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# యెమెన్‌పై సౌదీ వైమానిక దాడులు

## తీవ్రంగా ప్రతిఘటించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

## దాడుల్లో 20 మంది వేర్పాటు వాదుల మృతి



**సనా,జనవరి 3:**గల్ఫ్‌లోని రెండు బలమైన దేశాల మధ్య ఇపుడు అంతర్గత పోరు ముదిరిపోయింది. గల్ఫ్‌సభ్యదేశం యెమెన్‌లోని కొన్ని ప్రత్యేకప్రాంతాలపై సౌదీ అరేబియా దాడులుచేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తీవ్రంగా ప్రతిఘటించింది. యెమెన్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న వివాదం మరోసారి హింసాత్మక మలుపు తిరిగింది. సౌదీ అరేబియా నేతృత్వంలోని సైనిక సంకీర్ణం సేనలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మద్దతు ఉన్న సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ (ఎస్టీసీ)స్థానాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు ప్రారంభించాయి. ఈ దాడుల్లో కనీసం 20మంది వేర్పాటువాద యోధులు మరణించినట్లు నిర్ధారించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇటీవల యెమెన్‌లో తన సైనిక ఉనికిని ముగించినట్లు ప్రకటించిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వైమానిక దాడులు హద్రామోత్ ప్రావిన్స్‌లోని సెయున్, అల్‌ఖాషా ప్రాంతాలలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడులు ఒక సైనిక స్థావరం, విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా జరిగాయి. దీంతో ఆ ప్రాంతంలో వైమానిక రాకపోకలు స్తంభించిపోయాయి. అనేక గంటల పాటు ఏ విమానమూ ఎగురలేకపోయింది. దీని వల్ల పౌరులలో భయాందోళనలు నెలకొన్నాయి. మరణించిన వారందరూ ఈ సైనిక స్థావరాలలో ఉన్న తమ యోధులని సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ అధికారులు తెలిపారు. ఈ వైమానిక దాడులకు ముందు, యుఎఇ యెమెన్ నుండి తన చివరి సైనిక దళాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించాలని అబుదాబి స్పష్టం చేసింది. ముకల్లా ఓడరేవుపై దాడికి సంబంధించి కూడా వివాదం తలెత్తింది. అక్కడ ఆయుధాల రవాణా లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యుఎఇ ఈ ఆరోపణలను ఖండించింది. ఇది కేవలం వాహనాల రవాణా మాత్రమే అని పేర్కొంది. సౌదీ మద్దతుగల దళాలు నమ్మక ద్రోహం చేశాయని సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ నాయకులు ఆరోపించారు. సైనిక స్థావరాలను శాంతియుతంగా తమ ఆధీనంలోకి తీసుకుంటామని తాము హామీ ఇచ్చామని, కానీ వెంటనే వైమానిక దాడులు జరిగాయని వారు చెబుతున్నారు. సదరన్ ట్రాన్సిషనల్‌కౌన్సిల్ ఎస్టీసీ ప్రతినిధి ఈ పరిస్థితిని మనుగడ కోసం పోరాటంగా అభివర్ణించారు.



# బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్య

**ఢాకా,జనవరి 3:** బంగ్లాదేశ్‌లోని షరియత్‌పూర్ జిల్లా, క్యూర్‌బంగా బజార్‌లో మరో హిందూ వ్యక్తిపై దాడిచేసి హత్యచేసారు. రానురాను బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దాడులు పెచ్చుమీరుతున్నాయి. సజీవదహనం చేయాలనిచూస్తే నిప్పంటుకున్న ఈ వ్యాపారి తప్పించుకుని చెరువులో దూకాడు. ఫార్మసీ నిర్వహిస్తున్న హిందూ వ్యాపారి ఖోకన్ చంద్ర దాస్, ఢాకాలోని నేషనల్ బర్న్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఖోకన్ చంద్ర దాస్‌పై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఆయన చెరువులో దూకారు. పోలీసులు, స్థానికులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. దుకాణం మూసి ఆటోలో ఇంటికి వెళుతుండగా, మార్గ మధ్యంలో కొందరు దుండగులు ఆటోను ఆపి, పదునైన ఆయుధాలతో ఆయనపై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఖోకన్ రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకారు. స్థానికులు ఆయనను కాపాడి ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో హిందువులపై హత్యాకాండా సాగుతోంది. ఇటీవల దీపూ చంద్ర దాస్ హత్య జరిగింది. ఆ తర్వాత సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూకదాడిలో మృతి చెందాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరిగింది.

# కెనడాలో వలసదారులకు 'వర్క్ పర్మిట్ల' ముప్పు

## సగం మంది భారతీయులే



**ఒట్టావా, జనవరి 3:** కెనడాలో లక్షల మంది వలసదారులు 'వర్క్ పర్మిట్ల' ముప్పును ఎదుర్కొంటున్నారు. 2025 డిసెంబరుతో దాదాపు 10లక్షల మంది పర్మిట్ల కాలపరిమితి తీరిపోగా 2026లో మరో 9లక్షల మందికి ఆ గడువు ముగియనుంది. దీంతో చట్టబద్ధత కలిగిన పత్రాలులేకుండా ఆ దేశంలో నివసించే వారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. వీరిలో సగం మంది భారతీయులే ఉన్నా రని తెలుస్తోంది. ఇమిగ్రేషన్, రిఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సిసి) డేటా ఆధారంగా ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీని వల్ల వలసదారులు మరో వీసా పొందలేరు లేదా, శాశ్వత నివాసం పొందేవరకైనా చట్టబద్ధంగా నివాసం ఉండే హోదానైనా పొందలేరు లేదా, శాశ్వత నివాసం పొందేవరకైనా చట్టబద్ధంగా నివాసం ఉండే హోదానైనా కోల్పోతారు. వలసలకు సంబంధించిన నిబంధనలను కెనడా కఠినతరం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో వీసా గానీ, శాశ్వత నివాసం పొందడం గానీ అంత సులభమేమీ కాదని తెలుస్తోంది.

# మెక్సికోలో భారీ భూకంపం: రెక్టార్ స్కేల్‌పై 6.5గా నమోదు

**మెక్సికో సిటీ, జనవరి 3:** మెక్సికోను భూకంపం వణికించింది. దక్షిణ-మధ్య మెక్సికో ప్రాంతాల్లో 6.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. గెరెరో రాష్ట్రంలోని శాన్‌మార్కోస్‌కు సమీపంలోని అకాపుల్కో నగరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దాదాపు 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని వల్ల ఏకంగా 33 సెకండ్లపాటు భూమి కంపించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. 50వరకు ఇళ్ల వరకు ధ్వంసమయ్యాయి. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో అకాపుల్కో సమీపంలో భూకంపం సంభవించింది. ఈ భూప్రకంపనలు ఉత్తర దిశగా సుమారు 400 కిమీ దూరంలో ఉన్న మెక్సికో సిటీ వరకు వ్యాపించింది. భూకంపం హెచ్చరికల సైరన్లు మోగడంతో లక్షలాది మంది ప్రజలు ఇళ్లు, ఆఫీసులనుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. మెక్సికో సిటీలో జనాలు బయటకు పరుగులు తీస్తున్న క్రమంలో ఓ అపార్టుమెంట్‌లోని రెండో అంతస్తు నుంచి పడి 60 యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో 12 మంది గాయపడ్డారని నగర మేయర్ క్లారా బ్రుగాడా తెలిపారు. అలాగే భూకంప కేంద్రానికి సమీపంలోని ఓ గ్రామంలో ఇల్లు కూలడంతో 50 యేళ్ల మహిళ మృతి చెందిందని గెరెరో గరవ్నర్ ఎవలిన్ సాల్గోడో పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## సైబర్‌నేరాల్లో అగ్రస్థానం మహారాష్ట్రదే..



**న్యూఢిల్లీ, జనవరి 3:** దేశంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ప్రమాదకర స్థాయిలో కొనసా గుతున్నాయి.గడచిన ఆరేళ్లలో వివిధ రకాల మోసాల బారిన పడి భారతీయులు ఏకంగా రూ.52,976 కోట్లకు పైగా నష్టపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నివేదిక ప్రకారం, ఒక్క 2025లోనే దేశవ్యాప్తంగా రూ.19,813 కోట్ల నష్టం వాటిల్లగా, 21.77 లక్షలకు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. గతేడాది అత్యధికంగా నష్టపోయిన రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర రూ.3,203 కోట్లు అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో కర్ణాటక రూ.2,413 కోట్లు, తమిళనాడు రూ.1,897 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ.1,443 కోట్లు నిలిచాయి. ఈ జాబితాలో తెలంగాణ ఐదో స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

## దేశంలో పెరిగిపోతున్న వైట్‌కాలర్ ఉగ్రవాదం: రాజ్‌నాథ్‌సింగ్




**భోపాల్, జనవరి 3:** దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం ఆందోళనకరంగా పెరుగుతోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విలువలు లేని ఉన్నత విద్య సమాజానికి ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది వృత్తిపరమైన విజయం మాత్రమేకాదని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లోని నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనను ప్రస్తావించారు.

## అద్దె ఇంట్లో ఉన్న బాలికపై ఇద్దరు లైంగిక దాడి




**లక్నో, జనవరి 3:** అద్దె ఇంట్లో నివసిస్తున్న ఇద్దరు వ్యక్తులు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్ప డ్డారు. ఆ తర్వాత ఆమెను టెర్రస్ పైనుంచి కిందకు తోసేశారు. ఆ బాలిక ప్రమాదవశాత్తు కిందపడి మరణించినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అద్దె ఇంట్లో రాజు, వీరు కశ్యప్ అనే ఇద్దరు వ్యక్తులు నివసిస్తున్నారు.ఈనెల 2న అదే బిల్డింగ్‌లోని వేరే పోర్షన్‌లో నివసించే ఆరేళ్ల బాలిక టెర్రస్‌పై ఆడుకుంటున్నది. ఇది గమనించిన ఆ వ్యక్తులు ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత టెర్రస్ పైనుంచి ఆమెను కిందకు తోసేశారు. తీవ్రంగా గాయపడిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను ఆమె తల్లిండ్రులు గుర్తించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ చిన్నారి మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

## ప్రసవంకోసం ఆరు కిలోమీటర్లు నడిచివెళ్లిన గర్భిణి మృతి



**ముంబై, జనవరి 3:** మారుమూల గ్రామంలో ఎలాంటి వైద్య సదుపాలు లేకపోవడంతో నిండు గర్భిణీ పెద్ద సాహసం చేసింది. ప్రసవం కోసం భర్తతో కలిసి ఆరు కిలోమీటర్ల దూరం నడిచింది. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె మరణించింది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఈ విషాద సంఘటన జరిగింది. ఆల్దండి తోలా గ్రామానికి చెందిన 24 ఏళ్ల ఆషా సంతోష్ కిరంగ తొమ్మిది నెలల గర్భవతి. ఆ గ్రామంలో డెలివరీ సౌకర్యాలు లేవు. ఆ గ్రామం నుంచి ప్రధాన రహదారికి ఎలాంటి రోడ్డు మార్గం కూడా లేదు. ఈ పరిస్థితుల్లో నిండు గర్భిణీ అయిన ఆషా పెద్ద సాహసం చేసింది. ప్రసవం కోసం పెథాలోని తన సోదరి ఇంటికి బయలుదేరింది. ఈనెల 1న భర్తతో కలిసి అటవీ దారిలో ఆరు కిలోమీటర్ల దూరం నడిచింది. పెథాలోని సోదరి ఇంటికి చేరేసరికి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది.

## నిజమే.. మా అబ్బాయి వివాహనిశ్చితార్థం జరిగింది: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 3:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నట్లు గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ప్రియాంక, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ప్రియాంక గాంధీ స్పందించారు. మీడియాలో వస్తున్న వార్తలను ధృవీకరించారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. రేహాన్‌కు తన చిన్ననాటి స్నేహితురాలు అవీవా బేగ్ తో ఎంగేజ్మెంట్ జరిగినట్లు ప్రకటించారు.

# కన్నుల పండువగా నటరాజస్వామికి షోడశాభిషేకాలు



నటరాజస్వామికి విభూధీ అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత 'ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర శనివారం రావటంతో భక్తుల తాకిడి తక్కువగా ఉండటంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువనటరాజస్వామికి విభూధీ అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్దలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరు మంజనం, 4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఓ డి.బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.

# నియోజకవర్గాల పునర్విభజన - కేంద్రం సంకేతం

## ఎపి విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు

## పెరగనున్న 50 శాసన సభా నియోజకవర్గాలు

## ఆశావహుల్లో ఆనందాతిరేకాలు

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమనే అంశం ఇప్పుడు కీలక చర్చనీయాంశంగా మారింది. ఏపీలో వాస్తవానికి 2014 రాష్ట్ర విభజన తోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఇప్పుడు ఉన్న సంఖ్య పెరగాలి. కానీ అలా జరగలేదు. దానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా జన గణనతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తరువాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి.అయితే జన గణనతో పాటు మహిళా బిల్లు ఆమోదం పొందనుండడంతో 2026 లో నియోజకవర్గాల పునర్విభజన అని స్పష్టమోతోంది.అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 50 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి అనేది ప్రచారంలో ఉన్న కీలకకథనం. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు పెరగనున్నాయి. అదే జరిగితే రాజకీయ ఆశావహులకు కొంతవరకు అవకాశాలు మెరుగు పడినట్టే...

..విభజన చట్టంలో..... 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటయింది... ఇక తెలంగాణకు సంబంధించి 117 అసెంబ్లీ స్థానాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలు మిగిలాయి... ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరగడంతో పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన తో నియోజకవర్గాల సంఖ్య పెరగాలని అందులో పొందుపరిచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్ల అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు, నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు... కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం... ప్రతీ పార్లమెంటు కి రెండు అసెంబ్లీ సీట్లు..!! ఏపీలో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి... నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ప్రతి లోక్సభ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది... 2026 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగా పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రకటించాలని కేంద్రం భావిస్తోంది... కొద్ది రోజుల్లో జనగణనతో పాటు మహిళా బిల్లు కూడా ఆమోదం పొందనుంది. 2025 లో జనగణను పూర్తిచేసి.. వెనువెంటనే మహిళా బిల్లును సైతం ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు తరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది... అప్పుడే ఆశావహుల్లో ఆశలు. ప్రస్తుతం ఏపీ లో టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి. టిడిపి కూటమిలో బిజెపి, జనసేన ఉంది. ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాత్రం వైసిపి. అదే సమయంలో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కూడా ఉన్నాయి... అయితే అన్ని పార్టీల్లో నాయకులు ఆశావహులుగా ఉన్నారు. ప్రధానంగా టిడిపి కూటమి, వైసీపీలో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం చట్టసభలకు ఎన్నిక కావాలని భావిస్తున్నారు. ఒకవేళ పునర్విభజనతో 50 అసెంబ్లీ స్థానాలు పెరిగితే.. అన్ని పార్టీల్లో ఉన్న ఆశావహు లకు చాన్స్ దక్కే అవకాశం ఉంది... అందుకే ఏపీ నేతలు నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 2026 నాటికి ఇది కార్యరూపం దాల్చుతుంది.

## అన్వేష్ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సన్నాహాలు

### - జనవరి 12న ముహూర్తం

**సూళ్లూరుపేట, జనవరి 3 ప్రభాతవార్త** ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగంతో భారీ విజయాన్ని అందుకుని 2025కు ఘనంగా ముగింపు పలికి నూతన సంవత్సరంలో పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ద్వారా అన్వేష్ ఉపగ్రహ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. జనవరి 12న శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఉదయం 10.17 గంటలకు ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి షార్లోని (పిఫ్) ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో నాలుగు దశల అనుసంధాన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రయోగంలో కక్ష్యలోకి పంపే అన్వేష్ ఉపగ్రహం (ఇఓఎస్-ఎన్1) భూమి, పర్యావరణాన్ని పరిశీలించడం, పర్యావరణ మార్పులను పరిశీలించి సమాచారం సేకరిస్తుంది. అలాగే ఇది సైనిక నిఘా అవసరాల కోసం ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం భూమికి సుమారు 600 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో ఉండి నిరంతరం భూమిని స్కాన్ చేస్తూ సమాచారాన్ని పంపిస్తుంది. అందుకే రాకెట్లో చివరి దశ అయిన పిఎస్4లో స్పానిష్కి చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కిలోల క్రిస్టల్ ఇనిషియల్ డిమానుస్ట్రేటర్ (కెఐడి) క్యాప్సుల్ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. దీంతో పాటు మరో 18 రకాల పేలోడ్లను ఈ రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనున్నట్లు తెలుస్తోంది. ప్రయోగాత్మకంగా ప్రయోగించి క్యాప్సుల్స్ను తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించడం కోసం దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఓ స్మాష్డౌన్ జోన్ను గుర్తించారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్చరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు.

## ఉల్లి రైతులకు ఊరటిచ్చిన కూటమి ప్రభుత్వం

### - బటన్ నొక్కి పరిహారం చెల్లింపు



కోడుమూరులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న మంత్రి అచ్చెనాయుడు

**కోడుమూరు,జనవరి 3, ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు చితికి పోయిన అన్నదాత ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. ఖరీఫ్ సీజన్లో రా ష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల మూలంగా భారీ ఎత్తున నష్ట పోయిన ఉల్లి రైతులకు పరిహారం చెల్లించే కార్యక్రమాన్ని శనివారం కోడుమూరులో నిర్వహించారు. ఈ వానలకు అధిక శాతం కర్నూలు జిల్లాల్లోనే అధికంగా ఉల్లి రైతులు నష్ట పోవడంతో ఆ పరిహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి రైతులు భారీ స్థాయిలో తరలొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అధ్యక్షులుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి అచ్చెనాయుడు ప్రసంగించారు. గత ఐదేళ్ల వైసీపీ హయంలో రైతుల జీవితాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఒక్క రైతులనే గాక అన్ని రంగాలను అదోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో కురిసిన భారీ వర్షాల మూలంగా అన్నదాతకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. ఈ వానలకు అధిక శాతం ఉల్లి పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని వారి కష్టాలపై స్పందించి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఆదుకునేందకు ముందుకొచ్చారన్నారు. ఈ మేరకు తక్షణమే రైతులు పండించిన పంటలకు క్వింటాళ్లకు 1200 రూ.లుగా మార్కెట్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించారన్నారు. అంతే గాక ఈ పంటలకు పెట్టిన పెట్టుబడుల ద్వారా నష్ట పోయిన ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఆ రోజు ఉల్లి రైతులకు హెక్టార్కు రూ.50వేల రూపాయలను అందజేస్తామని హామిచ్చారని గుర్తు చేశారు. ఆ మాట ప్రకారం నేడు తాను రైతుల ముంగిటకు వచ్చి పరిహారం అందిస్తున్నానన్నారు. ఇలా రైతులకు నేనున్నాను అని చెప్పుకునే విధంగా చంద్రన్న రైతులకు అండగా నిలిచారన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా నష్ట పోయిన ఉల్లి రైతులకు 131 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. టీడీపీ హయంలోనే రైతులకు అన్ని విధాలుగా ఆదుకున్నట్లు చెప్పారు. పొగాకు,మామిడి,మెరప పంటలకు కూడా కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పించిందన్నారు.

## కన్నుల పండువగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



కళ్యాణ మహోత్సవంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు.

**జగ్గయ్యపేట, జనవరి 3, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ధనశైల శ్రీరామాలయం (పెద్దరామాలయం)లో శనివారం కన్నుల పండువగా జరిగింది. కిక్కిరిసిన భక్తజన సందోహంతో శ్రీరామాలయం కిటకిటలాడింది. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, స్థానిక ప్రముఖులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, పేరూరి కోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధికారి శ్రీహరి ప్రసాదు, మార్కెట్ యార్డు డైరెక్టర్ దేవరశెట్టి నాగేశ్వరరావు, నాగరాజు, తుమ్మేపల్లి అంజి, తుమ్మేపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజ, అభిషేకాది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను 18 ఏండ్ల వయసు పైబడిన వారికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని మెప్మా పిడి మురళీకృష్ణప్రసాద్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మెప్మా ఆర్పిలు, సిబ్బంది సమావేశంలో పిడితోపాటు ఉద్యానవనశాఖ అధికారి బాలాజీ, టిఇ సుధారాణి, సిఎంఎం కవిత, సిఓ ప్రసాదు, డిఆర్పి, ఆర్పిలు పాల్గొన్నారు. సమావేశంలో పిడి మాట్లాడుతూ ప్రధానమంత్రి-సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ ప్రాజెక్టు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యాలు ఆర్థిక తోడ్పాటు, సాంకేతిక శిక్షణ-తోడ్పాటు, మార్కెట్ సపోర్టు, ప్రభుత్వ గుర్తింపు కల్పన, అర్హతలు, దరఖాస్తు చేయువిధానం గురించి సోదాహరణంగా వివరించారు. ప్రాజెక్టు వ్యయంలో 90 శాతం రుణ సౌకర్యం, 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు

### - 15 ఫైనాన్స్ నిధులు రావడం పోరాట ఫలితమే

### - ఎపి సర్పంచుల సంఘం ఉత్తరాంధ్ర ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జనవరి 3 ప్రభాతవార్త** గ్రామ పంచయతీలకు సకాలంలో నిధులు రావడం సంతోషదాయకమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో ఓ హోటల్లో ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచ్ల సంఘం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సకాలంలో డైరెక్టుగా సర్పంచుల ఖాతాల్లోని 15 ఫైనాన్స్ నిధులు జమ చేయడం అభినందనీయమని, పల్లె పండుగ వన్, టు కింద నాలుగు వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పారిశుద్ధ్యం మెరుగు, మురుగు కాలువల ఆధునికీకరణ, పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలు కల్పించుట, త్రాగునీరు, సాగునీరు, పిల్ల కాలువలు ఆధునికీకరణ, ఉంటే అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా నిధులు అందిస్తుందని సర్పంచ్ల సంఘం పోరాట ఫలితమే అని పేర్కొన్నారు. గతంలో పంచాయతీలను నిర్వీర్యం పాలకులు నిర్వీర్యం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీలు పురోభివృద్ధి చెందుతున్నాయని, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని, గ్రామాల్లో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాంబర్ ప్రతినిధులను ఎమ్మెల్యే శంకర్ శాలువాతో సత్కరించి అభినందించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ను చాంబర్ ప్రతినిధులు శాలువతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బానోజీ నాయుడు, రాష్ట్ర ప్రతినిధి అనెపు రామకృష్ణ, శాలివాహనం సర్పంచ్ కాంక్యాన ఆదినారాయణ, సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మి, ప్రతినిధి రమణమూర్తి, పలువురు సర్పంచులు, సర్పంచ్ల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా ఏపీకి అత్యధిక పెట్టుబడులు : హోంమంత్రి అనిత



**విజయవాడ,.జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్గా నిలిచిందని హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్గా నిలవడంపై ఏపీ వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా - దిలీని విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు 2025 ఏప్రిల్ - డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## పరశురామేశ్వరాలయంలో మొదటిసారి ఆరుద్ర పూజలు



**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో మొదటి సారి అరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఆలయానికి పాలకమండలి నియమించిన తరువాత ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తలగిరి నాయుడు వారి సహచరులు ఆలయంలో వచ్చిన మొదటి పూజా కార్యక్రమాలను పౌర్ణమి సందర్భంగా నూతన సేవను ఏర్పాటు చేసారు. శనివారం జరిగిన కార్యక్రమాలకు ప్రజల నుంచి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని చైర్మెన్ గిరినాయుడు ప్రభాతవార్తకు వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత శాసనసభ్యుడు సుధీర్రెడ్డి ఈ ఆలయాభివృద్ధి,పూజలకు సంబంధించి స్పందించారు.ఈ నేపధ్యంలో శివయ్య జన్మనక్షత్రం సందర్భంగా మొదటి సేవా కార్యక్రమాలకుశ్రీకారం చుట్టటానికి ఎంఎల్ఏతో చర్చించినట్లు వివరించారు. నూతనంగా వస్త్ర సేవ ప్రారంభం: గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయంలో కొత్త పూజలు చేపట్టాని భావించి శివయ్య జన్మనక్షత్రం సందర్భంగా 'వస్త్ర సేవను' ప్రవేశ పెట్టారు.మొదటి ఉభయదారులుగా సహస్ర ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ శబరి,ఢాక్టర్ శారద,కేఆర్ గ్రూప్ తిరుపతి యాజమాన్యం కందిశెట్టి యువకిషోర్ ధర్మపత్ని వైష్ణవి కోయిలమ్మలు వస్త్రసేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలతో పాటు పూజా సేవ లకు అవసరమైన సుగంధ ద్రవ్యాలను అందించారు.అంగరంగ వైభవంగా స్వామి వారికి అభిషేకాలు జరిపి నూతన వస్త్రాలతో అలంకరించారు. దాతలు తెచ్చిన వస్త్రాలతో పాటు పూలతో ముస్తాబు చేసారు. కాగా ప్రదోష కాలంలో నిర్వహించిన 'వస్త్ర సేవకు' గంగయ్య యాదవ్ వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ఈ సేవకు టిక్కెట్లు ఖరారు చేసిన రూ.5వేల టిక్కెట్లును జారి చేసారు. ఈ సేవలను ప్రతి మాసం ఆరుద్ర నక్షత్రం రోజున నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి ప్రభాతవార్తకు వివరించారు.

# పచ్చదనం దిశగా కుప్పం మున్సిపాలిటీ

### - ఫ్లైఓవర్ వంతెనపై కుండీలు.. మొక్కలు ఏర్పాటు !



**కుప్పం, జనవరి 3 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణం పచ్చదనం దిశగా అడుగులు వేస్తోంది. స్వచ్ఛకుప్పం - స్వర్ణకుప్పం లక్ష్యంతో ము ందుకుసాగుతున్న కుప్పం మున్సిపాలిటీ ఇదివరకే స్వచ్ఛత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛాంధ్ర -2025 పురస్కారాన్ని అందుకున్న విషయం విదితమే.సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రస్తుతం ఈ ఏడాది జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మరో పక్క పట్టణ సుందరీకరణ పనులకు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదివరకే పట్టణ ప్రధాన రహదారిలో ఏరియా ఆస్పత్రి సర్కిల్నుంచి ఎంఆర్రెడ్డి సర్కిల్, ప్యాలస్ రోడ్ - డికెపల్లి సర్కిల్, ఎంఆర్రెడ్డి సర్కిల్ - న్యూ లింక్రోడ్డులో రోడ్డు డివైడర్లు ఏర్పాటుచేసి వాటిలో మొక్కలు నాటడంతో పాటు రంగురంగుల ఎల్ఇడి విద్యుద్దీపాలు వేయించారు. ఇవి ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్చైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్డా॥ బిఆర్ సురేష్బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ల సూచనలతో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ప్రస్తుతం పగలురాత్రి పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేయించడంతో పాటు పట్టణ సుందరీకరణ పనులను విస్తృతం చేస్తున్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని ఫ్లైఓవర్ వంతెనపై పూలకుండీలు ఏర్పాటుచేయడంతో పాటు వాటిలో అందమైన మొక్కలను నాటించారు. ప్రస్తుతం ఇవి ఆ మార్గంలో వెళ్లే ప్రయాణీకులను ఆకట్టుకుంటున్నాయి.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎపి : మంత్రి టిజి భరత్

## సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయకత్వంతోనే ఇది సాధ్యం

**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు.కర్నూల్లోని ఆయన కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సీ.ఎం.ఐ.ఈ డేటా ఆధారంగా విడుదల చేసిన నివేదికలో దేశవ్యాప్తంగా గత పంతొమ్మిది నెలల్లో వచ్చిన పెట్టుబడుల్లో 25.3శాతం వాటాతో ఏపి అగ్రస్థానంలో ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బలమైన నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి అన్నారు.మాటిచ్చిన విధంగా రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అధికారంలోనికి వచ్చిన మొదటి రోజునుండే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. సీబిఎన్ బ్రాండ్ చూసి ఏపికి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని పేర్కొన్నారు.ఏపిలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితిని గత పాలకులు తీసుకొస్తే...తమ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తల్లో పూర్తి నమ్మకాన్ని కలిగించామన్నారు.విశాఖలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.13లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు.విశాఖలో జరిగిన ఒప్పందాలన్నీ గ్రౌండింగ్ అయ్యేలా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు.జూమ్ కాల్లో మాట్లాడి రూ.1.35లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ను రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్కు దక్కిందన్నారు.గూగుల్ రాకతో ఇప్పుడు అందరిదృష్టి ఏపి వైపు మళ్ళిందన్నారు.బెస్ట్ పాలసీలు తీసుకురావడంతో పాటు స్పీడ్ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి అనుమతులు కావాలన్నా పెట్టుబడి దారులకు ఇబ్బంది కలగకుండా తొందరగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.సంక్షేమం,అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని మంత్రి టిజి భరత్ చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు.

## మాజీ సైనికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - మేజర్ జనరల్ అజయ్మిశ్రా

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో** మాజీ సైనికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జిఒసి) మేజర్ జనరల్ అజయ్మిశ్రా పేర్కొన్నారు. అనంతపురంలో నూతనంగా నిర్మించిన ఎక్స్ సర్వీసెస్ కాంట్రి బ్యూటరీ హెల్త్ స్కీం (ఇసిహెచ్ఎస్) పాలి క్లినిక్ను శనివారం ఆయన ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో అనంతపురం నగరంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సైనికుల వైద్య సేవల కోసం ఇసిహెచ్ఎస్ పాలీక్లినిక్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఈసిహెచ్లను ఆధునీకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈసిహెచ్ఎస్లలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మాజీ సైనికులంతా అనేక సంఘాలుగా విడిపోకుండా ఒకే కుటుంబంలా కలిసి ఉండాలని ఆయన సూచించారు. మాజీ సైనికుల కోసం ఇంటిగ్రేటెడ్ కమ్యూటీలను ఒకే చోట నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సేవాభావంతో ప్రజా సంక్షేమం కోసం మాజీ సైనికుల సంక్షేమం కోసం పని చేస్తున్న మాజీ సైనికులకు సేవా అవార్డులను ఇవ్వబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు తీసుకొచ్చిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిఓసి కల్నల్ సంజయ్, ఓఐసి కల్నల్ ఓం ప్రకాష్, మాజీ సైనికుల సంఘం సంక్షేమ అధికారి తిమ్మప్ప, మాజీ సైనికులు చిరంజీవిరెడ్డి, వికె.రంగారెడ్డి, షేకన్నలతోపాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## రాజధానిలో మంత్రులు, ఐఎఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాల ఏప్రిల్ నాటికి పూర్తి

### - మంత్రి నారాయణ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఎఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై పురపాలక,పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. సమర్థవంతంగా ఉండాలంటే భౌగోళిక, జనాభా, పరిపాలనా అవసరాలకు అనుగుణంగా జిల్లాల నిర్మాణం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు.

## కాగులుపాడులో 2 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**బుచ్చి (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులపాడు గ్రామానికి జొన్నవాడ లింకురోడ్డు,కి కోవూరు కాలువపైన బ్రిడ్జికి 2 కోట్ల రూపాయాలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కాగులుపాడు గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతు గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం అన్ని సరి చేసి రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణి చేస్తున్నామని అన్నారు. 18 నెలలో కాగులుపాడులో 50 లక్షలా 70 వేల రూపాయాలతో అబివృద్ధి చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ని సూపర్ హిట్ చేసిందని ఆమె కొనియాడారు. ప్రజలందరు కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారిని ఆమె ప్రశంసించారు ఈకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా చాంపియన్స్ పార్మర్స్ స్టాల్లో సోలార్ లైట్ట్రాప్స్, ఫిరామోన్ ట్రాప్స్, ట్రైకోగామాకార్డులు, వేపపిండి, జింకు సల్ఫేటు బయో పెర్టిలైజర్స్,నాన్ డిఏపిలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కోవూరు వ్యవసాయశాఖ ఏడిఏ జి.అనిత, ఆత్మపిడి శారద, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రంతులయ్య ఉన్నారు.

# ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌కు రాష్ట్రంలో తృతీయ స్థానం

## అభినందించిన ఎస్వీయూ ఉపకులపతి



**తిరుపతి యూనివర్సిటీ ప్రభాతవార్త) :** జిల్లా స్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రంలో తృతీయ స్థానం.. ఎస్వీయూ ఉన్నతాధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు స్వీకరఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ మోహన్ కందా నేతృత్వంలోని వారధి ఇండియా ఫౌండేషన్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో తిరుపతి జిల్లా కు చెందిన ఎస్వియు క్యాంపస్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించి ..27000/ వారితోషకం అందుకున్నారు. ఈ సందర్భంగా తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు జ్యాపిక (9వ తరగతి) ధనుష్ కృష్ణ (8వ తరగతి), గగన్ కృష్ణ (8వ తరగతి), వీరి గైడ్ టీచర్ కే రాధమ్మను, ప్రధాన ఉపాధ్యాయురాలు శకీనమ్మ నూ వర్సిటీ ఉపకులపతి ఆచార్య తాతా నర్సింగరావు, రెక్టార్ ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్ ఆచార్య చెన్రాయుడు లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే వరవడితో శాస్త్రవేత్తలుగాను, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానానికి ఎదిగి సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలగించి పేద ప్రజలకు, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం..మొదటగా జిల్లాస్థాయిలో వారధి ఇండియా ఫౌండేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్వీయూ యూ క్యాంపస్ పాఠశాల, తిరుపతి లో 2025 సెప్టెంబర్ 16 న జరిగిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలలో ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీమతి కే రాధమ్మ మార్గదర్శకత్వంలో జ్యాపిక (9వ తరగతి) ధనుష్ కృష్ణ (8వ తరగతి), గగన్ కృష్ణ (8వ తరగతి) లు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు.



# డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ పి. చంద్రశేఖర్

### వైద్య కళాశాల వైద్య అధ్యాపకుల, విద్యార్థులతో ముఖాముఖి

**తిరుపతి హెల్త్, జనవరి 3, ప్రభాతవార్త** ఎస్వీ వైద్య కళాశాలకు మొట్టమొదటి సారిగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ పి. చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విచ్చేసి వైద్య అధ్యాపకులు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వైద్య అధ్యాపకులు యూజీ, పిజి, వైద్య విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వి వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మెడిసిన్ విభాగం నందు నా ప్రయాణాన్ని కొనసాగించిన రోజులు నెమరు వేసుకుంటూ, కార్యాలయ విభాగంలో స్పెషలైజేషన్ సిఎంసి వైద్య కళాశాలలో పూర్తి చేసిన తర్వాత కర్నూల్ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా, ప్రిన్సిపాల్ గా, సూపరిటెండెంట్, ఎన్నో పదవులు నిర్వహించి, ఇటు పేద రోగులకు, వైద్య విద్యార్థులకు, ఎన్నో సేవలందించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించిందన్నారు. అమెరికాకు చెందిన క్వశ్చన్, పర్స్యూవేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది అని తెలిపారు. ఎంబీబీఎస్‌లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు.

## సౌత్ ఇండియా సావిత్రిబాయి పూలే బెస్ట్ టీచర్ అవార్డుల వేడుక

**విజయవాడ, జనవరి 3, ప్రభాతవార్త :** విజయవాడలో గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సౌత్ ఇండియా సావిత్రిబాయి పూలే బెస్ట్ టీచర్ అవార్డ్స్ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఏపి. తెలంగాణ, కర్ణాటక లకుచెందిన ఉత్తమ ఉపాధ్యాయునులకి బహుమతులిచ్చారు. సభాధ్యక్షుడు, సంఘం అధ్యక్షులు పాలేలా రామాంజనేయులు మాట్లాడుతూ సావిత్రిబాయి గారి తెరిచిన బడి నాడు నాటిన మొక్క మహావృక్షమై నేడు దేశవ్యాప్తంగా ఫలాలు ఇస్తుందని, ఇక్కడ గౌరవించే ప్రతి ఉపాధ్యాయిని సావిత్రి భాయ్‌కి ఒక ఆధునిక రూపం అన్నారు. మీరు బోధిస్తున్నది కేవలం పాఠాలు కాదు జీవితాన్ని ఎలా నడపాలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో సమాజంలో మార్పు ఎలా తీసుకురావాలో మీ మీ పాఠలలో తెలియజేస్తున్నారన్నారు. ముఖ్య అతిథులు భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ బాధ్యులు తెలంగాణకు చెందిన శ్రీకాంత్ కాల్ కర్ణాటక నుంచి ప్రొఫెసర్ శైలజ లు మాట్లాడుతూ ఒక మహిళా ఉపాధ్యాయుని ఒక గ్రామాన్ని మేలుకొలుపుతూ ఒక తరాన్ని మార్చేస్తుందని ఒక దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కావేటీ రమేష్ యాదవ్, ఆర్థిక కార్యదర్శి వీర శివ బాబు, పఠాన్ బాజీ, శ్రీమతి గౌరీ, శ్రీమతి దేవి, గుర్రం మురళీమోహన్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో నటరాజస్వామి కల్యాణం

### - వేదోక్తంగా ఆరుద్ర ఉత్సవాలు - హుండీ ఆదాయం రు.3కోట్లు



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం వేడుకగా శ్రీ నటరాజస్వామి, శ్రీ శివకామ సుందరి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆరుద్రోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, పాలక మండలి, అధికారులు పాల్గొన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు శనివారం లెక్కించగా రు.3,06,65,288ల నగదుతో పాటు 341 గ్రాముల బంగారం, 3కెజిల 586 గ్రాముల వెండి, 6523 యుఎస్ డాలర్స్, 1060 ఇంగ్లాండ్‌పౌండ్లు, 322 కువైట్ దీనార్లు, 10 ఆస్ట్రేలియా డాలర్స్, 12 సింగపూర్ డాలర్స్, 100 హాంకాంగ్ డాలర్స్, 700 ఒమన్ రియాల్స్, 1000 జపాన్ యెన్స్, 40 శ్రీలంక రూపాయలు, 40 యుఎఇ దిర్హామ్స్, 3500 మయన్మార్ క్యాట్‌లు, 11 మలేషియా రింగేట్స్, యూరోలు 40, దక్షిణాఫ్రికా రాండ్స్ 700, ఖతార్ 12 రియాల్స్ లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారిని శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పామిడిఘంటం శ్రీ నరసింహా దంపతులు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే గోపుర బంగారు తాపడానికి రు.1లక్ష విరాళం హైదరాబాద్‌కు చెందిన ఎం గోపాల్ పేరిట అందించారు. విజయవాడకు చెందిన మరో దాత ఎం నాగలక్ష్మి సాయి సత్య రు.1,00,010లను తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు.

## రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అనుమసముద్రంపేట (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** రైతును రాజుగా చూడాలన్నదే ధృఢ సంకల్పంతో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్‌పేట మండలం హసనాపురంలో రైతుల ఆనందోత్సాహాల నడుమ ప్రభుత్వ రాజముద్రతో ముంద్రించిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను అధికారులతో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి రైతుల ఇంటివద్దకే వెళ్ళి పంటాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ "మీ భూమి-మీహక్కు " కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణ భూ యజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతోపాటు క్యూ ఆర్ కోడ్ వంటి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన నూతన పట్టాదారుపాస్‌పుస్తకాలను రైతులకు అందిస్తున్నా మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం గత ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పట్టాదార పాస్‌పుస్తకాలను రద్దు చేసి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాలు పంపిణీ చేస్తున్నా మన్నారు. అధికారం చేపట్టిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రైతులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశామన్నారు. గత ప్రభుత్వం కోటి మంది రైతుల భూములకు వారి హక్కులు లేకుండా చేసే విధంగా పనికిరాని పట్టాదారు పాస్‌పుస్తకాలను ముద్రించేందుకు ప్రయత్నించిందని ఎన్నికలకు మూడు నెలల ముందే ఈ దుర్మార్గపు ఆలోచనతో 35లక్షల రైతుల పాస్‌పుస్తకాలను మార్చేశారన్నారు. దొంగనోటు లాంటి పాతపాస్‌పుస్తకాల స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రం లో 7200గ్రామాల్లో గత ప్రభుత్వం 23లక్షల పట్టాలు పంపిణీ చేసిందని మరో 12 లక్షల పట్టాలను పంపిణీ చేశామన్నారు. నెల్లూరుజిల్లాలోని 235గ్రామాల్లో 1.05లక్షల మందికి పైగా రైతులకు గత ప్రభుత్వం జగన్‌ఫోటోతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ చేసిందని ఆత్మకూరు నియోజకవర్గంలోని 5మండలాల్లోని 13గ్రామాల్లో 5,486 పట్టాలను అందించామన్నారు. వాటిస్థానంలో నేడు ప్రభుత్వ రాజముద్ర, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నూతన పాస్‌పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతినెల 1నుంచి7వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ప్రతినెల 9వ తేదీ ఒక గ్రామంలో ముఖ్యమంత్రి స్వయంగా హాజరై పట్టాదారుపాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తారని ఆనం తెలిపారు. పట్టాదారుపాస్‌పుస్తకాల్లో ఎలాంటి చిన్న తప్పు ఉన్నా వెంటనే సరిదిద్దుతామన్నారు. రైతుకు అన్నంపెట్టే భూమికి రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

## బిసిల రక్షణ చట్టం బిసివర్గానికి గొప్ప వరం

**విజయవాడ, జనవరి 3, ప్రభాతవార్త :** ఆర్ కృష్ణయ్య 40 సంవత్సరాల ఉద్యమ ఫలితం బీసీల రక్షణ చట్టం ముసాయిదా రూపకల్పనకు శ్రీకారం చుడుతున్న కూటమి ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు 30 కి పైగా బీసీ కుల సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా ఎన్.మారేష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలుగా అవమానాలకు, దోపిడికి గురవుతున్న బీసీల ఆత్మగౌరవానికి రక్షణ కవచం లాంటి "బీసీల రక్షణ చట్టం చేయబోతున్న సిఎం చంద్రబాబు బీసీల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ చట్టం ద్వారా దక్కుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలోనే బీసీ రక్షణ చట్టం బిల్లు చట్టం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కుల సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వంకు, అధినేతలకు నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ల బాబు, ఆకునూరు సుబ్బారావు, తోకల రవి, దేరంగుల నాని, శ్రీనివాసరావు, అనిల్ మఖాన్ సుబ్బారావు, తిరుపతిరావు, నరసింహారావు, చలపతిరావు పాల్గొన్నారు.

## ఆవకాయ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు :కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

### - సమన్వయ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సౌకర్యాల కల్పన

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా, సంస్కృతి, సాహిత్య అమరావతి ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు.

కలెక్టర్ లక్ష్మీ శ శుక్రవారం కలెక్టరేట్ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో ఆవకాయ్ ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి రెవెన్యూ, వీఎంసీ, పోలీస్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. పున్నమిఘాట్, భవానీ ద్వీపంలో జరిగే కార్యక్రమాలు, సందర్శకుల ఉచిత రిజిస్ట్రేషన్, సీటింగ్ అరేంజ్‌మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8వ తేదీ సాయంత్రం ఉత్సవాల ప్రారంభోత్స ఊరేగింపు మొదలు 10వ తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించి.. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. గౌరవ ముఖ్యమంత్రితో పాటు ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైనా సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఒకేవేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలు ఇవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య ప్రణాళిక, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటుకు వీఎంసీ దృష్టిసారించాలన్నారు. సందర్శకుల భద్రత, బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్‌పై పోలీసు శాఖ దృష్టిపెట్టాలన్నారు. సూచికల బోర్డులను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శ సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ రూపకల్పనకు సిద్ధమవుతున్న ఆర్థిక శాఖ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆర్థిక సంవత్సరం.2026-27క రాష్ట్ర బడ్జెట్ రూప కల్పనపై కసరత్తు మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి నెలాఖరు లోగా తమ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సూచించింది. దీంతో పాటు 2025-26 అంచనాల సవరణ ప్రతిపాదనలు కూడా ఇవ్వాలని, అదే సమయంలో ఏ ప్రభుత్వ హెడ్ కింద ఎంత మొత్తం ఆదా అయ్యిందో ముందే గుర్తించాలని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి దాకా వివిధ ఖాతాల కింద ఎంత ఖర్చు చేశారు?మిగిలిన మూడు నెలల్లో ఎంత ఖర్చు చేసే అవకాశముందో స్పష్టమైన అంచనాలతో సవరణలు ప్రతిపాదించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఉత్తర్వులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. ఇళ్ళ నిర్మాణం, రహదారులు, ఇతర రవాణా సౌకర్యాల అభివృద్ధి,రక్షిత నీటి కల్పన,విద్య,వైద్యం తదితర అంశాల్లో ప్రమాణాల పెరుగుదల,పారిశ్రామికీకరణ విస్తృత్తిని దృష్టిలో ఉంచుకొని మూలధన బడ్జెట్ ప్రణాళిక రూపొందించాలి.

## ఆంధ్రప్రదేశ్ జిల్లా , నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం

**విజయవాడ.జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జిల్లా ,నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం నాడు ఒక లిస్ట్ రిలీజ్ చేశారు. జిల్లాలు, ముఖ్య పట్టణాలకు కలిపి 41 మంది అధ్యక్షుల పేర్లను ఏఐసీసీ ప్రకటించింది. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటనలో స్పష్టం చేశారు కేసీ వేణుగోపాల్. ప్రతి జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన ఏఐసీసీ పర్యవేక్షకులు.. అనేక సమీక్షలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, ముఖ్య వ్యక్తులతో చర్చలు జరిపి సమగ్ర నివేదికను సమర్పించారని.. ఆ నివేదికల ఆధారంగా కొత్త అధ్యక్షులను నియమిచండం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు సతక బుల్లిబాబు అనకాపల్లి బొడ్డు శ్రీనివాస్. అనంతపురం వై. మాధుసూదన్ రెడ్డి,. అనంతపురం సిటీ షేక్ ఇమామ్ వలి. అన్నమయ్య (రాజంపేట్) గాజుల భాస్కర్ బాపట్ల అమాంచి కృష్ణ మోహన్,. చిత్తూరు దెయ్యాల రమేష్ బాబు. చిత్తూరు సిటీ జి. టికరామ్. డాక్టర్ అంబేద్కర్ కొనసీమ కోతూరి శ్రీనివాస్. తూర్పుగోదావరి (రాజమహేంద్రవరం) బోడ లక్ష్మీ మ్మ వెంకట ప్రసన్న.. ఏలూరు రాజనాల రమ్మోహన్ రావు. ఏలూరు సిటీ పి. బాల వెంకట ఉన్నారు.

# బళ్లారి జిల్లా ఎస్పీ సస్పెన్షన్‌పై వివాదం

## విధుల్లో చేరిన 7 గంటల్లోనే ఎలా సస్పెండ్ చేస్తారని బిజెపి నేతల ఆగ్రహం



బాధిత కుటుంబానికి కర్ణాటక మంత్రి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 3, (ప్రభాతవార్త బ్యూరో)** కర్ణాటక రాష్ట్రం లోని బళ్లారి జిల్లా కేంద్రమైన బళ్లారి నగరంలో అధిపత్య పోరులో భాగంగా బిజెపి, కాంగ్రెస్ వర్గాల మధ్య బ్యానర్ల ఏర్పాటు విషయంలో మొదలైన గొడవ కాల్పులు వరకు దారి తీసిన విషయం తెలిసిందే. బ్యానర్ తొలగించారని కారణంతో రెండు వర్గాలు రాళ్లు, కర్రలు, బీరు బాటిల్స్ తో దాడులు , ప్రతి దాడులు చేసుకోవడంతోపాటు కాల్పులు కూడా చేసుకున్నారు. ఈ సంఘటనలో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి చనిపోవడం, రెండు వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు, అధికారులు గాయపడ్డారు. ఈ సంఘటనపై కర్ణాటక ప్రభుత్వం సీరియస్ అయి బళ్లారి ఎస్పీ పవన్ నెజ్జర్ ను సస్పెండ్ చేసింది.. అయితే ఎస్పీ సస్పెన్షన్ను కూడా అక్కడ ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తప్పుపడుతోంది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పవన్ కనీసం ఒకరోజు కూడా గడవలేదని, ఈ పరిస్థితుల్లో ఎస్పీని ఎలా సస్పెండ్ చేస్తారని, కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించిన బళ్లారి డీఎస్పీ నందన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని బిజెపి పట్టుబడుతోంది.. ఇదిలా ఉండగా బళ్లారి నగరంలో బ్యానర్ల ఏర్పాటు సందర్భంగా జరిగిన గొడవలపై కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మందితో సత్యశోధన కమిటీని నియమించింది. ఆ కమిటీ సభ్యులు శనివారం బళ్లారిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు . ఇందులో భాగంగా కర్ణాటక మంత్రి జహీర్ అహ్మద్, ఎమ్మెల్యేలు భరత్ రెడ్డి, నాగేంద్ర తదితరులు వచ్చి బాధిత కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే సమయంలో శనివారం (జనవరి 3) బళ్లారి నగరంలో ఏర్పాటు చేయాల్సిన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ను గొడవల కారణంగా కాంగ్రెస్ జిల్లా నేతలు వాయిదా వేశారు. అదే సమయంలో బళ్లారి నగరం ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన బ్యానర్ను కూడా బళ్లారి కార్పొరేషన్ అధికారులు శనివారం తొలగించారు. బళ్లారి నగరంలోని ప్రధాన వీధుల్లోనూ, నేతల ఇళ్ల వద్ద పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది. నివురు కప్పిన నిప్పులా బళ్లారి నగరం ఉంది.. శనివారం రోజు అధికార కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష బిజెపి నేతలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించారు.. మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా బళ్లారి ఎమ్మెల్యే భరత్ రెడ్డి , మరి కొంతమంది పై పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.. బ్యానర్ అల్లర్లకు ఎస్పీ నీ ఎలా సస్పెండ్ చేస్తారు అన్న మాజీ మంత్రి శ్రీరాములు ....... బళ్లారి నగరంలో జరిగిన బ్యానర్ అల్లర్లకు సంబంధించి జిల్లా కొత్త ఎస్పీ పవన్ నేజూర్‌ను సస్పెండ్ చేయడం తప్పుఅని మాజీ మంత్రి శ్రీరాములు అన్నారు,

## విజయవాడ బుక్స్ ఫెస్టివల్ 2026లో పౌర గ్రంథాలయ శాఖ బుక్ స్టాల్ ప్రారంభోత్సవం..

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతిధి:** విజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియం నిర్వహిస్తున్న 36 వ బుక్స్ ఫెస్టివల్‌లో ఆంధ్ర ప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ చే బుక్ స్టాల్ ను ఏర్పాటు చేసారు. శనివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల. కోటేశ్వరరావు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏ. కృష్ణమోహన్ గారితో కలసి ప్రారంభించారు.ఈ బుక్ స్టాల్ నందు రేర్ బుక్స్,తాళపత్ర గ్రంథాలు, విలువ గల పుస్తకములు,ఇతర అమూల్యమైన గ్రంథాలను ప్రదర్శనకు ఉంచారు. నన్నయ కాలం నాటి తాళ పత్ర గ్రంథములుచేతితో వ్రాసే ఘటం,, 13,, 14 శతాబ్దాల రాగి శాసనాలు,,పురాతన బైబిల్,, అమూల్యమైన గ్రంథాలు ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర సమరయోధుల/ గ్రంథాలయ ఉద్యమకారుల /సాహితీ మూర్తుల చిత్రపటాలను బుక్ స్టాల్ నందు ప్రదర్శనకు ఉంచారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ అధికారులు,,కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి. రవికుమార్ ,గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శితి వి. సుబ్బ రత్నమ్మ, ఇతర జిల్లాల గ్రంథా లయ సంస్థ కార్యదర్శి లు,,గ్రంథాల యాల సిబ్బంది,, శిక్షణా ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు గన్నవరం విమానాశ్రయంలో సబ్‌స్టేషన్ ప్రారంభం

**గన్నవరం, జనవరి 3, ప్రభాతవార్త :** గన్నవరం గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగించేందుకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.30.65 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మించిన 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఈఉపకేంద్రం వల్ల నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంతోపాటు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటంతోపాటు, విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తొలగిపోనున్నాయి. తద్వారా 3.5లక్షల మంది ప్రజలకు విద్యుత్ సరఫరా ఇబ్బందుల నుండి విముక్తి లభిస్తుంది. ఈనెల 5వతేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఈవిద్యుత్ కేంద్రం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకేంద్రంలో రెండు 50 యంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయటంతోపాటు, అధునిక నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేసారు. గన్నవరం విమానాశ్రయంతోపాటు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గన్నవరం పరిసర ప్రాంతాలు, పెరుగుతున్న పారిశ్రామిక, గృహ, వ్యవసాయ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈకేంద్రం ఏర్పాటు చేసారు. ఈకేంద్రం ఏర్పాటు చేయటం ద్వారా గన్నవరం విమానాశ్రయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం కలిగింది. ఈకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొంటారని అధికారులు తెలిపారు.

## మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

### - మంత్రి పయ్యావుల కేశవ్



పరికరాల నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త** మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూ న్యునిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు) రైతులకు ఎంతో ఉపయోగకరమని దీనిని కచ్చితంగా పూర్తిచేసి తీరుతామని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంవద్ద మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన నెటాఫిం స్టాక్ గోడౌన్‌ను పరిశీలించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాలకు బిందు సేద్యం ద్వారా 50వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా 890.60 కోట్ల రూపాయల వ్యయంతో 2014-19 మధ్య రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులను గత ప్రభుత్వం నిలిపివేయగా ఆ పనులను పునః ప్రారంభించే క్రమంలో ఆయన పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ ఎన్ని ఎకరాల్లో స్టాక్ గోడౌన్ ఉంది, ఏ రకమైన మెటీరియల్ ఇక్కడ నిల్వ చేశారు, వాటి మన్నిక తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏడున్నర ఎకరాల్లో స్టాక్ గోడౌన్ ఉందని, మెటీరియల్ గురించి, ఇతర వివరాలను మ్యాప్ ద్వారా అధికారులు మంత్రికు వివరించారు. పీవీసీ పైపులు, ఇతర మెటీరియల్‌కు సంబంధించి టెస్టింగ్‌కు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మధ్యలోనే ఆపివేయడం చాలా దుర్మార్గమైన చర్యన్నారు. 2014-19 కాలంలో తమ ప్రభుత్వం మోదలు పెట్టిన ఈ ప్రాజెక్టును అమలు చేసి ఉంటే లక్షలాది మంది రైతులు బాగు పడేవారన్నారు. ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా జీవితకాలం బాగుండాలని, మెటీరియల్ నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు సూచించారు.

# స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం మేకిన్ ఇండియాకి మద్దతిద్దాం

### - ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించి మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామీణ భారతాన్ని నిర్మిద్దాం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.స్థానిక పంటకాలువ రోడ్డులోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర స్థాయి ఖాదీ మహోత్సవ్ 2025- 2026 లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శనివారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఏర్పాటు చేసిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి అనేకమంది హస్తకళాకారులు మరియు పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి విజయవాడకు తదలి వచ్చారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ఖిమేక్ ఇన్ ఇండియాఖి మరియు ఖిస్వదేశీ వస్తువుల వినియోగంఖి అనే లక్ష్యాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఎంతోమంది యువతీ యువకులు సబ్సిడీ లోన్లు పొంది, స్వయం ఉపాధి సాధిస్తూ సొంత కాళ్లపై నిలబడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే ప్రధాని మోదీ ఆశయానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రలక్ష్యానికి లోకల్ బ్రాండ్‌లను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విజయవాడ నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఇక్కడి స్టాళ్లను మరియు హస్తకళాకారులను ప్రోత్సహించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. భావితరాలకు మన వారసత్వంగా ఖాదీ వస్తువులను అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ప్రోత్సహించడం వల్ల తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభించి వారి జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందేలా ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (రీజు।ది), భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.

# ఆగస్టు వరకు ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపు

**విజయవాడ.జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల మెడికల్ రీయింర్స్‌మెంట్ బిల్లులను ఆగస్టు-2025 వరకు క్లియర్ చేసినట్లు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈఓ దినేష్ కుమార్ తెలిపారు. ఉద్యోగుల వైద్య బిల్లులు,హెల్త్ కార్డులు,నెట్‌వర్కింగ్ ఆస్పత్రుల్లో చికిత్సలపై ఉద్యోగ సంఘాల నేతలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...'అన్ని క్లెయింలను వీలైనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫైనల్లో
# అమీరా ఉత్కంఠ గెలుపు

**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫైనల్‌లో అమీరా అర్షద్ ఉత్కంఠభరితంగా గెలవగా, పురుషుల ట్రాప్‌లో జుహైర్ ఖాన్ స్వర్ణం సాధించాడు. మధ్యప్రదేశ్ షూటింగ్ అకాడమీలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల ఫైనల్‌లో అమీరా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె రైల్వేస్‌కు చెందిన రాజశ్రీ అనిల్‌కుమార్ సాంచెటిని 0.1 పాయింట్ల తేడాతో ఓడించి 251.9 స్కోరుతో ముగించింది. సంచేటి 251.8తో రజతం, ప్రాంజు శ్రీ సోమాని 230.5తో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. తర్వాత న్యూఢిల్లీలోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన పురుషుల ట్రాప్‌లో జుహైర్ ఖాన్ 43 హిట్‌లతో స్వర్ణం సాధించాడు. షాట్‌గన్ రేంజ్‌లో జూనియర్ పురుషుల ట్రాప్ కాంస్య పతక విజేత జుహైర్ పురుషుల ట్రాప్ ఫైనల్‌లో 43 హిట్‌లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక శపత్ భరద్వాజ్ 40 హిట్‌లతో రజతం, ఒలింపియన్ కైనన్ చెనాయ్ 33 హిట్‌లతో కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో అహ్వార్ రిజ్వి, మొహమ్మద్ అసద్ సుల్తాన్ (118), రయాన్ రిజ్వి (107) సంయుక్తంగా 345 పాయింట్లతో స్వర్ణం గెలుచుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ జూనియర్ మహిళల ఫైనల్లో తిలోత్తమ సేన్ ఫైనల్లో 253.1 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. సమీక్ష సుభాష్ పాటిల్ 250.0 స్కోరుతో రజతం, రమిత 230.0 స్కోరుతో కాంస్యాన్ని సాధించింది. యూత్ ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో తిలోత్తమ 251.6 పాయింట్లతో తన రెండో స్వర్ణాన్ని సాధించింది.



## టాటా స్టీల్ చెస్‌లో గుకేష్ ఔట్
### అతని స్థానంలో నిహాల్



**న్యూఢిల్లీ:** కోల్‌కతాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 2026 టాటా స్టీల్ రాపిడ్ మరియు బ్లిట్జ్ టోర్నమెంట్ నుండి ప్రస్తుత ప్రపంచ చెస్ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్ వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల, గుకేష్ ఈ సంవత్సరం టాటా స్టీల్ చెస్ ఇండియాలో పాల్గొవడం లేదు. దీంతో ఈ టోర్నమెంట్‌లో గుకేష్ స్థానంలో కోల్‌కతాలో జరిగిన రాపిడ్ ఈవెంట్ మాజీ విజేత నిహాల్ సరిన్ బరిలోకి దిగనున్నారు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రపంచ ఛాంపియన్ అయిన ఈ ప్రతిష్టాత్మక ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ ఈవెంట్‌లో జనవరి 7 నుండి 11 తేదీ వరకు కోల్‌కతాలో జరిగే ఈ ప్రతిష్టాత్మక ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ ఈవెంట్‌లో విశ్వనాథన్ ఆనంద్‌తో తలపడాల్సి ఉంది. ప్రమోషనల్ ప్రచారాలలో గుకేష్ విస్తృతంగా పాల్గొన్నాడు. అంతేకాకుండా డిసెంబర్ 18న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ టోర్నీలో పాల్గొనేవారి జాబితాలో గుకేష్ పేరు ఉంది. అయితే ఈ సంవత్సరం మొదటి టాప్ ఈవెంట్ అయిన టాటా స్టీల్ రాపిడ్, బ్లిట్జ్ టోర్నీ ఏడవ ఎడిషన్‌లో ఆడటం లేదని తాజాగా వెల్లడైంది. గుకేష్ స్థానంలో నిహాల్ సరిన్ ఎంపికయ్యాడు. కాగా ఈ ఏడాది ప్రధాన ఆకర్షణగా ప్రముఖ సీనియర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాడు. ఈ నేపధ్యంలో గుకేష్ టోర్నీ నుండి వైదొలగడానికి అధికారికంగా ఎటువంటి కారణం పేర్కొనబడనప్పటికీ, డిసెంబర్ 30న దోహాలో ముగిసిన వరల్డ్ రాపిడ్, బ్లిట్జ్‌లో టోర్నీలో ఆనంద్ చేతిలో గుకేష్ ఓటమిపాలయ్యాడు. ఈ సంవత్సరం మొట్టమొదటి ఎలైట్ క్లాసికల్ టోర్నమెంట్ టాటా స్టీల్ మాస్టర్స్‌లో ఆనంద్ పాల్గొంటుండటంతో దీని నుండి గుకేష్ వైదొలగినట్లు తెలుస్తోంది.





# పాక్‌తో భారత్ ఢీ
### మళ్లీ హై ఓల్టేజ్ మ్యాచ్‌లు
### ఉత్కంఠగా మూడు టోర్నీలు

**న్యూఢిల్లీ:** భారత్,పాక్ మ్యాచ్‌అనగానే మైదానంలో ఇరు దేశాల మధ్య జరిగే యుద్ధంలా భావిస్తారు. ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పాక్ పోరుకు మరింత క్రేజ్ పెరిగింది. ఇరు దేశాలే కాకుండా యావత్ క్రికెట్ ప్రపంచం ఈ దాయాదుల పోరుపై ఆసక్తికనబరుస్తోంది. కొత్త ఏడాదిలోనూ పాకిస్థాన్‌తో భారత్ ఢీ కొట్టనుంది. ఈ దాయాది దేశాల మధ్య మూడు టోర్నమెంట్లలో హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అండర్ 19 ప్రపంచ కప్‌తో పాటు, పురుషుల, మహిళల టీ20 ప్రపంచ కప్‌లు దాయాదీ మ్యాచ్‌లకు వేదికగా నిలవనున్నాయి. గతేడాది భారత్, పాకిస్థాన్ జట్లు పలుమార్లు తలపడ్డాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఒక సారి తలపడగా, ఆసియా కప్‌లో మూడు సార్లు ఢీకొన్నాయి. మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఒకసారి ఆడగా, అండర్ 19 ఆసియాకప్‌లో రెండు సార్లు తలపడ్డాయి. అండర్ 19 ఆసియా కప్ ఫైనల్ మినహా ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్‌నే విజయం వరించింది. ఇక 2026లో ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే అండర్ 19 ఐసీసీ పురుషుల ప్రపంచ కప్‌లోనూ భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి.అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఇరు జట్లు లీగ్‌దశలో తలపడటం లేదు. తొలిసారి భారత్, పాకిస్థాన్ జట్లు వేర్వేరు గ్రూపుల్లో ఉన్నాయి. భారత్ గ్రూప్ బీలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, యూఎస్‌ఏతో ఉండగా, పాకిస్థాన్ గ్రూప్ సీలో ఇంగ్లండ్,స్కాట్లాండ్, జింబాబ్వేలు ఉన్నాయి. వేర్వేరు గ్రూప్‌లో ఉన్నందున లీగ్ స్టేజితో పాటు సూపర్6లో తలపడే ఛాన్స్ లేదు. కానీ ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన కనబర్చితే సెమీఫైనల్ లేదా ఫైనల్లో తలపడే ఛాన్స్ ఉంది.అలాగే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంక, కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15 భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తటస్థ వేదికగా మ్యాచ్‌లు ఆడాలనే ముందస్తు ఒప్పందంలో భాగంగా ఈ మ్యాచ్ శ్రీలంకలో జరగనుంది. ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన చేస్తే సెమీఫైనల్, ఫైనల్లో మరోసారి తలపడనున్నాయి. ఇక మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మాత్రం భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఇంగ్లండ్ వేదికగా జరిగే ఈ టోర్నీ భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జూన్ 14న జరగనుంది. మెరుగైన ప్రదర్శన కనబర్చితే సెమీఫైనల్ లేదా ఫైనల్లో మరోసారి తలపడవచ్చు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదన్న సంగతి తెలిసిందే. కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే భారత్, పాకిస్థాన్ జట్లు తలపడుతున్నాయి.

## యూత్ కంటెండర్ టోర్నీలో
## దివ్యాంశి, సిండ్రెలా
# శుభారంభం

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటీటీ యూత్ కంటెండర్ టోర్నీలో భారత యువ ప్లేయర్లు దివ్యాంశి భౌమిక్, సిండ్రెలా దాస్ శుభారంభం చేశారు. ఈ టోర్నీలో బాలికల అండర్ 17 సింగిల్స్ లీగ్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ దివ్యాంశి 11-4, 11-1, 11-2తో నిజా కామత్‌పై అలవోక విజయం సాధించింది. గత ఏడాది ఇదే టోర్నీలో అండర్15 తో పాటు, అండర్17 టైటిళ్లు దక్కించుకున్న దివ్యాంశి ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచింది. ఇందులో భాగంగా ఈ టోర్నమెంట్‌లో వరుసగా మూడు గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసింది.మరో సింగిల్స్‌లో సిండ్రెలా 11-6, 11-6, 11-2తో తానియా కర్మాకర్‌పై ఘనవిజయంసాధించింది. జపాన్ టీటీ ప్లేయర్ మికు మత్సుషిమా 11-6, 11-3, 11-8తో అన్వి గుప్తాపై గెలిచి నాకౌట్‌లోకి ప్రవేశించింది. ఇక బాలుర అండర్17 విభాగంలో టాప్‌సీడ్ రిత్విక్ గుప్తా 11-9, 11-5, 11-5తో ధృవా మల్లిఖార్జున్‌పై గెలిచాడు. లోకల్ ప్యాడ్లర్ వేద్ పంచల్ వరుసగా రెండు గేముల్లో గెలిచి గ్రూపులో అగ్రస్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో బాలుర అండర్ 13 విభాగంలో శౌర్య గోయల్ 10-12, 11-9, 13-11, 7-11, 11-6తో సుచేత్ ధర్నెవార్‌పై గెలిచి ముందంజ వేశాడు.





ఆట



# ఉమెన్స్ హాకీ లీగ్‌లో రాంచీ రాయల్స్ విక్టరీ


**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఇండియా లీగ్ 2025-26లో రాంచీ రాయల్స్ 2-0 తేడాతో సూర్మా హాకీ క్లబ్‌ను ఓడించింది. రుతుజా దాదాసో పిసల్ (30వ నిముషం), సాక్షిరాణా (54) రెండు గోల్స్ చేశారు. రాంచీ రాయల్స్ ప్రారంభంలో ఆధిక్యంలో ఉన్నా, సూర్మా దాడిని ప్రదర్శించి మొదటి 15 నిమిషాల్లోనే 10 సర్కిల్ చొచ్చుకుపోయింది. 12వ నిమిషంలో సూర్మా మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. కానీ పెన్నీ స్క్విబ్ కొట్టిన షాట్‌ను మొదటి రషర్ ఆపాడు. 18వ నిమిషంలో, రుతుజా దాదాసో పిసల్ తీసిన షాట్‌ను సవిత సేవ్ చేసింది, హన్నా కాటర్ రీబౌండ్‌లో బంతిని నియంత్రించలేకపోయింది మరియు ఆ అవకాశాన్ని రాయల్స్ వృధా చేసుకుంది. 25వ నిమిషంలో, రాంచీ రాయల్స్‌కు చెందిన ఇషిక సర్కిల్ లోపల ఫౌల్ చేసి, సూర్మా హాకీ క్లబ్‌కు పెనాల్టీ స్ట్రోక్ ఇచ్చింది, అయితే, మాధురి కిండో చేసిన అద్భుతమైన సేవ్ కారణంగా స్క్విబ్ తిరస్కరించబడింది. మరుసటి నిమిషంలో, సూర్మా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, వారు ఒత్తిడిని పెంచుతూనే ఉన్నారు, కానీ స్క్విబ్ స్ట్రైక్‌ను మళ్ళీ మొదటి రషర్ ఆపాడు. ఇది కూడా చదవండి 202526 పురుషుల హాకీ ఇండియా లీగ్ గురించి మీరు తెలుసుకోవలసినవన్నీ మొదటి అర్ధభాగం ముగియడానికి కొన్ని సెకన్లు మిగిలి ఉండగా, రాంచీ రాయల్స్ జట్టు తొలి గోల్ సాధించింది. అగోస్టినా అలోన్సో మిడ్‌ఫీల్డ్ నుండి సర్కిల్‌లోకి శక్తివంతమైన పాస్‌ను అందించాడు, రుతుజా దాదాసో పిసల్ బంతిని పరిపూర్ణంగా పట్టుకుని, నెట్‌లోకి మళ్లించి గోల్ చేయడంలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. మూడవ క్వార్టర్ ప్రారంభ నిమిషాల్లో, సూర్మాకు చెందిన ఒలివియా షానన్ అద్భుతమైన వ్యక్తిగత ప్రయత్నం చేసింది, ప్రమాదకరమైన స్థితిలో ఆమె బ్యాక్ హ్యాండ్ షాట్ కొట్టి బంతిని గెలుచుకుంది, దీనిని రాంచీ రాయల్స్‌కు చెందిన బిచు దేవి ఖరీబమ్ తిరస్కరించింది. 34వ నిమిషంలో, మరియా ఓర్టిజ్ ఆటపట్టించే విధంగా రాయల్స్‌కు ఆధిక్యాన్ని పెంచింది, ఆమె తన మార్కర్‌ను అధిగమించి గోల్ వైపు తక్కువ దూరం నుండి షాట్ వేయడంలో బాగా రాణించింది, కానీ బంతి పోస్ట్‌ను తాకింది. ఆట ముగియడానికి కేవలం రెండు సెకన్లు మిగిలి ఉండగా, రాంచీ రాయల్స్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, కానీ బంతిని సమర్థవంతంగా ట్రాప్ చేయకపోవడంతో అవకాశం చేజారిపోయింది. 54వ నిమిషంలో, రాంచీ రాయల్స్ మరో అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో తమ ఆధిక్యాన్ని పెంచుకుంది. రాయల్స్ తమ ఆధిక్యంలో కొనసాగుతుండగా, సాక్షిరాణా (54ఖ) గోల్‌పోస్ట్ యొక్క కుడి ఎగువ మూలలోకి గట్టి కోణం నుండి శక్తివంతమైన స్ట్రైక్‌ను విడుదల చేసింది. మ్యాచ్ చివరి నిమిషంలో సూర్మా హాకీ క్లబ్ కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, స్క్విబ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను బిచు దేవి ఖరీబమ్ తిరస్కరించడంతో ఆమె ఆట క్లీన్ షీట్‌తో ముగిసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, 7Pratipadu, Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534101. Telefax: 08818-220791, 225046, RNI No. ARTEL 2004/13724 Editor: "Damerla Saibaba responsible for selection of new under the PRB Act. Read: No H/SD/337/12-14. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# కాటన్ పార్క్.....

## తుప్పు పట్టిన వ్యాయమ టూల్స్... నిరుత్సాహంతో వృద్ధులు పిల్లలు గాలికి వదిలేసిన మునిసిపాలిటీ





ప్రభాత వార్త నరసాపురం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ గా ముదునూరి ప్రసాదరాజు కాటన్ పార్కు సాధించారు. అది మున్సిపల్ ప్రజలకు వేల మందికి ఉపయోగపడుతోంది. కోట్లాది రూపాయలు ఖర్చుతో ఏర్పాటు చేసిన పార్కును ఈ రెండేళ్లలోనూ మున్సిపాలిటీ గాలికి వదిలేసింది. ఒక రకంగా నరసాపురంలో మునిసిపల్ పాలన అంటూ ఏదీ లేనేలేదు. పట్టణం ఎంతటి దయనీయ పరిస్థితుల్లో ఉందో తెలియని వారు లేనే లేరు. వీధుల నిండా చెత్త పశువులు డ్రైనేజీల దుస్థితి నానాటికి పెరిగిపోతున్నాయి. ఊరికివున్న ఒకే ఒక పార్కు కాటన్ పార్క్. అందులో ఉన్న వ్యాయామ సామాగ్రి మొత్తం శిధిలమైపోయింది. తుప్పు పట్టి రంగు మారి ఏ కీలుకా కీలు ఊడి ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ మారినందున ఇకనైనా వీటిని మరమ్మత్తు చేయించాలని రంగులు వేయించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో జనసేన తెలుగుదేశం వేరువేరుగా ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇలాంటి ప్రజా అవసరాల దుస్థితిని కూడా వారు గమనించటం ఎంతైనా అవసరం.

# ఎస్ ఆర్ కె ఆర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు!

## ప్రముఖ గాయని స్మిత భీమవరం బీట్ సాంగ్ ఆవిష్కరణ!





భీమవరం జనవరి 3 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదగా భోగిమంటతొ ఘనంగా ప్రారంభించారు. సాంప్రదాయ సిద్ధంగా విద్యార్థినీ విద్యార్థులు భోగిమంట చుట్టూ కోలాటం చేస్తూ మధురమైన పాటలతో మైమరిపించారు. నేపథ్య గాయని స్మిత డైరెక్టర్ విజయ బిన్నీ మాస్టర్ విద్యార్థులతో కలిసి నృత్యాలు చేస్తూ కోలాటం చేశారు. అందరినీ అలరించారు. డుడు బసవన్నల నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడి నాగరాణి చేతుల మీదగా భీమవరం బీట్ సాంగ్ ను లాంచ్ చేశారు. పాట ఆధ్యాంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. పాటలో అభినయం చేసిన రఘురామకృష్ణమరాజు! స్మిత భీమవరం బీట్ సాంగ్ లో డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు కూడా కొద్ది సెకండ్లు పాటు తనదైన శైలిలో సాంగులు అభినయం చేసి అందర్నీ ఆశ్చర్య చేశారు. సాంగ్ ఆవిష్కరణ తర్వాత స్మిత టీం నృత్యాలు చేస్తుండగా మధ్యలో కూడా రఘురామ కృష్ణంరాజు పాట కనుగునంగా అభినయం చేస్తూ అందర్నీ ఆశ్చర్య చకుతులను చేశారు. ఈ సందర్భంగా స్మిత మాట్లాడుతూ భీమవరం బీట్ సాంగ్ లో రఘురామకృష్ణం రాజువి కొన్ని సన్నివేశాలు ఉన్నాయని అవి మధ్యలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు తొలగించడం జరిగిందని నవ్వుతూ చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, ఎస్ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో తమ సాంగ్ను ఇక్కడ లాంచ్ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దిలీప్ చక్రవర్తి తదితరులు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సందర్భంగా స్మితాబృందం తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో ఆడుతూ పాడుతూ సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగేలా చేయడంలో ఆమె చూపిన ఉత్సాహానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరఫున డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు చేతుల మీదగా సినీ నేపధ్య గాయకురాలు స్మిత ను ఘనంగా సత్కరించారు.

# మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు దోహదం : కలెక్టర్ నాగరాణి

భీమవరం టౌన్, జనవరి 3 ప్రభాతవార్త మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం డిఎన్ఆర్ కళాశాల మైదానంలో రెండు రోజులపాటు జరగనున్న ప్రభుత్వ ఉద్యోగుల జిల్లాస్థాయి క్రీడలను కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఉద్యోగి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగ విధులను చురుగ్గా నిర్వహించడానికి కృషి చేయాలని అన్నారు. నేడు సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో టెక్నాలజీతో మనమంతా మేమేకమై సమయంతో నిమిత్తం లేకుండా ఎక్కడవున్న చరవాణితో విధులను నిర్వర్తించడం తప్పని పరిస్థితి అన్నారు. ఇంత ఒత్తిడిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఆటవిడుపు, శాఖల మధ్య మంచి స్నేహపూరిత వాతావరణం పెంపొందేలా మన జిల్లాలో మాత్రమే గోదావరి క్రీడ ఉత్సవాలను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగిస్తూ క్రీడలలో పాల్గొంటారని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు గోదావరి క్రీడా ఉత్సవాల పేరిట క్రీడలను తొలుత మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరిగిందని, వీటిలో ఉత్తమ ప్రతిభను కనపరచిన టీం లను బృందాలుగా చేర్చి నేడు జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. క్రీడలను ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్రికెట్ వాలీబాల్, టెన్ని కాయిట్ స్వయంగా ఆడి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓలు కే. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీచర్ల పి.హెచ్.సి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్



నరసాపురం రూరల్ ప్రభాతవార్త :నరసాపురం మండలంలోని ఎల్.బి.చర్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి చేపట్టిన మరమ్మతులు పూర్తయ్యిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా ఈరోజు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్.బి.చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14 గ్రామాల ప్రజలు ఈ కేంద్రం ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో ప్రజలు మరియు వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని బీహెచ్ఈఎల్ సంస్థ సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన బీహెచ్ఈఎల్ సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి చిన్న, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, జిల్లా డెల్టా కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ,బందెల రవీంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగాధర్, వలవల కుమార్, వట్టిప్రోలు సతీష్, కటకంశెట్టి సంజీవరావు, సర్పంచ్ గుబ్బల యమునా భానుమూర్తి, కంచర్ల ఫణి మరియు అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం



వీరవాసరం జనవరి 3 ప్రభాతవార్త : క్రీడల వల్ల యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యంతో పాటు ఉన్నతమైన విలువల పెరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ఉపశాసనసభాపతి కనుమూరి రఘురాం కృష్ణంరాజు కృష్ణంరాజు అన్నారు. శనివారం వీరవాసరంలో కొల్లా భాస్కరమ్మ, గుండా లక్ష్మీ రత్నావతి మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలను ప్రారంబించారు. రాష్ట్రంలోని 28 జిల్లా నుంచి మహిళా కబడ్డీ క్రీడాకారులు రావడం సంతోషదాయకమన్నారు. మరో ముఖ్యఅతిథి పీఏసీ చైర్మన్, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి 10 రోజులు ముందుగానే నియోజకవర్గంలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పది రోజులు పాటు జేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు, క్రికెట్ పోటీలు, 13వ తారీఖున ముగ్గుల పోటీలు జరగనున్నాయని ఈ పోటీల్లో యువత పాల్గొని తమ సామర్థ్యాన్ని ప్రజలకు తెలియజేయాలి అన్నారు. మరో అతిథి ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా పోటీలు వీరవాసరంలో నిర్వహించడం అందుకే ప్రజలందరూ యువత సహకరించి జయప్రదం చేయాలని కోరారు. మొదట రఘురాం కృష్ణంరాజు, రామాంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. మొదట పోటీలను పశ్చిమగోదావరి జిల్లా, తిరుపతి జిల్లా పశ్చిమగోదావరి జిల్లా విజయం సాధించింది. ఆట పూర్తయ్య వరకు రఘురాం కృష్ణంరాజు, శాసనసభ్యులు అంజిబాబు, పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు జడ్పిటిసి గుండా జయప్రకాశ్ నాయుడు ఆధ్వర్యంలో వీరవాసరం పంట కాలం నుంచి పాలిటెక్నిక్ కాలేజీ పక్కనున్న క్రీడ మైదానం వరకు 600 మంది పైగా క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ దుర్గాభవాని వీరవల్లి, వైస్ ఎంపీపీ అడ్డాల రాము, తెలుగుదేశం మండల అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్, ఆంధ్ర కబాడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీమతి కె.వి ప్రభావతి, జనరల్ సెక్రటరీ ఎలమంచిలి శ్రీకాంత్, ఆంధ్ర కబ్బాడి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ ప్లేయర్ ఎన్ అర్జున్ రావు, సుబ్బరాజు గారు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు. ఫ్లడ్ లైట్లు వెలుతురులో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.

# రైతు భూమికి రాజకీయ రంగు కాదు -రాజముద్రే హక్కు : కవిటంలో ఎమ్మెల్యే పితాని



పోదూరు,డిసెంబర్ 03,ప్రభాత వార్త: రైతు భూమి ఎవరి ప్రచార సాధనంకాదు, రైతు హక్కులపై రాజకీయం సరికాదని ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. కవిటం గ్రామంలో శనివారం సచివాలయం వద్ద 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతుల హక్కుల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది. ముందుగా ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్కులను అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల సొంత భూముల పత్రాలపై రాజకీయ ఫోటోలు ఉండకూడదన్న రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. భూమి రైతు హక్కు అని, అది ఏ రాజకీయ వ్యక్తి ఆస్తి కాదని అన్నారు. గత పాలకుల హయాంలో పట్టాదారు పాస్‌బుక్కులపైనే కాకుండా సరిహద్దు రాళ్లపై, కోడి గుడ్లపై కూడా ప్రజాధనంతో ఫోటోలు ముద్రించిన దుస్థితి ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ధనాన్ని వ్యక్తిగత ప్రచారానికి వినియోగించడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల భూ హక్కులకు చట్టబద్ధమైన భద్రత కల్పించడంతో పాటు పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. భూమి సమస్యల పరిష్కారానికి 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులలో విశ్వాసాన్ని పెంచడమే కాకుండా భూ పరిపాలనలో కొత్త మార్గదర్శకంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి. హెచ్ పూర్ణిమ, శివాలయం చైర్మన్ గుడిమెట్ల నరేంద్ర రెడ్డి, సోసైటి చైర్మన్ ఉడిగ శ్రీనివాసరావు, టీడీపి గ్రామ అధ్యక్షులు గుబ్బల అప్పన్న స్వామి, బిజెపి గ్రామ అధ్యక్షులు మేడపాటి సుబ్రహ్మణ్యం గంగాధర రెడ్డి,కూటమి నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, జనసేన మండల అధ్యక్షులు హరీష్, మరియు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపీడీఓ,ఆర్ ఐ కె. రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోధకులకు పోలీసుల ప్రత్యేక డ్రైవ్

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :వాహన చోదకులకు హెల్మెట్లు వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు ఏలూరు టైమ్స్ జంగారెడ్డిగూడెం జనవరి 3 ...జంగారెడ్డిగూడెం పట్టణంలో వాహన చోధకులు పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు వాహనాలు నడిపేటువంటి వాహన చోదకులు హెల్మెట్లు కలిగి ఉండాలని వాహనాలకు నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేకడ్రైవ్నుసీఐనిర్వహించారు వాహనదారులకు అవగాహనను



శనివారం నిర్వహించారువాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ ఉపయోగాలను వాహనాలకు నంబర్ ప్లేట్లను లేనటువంటి వారికి వాహనాలకు నంబర్ ప్లేట్లు వేయించి వారిచే హెల్మెట్లను కొనిపించి వారిచే ధరింప చేశారు ప్రతిరోజు కూడా డ్రైవులు ఉంటాయని కచ్చితంగా అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకపోతే కఠినంగా వ్యవహరించి జరమానాలను విధించాల్సి వస్తుందని అన్నారు

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం హుండీ

## ఆదాయం రూ.1,02,81,455 రూపాయలు



భీమవరం టౌన్, జనవరి 3 ప్రభాతవార్త :భీమవరం పట్టణంలోని ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్య దైవం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు శనివారం జరిగింది. అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న బంగారం 215 గ్రాములు 200 మిల్లీగ్రాములు, 360 గ్రాములు వెండీ మరియు పలు దేశముల విదేశీ కరెన్సి అన్నింటి లెక్కింపు జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ కమిషనర్ ఎ హరిసూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో జరిపిన ఈ లెక్కింపులో ఆలయ ప్రధానా ర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ,, భీమవరం దేవదాయ ధర్మదాయశాఖ తనిఖీదారు వి వెంకటేశ్వరరావు, శక్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ దండు కృష్ణం రాజు,భీమేశ్వర స్వామి దేవస్థానం ఈఓ తోట శ్రీనివాస్, చిక్కాల దేవస్థానం ఈఓ కడలి సాగర్ మరియు యూనియన్ బ్యాంకు సిబ్బంది పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వ హణాదికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియజేశారు. మొత్తం 105 రోజుల కాలానికి గాను హుండీ ద్వారా వచ్చిన కానుకలను లెక్కించగా వచ్చిన ఆదాయం అని కార్యనిర్వ హణాధికారి తెలియ జేశారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన తణుకు ఆర్యవైశ్యులు



తణుకు, జనవరి 3 (ప్రభాతవార్త) :వాసవి పుణ్యక్షేత్రమైన పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గా ప్రభుత్వం అధికారికంగా నామకరణం చేయడం అభినందనీయమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం తణుకులో కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులు గర్వంగా చెప్పుకునే విషయం వాసవి పెనుగొండ అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా తణుకు నుంచి ఎలాంటి కృతజ్ఞత సమావేశం ఏర్పాటు ప్రారంభించడం విశేషం అన్నారు. ధర్మానికి కట్టుబడి అహింసా మార్గంలో స్నేహపూర్వకంగా నడిచే ఆర్యవైశ్య వర్గం కావడం గర్వకారణం అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి రాబోయే ఏప్రిల్ నెల నుంచి ఆర్యవైశ్య మహిళ అనే పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు. ఆర్యవైశ్యులలో మహిళలకు ప్రాధాన్యత కల్పించే విధంగా వారిలో వ్యాపార దృక్పథాన్ని పెంచేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని వెల్లడించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో అమరావతిలో 6.50 ఎకరాల స్థలం కేటాయించి ట్రస్ట్ కోసం రిజిస్ట్రేషన్ చేయించి రాబోయే రోజుల్లో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కుల ధ్రువీకరణ పత్రాల్లో ఆర్యవైశ్య అని చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని త్వరలోనే విధానం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే రాధాకృష్ణను ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను దాళ్వా సాగుకు సిద్ధం చేయాలి - ఎం.వి.రమేష్,



పెనుమంట్ర-ప్రభాతవార్త :సార్వా మాసూళ్ళు దాదాపు పూర్తయ్యాయని, రైతాంగం అంతా దాళ్వా సాగుకు సంసిద్ధం చేయవలసిన బాధ్యత విస్తరణ అధికారులపై ఉన్నదని మార్టేరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎంవి రమేష్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నందు శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం ఏ డి ఆర్ డా.బి.సహదేవ రెడ్డి అధ్యక్షతన "శిక్షణ మరియు సందర్శన" నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.వి.రమేష్ మాట్లాడుతూ ఎం.టి.యు 1426, ఎన్.ఎల్.ఆర్ 3648 నూతన చిరుసంచి రకాలను ఈ దాళ్వా లో ఇవ్వడం జరిగిందని, వాటి యొక్క గుణగణాలను జాగ్రత్తగా పరిశీలించి, రైతుల అభిప్రాయాలను శాస్త్రవేత్తలకు తెలియజేయాలని అధికారులను కోరారు. ప్రస్తుత చలి వాతావరణం లో దాళ్వా వరిలో జింక్ లోపం ఆశించే అవకాశం ఉన్నదని కాబట్టి, ఎకరాకు ప్రతి మూడు పంటలకు ఒకసారి 20 కిలోల ముడి జింక్ వేసేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. నారుమడిలో జింక్ లోపము, కాండం తొలిచే పురుగు ఆశించాయని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా బాక్టీరియా ఆకు ఎండు తెగులు యాజమాన్యంపై అధికారులకు అవగాహన కలిపించాలని శాస్త్రవేత్తలను కోరారు. డా.ఎం.గిరిజా రాణి, వరి ప్రధాన శాస్త్రవేత్త గత సార్వాలో ఎం.టి.యు 1443, ఆర్.జి.ఎల్ 7034, ఆర్.జి.ఎల్ 7039 వంటి రకాలు చిరుసంచులు ఇచ్చామని వాటి దిగుబడి వివరాలు మరియు ఇతర గుణగణాలు శాస్త్రవేత్తలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా.ఎం.వి.కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గ్రామదర్శిని : ఎమ్మెల్యే ఆరిమిల్లి



.అత్తిలి- జనవరి 3( ప్రభాత వార్త ): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామదర్శిని ఒక వేదికగా నిలుస్తుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.. అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ అనంతరం గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం నిర్వహించబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు గ్రామదర్శిని వినియోగం అవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 6.15 కోట్లు విలువైన సంక్షేమ పథకాలతో పాటు రూ. 50 లక్షల అభివృద్ధి పనులు అమలు చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి సురక్షిత తగనీరు అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే మూడు ఏళ్లలో తిరుపతిపురం గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి సుపరిపాలన, సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి సచివాలయంలో వాట్సఅప్ నంబరు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్, అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యరావు, మండల టీడీపీ అధ్యక్షుడు పోలిశెట్టి చందు, ఆల్తి సత్యనారాయణ,బొబ్బా చంటి, పంపను గోపాలరావు, గుడిమెట్ల మల్లేశ్వరరావుకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కాలేజీలో లోపించిన నీటి పరిశుభ్రత

## హాస్టల్ విద్యార్థులకు స్కిన్ ఎలర్జీ -విద్యార్థి సంఘాలకు ఫిర్యాదు



తణుకు, జనవరి 3 (ప్రభాత వార్త ) : తణుకు పాలిటెక్నిక్ కళాశాలలో నీటి పరిశుభ్రత లోపించి విద్యార్థులకు స్కిన్ ఎలర్జీలు రావడానికి కారణం అయిందని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నల్లమిల్లి వంశీ అన్నారు. వివరాల్లోకెళితే తణుకు పాలిటెక్నిక్ కాలేజీలో హాస్టల్ విద్యార్థులు త్రాగే నీరు శుభ్రత లేకపోవడంతో తమకు చర్మ వ్యాధులు సోకుతున్నాయని హాస్టల్ విద్యార్థులు విద్యార్థి సంఘాలకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంశీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ వారు తినే ఆహారంలో సైతం పురుగులు వస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సిబ్బంది ఆహార నాణ్యతపై శ్రద్ధ తీసుకోలేదని ఈ కారణంగానే స్కిన్ ఎలర్జీ వస్తుందని, ఆయా బాగాలను విద్యార్థి నాయకులకు చూపించారు. ఈ సందర్భంగా ఏఐఎస్బి ఉపాధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన తణుకు పాలిటెక్నిక్ కళాశాలలో నీరు, ఆహారం నాణ్యత లేకపోవడం విచారకరమని తక్షణమే వాటిని శుద్ధి చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కళాశాల సిబ్బందిని కోరారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపల్ తులసి రాధాను వివరణ కోరగా మంచినీటి ట్యాంకులను తరచుగా శుభ్రం చేస్తున్నామని, అయితే వాటర్ పైపు లైన్లు క్షీణదశకు చేరుకోవడంతో నాణ్యమైన నీరు సైతం కొన్నిసార్లు కలుషితవుతుందని తెలిపారు. ఇప్పటికే పైపులు మార్చవలసిన విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకెళ్లామని ఆ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వివరించారు. విద్యార్థుల తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని మాటిచ్చారన్నారు.

## విశేషాలంకరణతో వెంకటేశ్వర స్వామి



అత్తిలి -జనవరి 3( ప్రభాత వార్త) :ఉరదాళ్లపాలెం పెద్దరోడ్డు సెంటర్ వద్ద ఉన్న ఆరు దేవాలయం లో గల వెంకటేశ్వర స్వామి వారికి విశేషముగా పుష్పమాలలతో అలంకరించారు. నేతిదీపకాంతులలో,నవనీత హారతి తో భక్తులకు దివ్య

## విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణి



అత్తిలి -జనవరి 3 (ప్రభాతవార్త ) :బల్లిపాడు జడ్పీ హై స్కూల్ విద్యార్థులకు లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఈత మణికుమార్ జ్ఞాపకార్థం బల్లిపాడు గ్రామస్తులు ఆకుల రామచంద్ర రావు సహాయంతో ఉచిత కంటి స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించిన 24 మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వంట చేసేవారిలో -2 ఇద్దరికీ లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ పట్నాల వెంకటేశ్వరరావు (బాబు) అత్తిలి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శిరగాన నాగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డి కొండబాబు, ఆకుల రామచంద్రరావు, కసిరెడ్డి అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరణి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అధికంగా వాడకం పై ర్యాలీ.



ఆగిరిపల్లి జనవరి 3 ప్రభాతవార్త :మండల వ్యవసాయాధికారి అధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయము నుండి బస్ స్టాండ్ వరకు యూరియా అధికంగా వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి, యూరియా వాడకం తగ్గించండి అనే నినాదాలతో వ్యవసాయ కార్యాలయ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో శనివారం ర్యాలీ నిర్వహించారు. యూరియా అధికంగా వాడటం వలన పంటలకు తక్షణం లాభం ఇచ్చినట్లే అనిపించినా దీర్ఘకాలంలో నేలను నీటిని నాశనం చేస్తుంది. అందువలన రైతులందరూ సమతులంగా ఎరువుల వాడకం చేపట్టాలని తెలియచేసారు. యూరియా కు బదులుగా నానో యూరియా వాడాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి భవాని, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆగిరిపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వల్లగాని గంగాధరరావు,పామర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు.



ఆగిరిపల్లి జనవరి 3 ప్రభాతవార్త :విద్యార్థులు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షించడం వారి ప్రయోజనాలు కాపాడటమే పోక్సో చట్టమని సీఐ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలు చట్టాల గురించి వివరించారు. ఎస్సై కే శుభశకర్ మాట్లాడుతూ పాఠశాల మైదానంలో బయట వ్యక్తులు వచ్చి మైదానాన్ని పాడు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



లింగన బోయిన చర్ల గ్రామంలో ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్ ను గజమాలతో సత్కరించిన వైద్యులు. ప్రభాతవార్త నరసాపురం

## రైతు నేతలకు సత్కారం



భీమవరం జనవరి 3 ప్రభాతవార్త : రైతు కార్యాచరణ సమితి ఆంధ్రప్రదేశ్ నాయకులు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులకు మంతెన వెంకట సూర్యనారాయణ రాజు 96 వ జయంతి కార్యక్రమాన్ని చిన్న మీరం గ్రామంలోని శ్రీ యోగానంద వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కలిదిండి గోపాలకృష్ణంరాజు, పాతపాటి మురళి రామరాజు, మేళం దుర్గాప్రసాద్, గొట్టుముక్కల భీమరాజు, మంతెన కృష్ణంరాజు, వడ్డీ సుబ్బారావు, దాట్ల లక్ష్మీపతి రాజు, పెనుమత్స అప్పలరాజు, కోళ్ల సీతారామయ్య, పేరిచర్ల లక్ష్మణ, భూపతి రాజు సత్యనారాయణ రాజు, పోశం శెట్టి మురళి, దాట్ల రామకృష్ణారాజు, పెనుమచ్చ సీతారామరాజు, పీవీ కృష్ణంరాజు, బోడపాటి పెదబాబు, ఆనందరావు, గంట సుందర్ కుమార్, గోపిశెట్టి మురళీ కృష్ణా రావు లను మంతెన రవి వర్మ గారు, కుటుంబ సభ్యులు హిమ, ఉమా లు ఘనంగా సత్కరించారు.


## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి.

### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం టౌన్, జనవరి 3 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, క్షేత్రస్థాయిలో సమస్యలపై పై మండలాల వారీగా సంబంధిత ఆర్డీవోలు,తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. విఆర్వోలు రైతుల ఇంటిఇంటికి వెళ్లి పట్టాదారు పాసుపుస్తకాలు అందించి వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. పట్టాదారు పాస పుస్తకాలలో తప్పులు ఉంటే అటువంటి వాటిని పంపిణీ చేయవద్దని సూచించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు జనవరి 9వ తేదీ లోపుగా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను నూరు శాతం అందించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. రీ సర్వే గ్రామసభల నిర్వహణ సమయంలో రైతుల నుండి ఎక్కువ సమస్యలు వచ్చిన గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యటించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఏఐతో మోదం.. ప్రమోదం.



. ప్రభాతవార్త నరసాపురం రూరల్ వర్తమానం లో ఏ ఐ తో లాభాల ఉన్నట్లే నష్టాలు ప్రమాదం కూడా ఉందని సాఫ్ట్వేర్ నిపుణులు ఏ ఐలో నిష్ణాతులు ప్రమోద్ కుమార్ కె ప్రేమ సాయి అన్నారు. స్వర్ణాంధ్ర కళాశాలలో జరిగిన ఏయ్ ఇష్టా గోస్టు సమావేశంలో వారు మాట్లాడారు. ఏఐతో సాఫ్ట్వేర్ రంగం మరింత దూసుకుపోతోందన్నారు. అలాగే ఉద్యోగ నష్టాలు కూడా ఉంటాయని భావ స్వరూపృత దెబ్బ తింటోందన్నారు. వాటిని సమతుల్యం చేసుకుంటూ ఏఐ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎమ్మెస్ కిరణ్మయి కళాశాల చైర్మన్ కే సత్యనారాయణ కే వి త్రినాథ్ స్వామి ఏ శ్రీహరి సురేష్ కుమార్ గోపీచంద్ పాల్గొన్నారు.

## బాలుని మృతి ఘటన బాధ్యులపై చర్యలు

- అంగన్వాడీ టీచర్,ఆయాలను విధుల నుంచి తొలగించిన అధికారులు
- వారినే కొనసాగించాలంటున్న గ్రామస్తులు
- ఐదు రోజులుగా విద్యార్థులను అంగనవాడీలకు పంపని తల్లిదండ్రులు



వేలేరుపాడు, జనవరి 3, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం రామవరం గ్రామంలో ఐదు సంవత్సరముల మడకం హన్సిక్ అంగన్వాడీ కేంద్రం వద్ద డిసెంబర్ మూడవ తారీఖున పాముకాటుకు గురై మరణించడం జరిగింది, దాని కారణంగా సెల్లక్ష కమిటీ మరియు కలెక్టర్ ఆదేశాల ప్రకారం అంగనవాడి కార్యకర్త అర్జ సుతీలు మరియు సహాయకురాలు మడకం పద్మలను డిసెంబర్ 29న విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రామవరం అంగనవాడి సెంటర్ కు ఇన్చార్జిలను నియమించగా గ్రామస్తులు వ్యతిరేకించారు. అంగనవాడి కార్యకర్త మరియు సహాయకురాలను తొలగించడం సబబు కాదని ప్రమాదవశాత్తు జరిగిన దానికి వీరిని పూర్తి బాధ్యులను చేయడం సబబు కాదని గ్రామస్తులుగా సంఘటన జరిగిన సమయంలో ఎటువంటి దాడులు చేయడం గాని కేసులు నమోదు చేయడంగాని జరగలేదని వీరి సేవను గుర్తించి వీరిని కొనసాగించాలని లేదంటే విద్యార్థులను అంగన్వాడీలకు పంపమని చెప్పి గత ఐదు రోజులుగా విద్యార్థులను అంగనవాడీలకి పంపకుండా భీష్మించుకు కూర్చున్నారు గ్రామస్తులు. సిడిపిఒ అనంతలక్ష్మి సూపర్వైజర్ లక్ష్మీ కుమారి లు గ్రామస్తులకు ఎంత సర్ది చెప్పినప్పటికీ గ్రామస్తులు అంగీకరించడం లేదు, గత 30 సంవత్సరాలుగా వారు చేస్తున్న సేవలను గుర్తించి అధికారులు త్వరగా స్పందించి పాతవారినే కొనసాగించి అంగనవాడి నిర్వహించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ



భీమవరం రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :పల్లెప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 లో భాగంగా శనివారం భీమవరం మండలంలో సుమారు రూ 2 కోట్ల 34 లక్షల 70 వేల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజిబాబు, భీమవరం నియోజకవర్గ పోలిట్ బ్యూరో సభ్యురాలు శ తోట సీతారామలక్ష్మి తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. దొంగపిండిలో రూ 6 లక్షలతో సీసీ రోడ్లు, కొత్త పూసలమర్రులో రూ 15.20 లక్షలతో సీసీ రోడ్లు శంకుస్థాపన, పాత పూసలమర్రులో రూ 14 లక్షలతో సీసీ రోడ్లు, గూట్లపాడులో రూ 20 లక్షలతో సీసీ రోడ్డు, రూ 40 లక్షలతో హెల్త్ క్లినిక్ భవనం, లోసరిలో రూ 36 లక్షలతో హెల్త్ క్లినిక్ భవనం, తోక తిప్పలో రూ 24 లక్షలతో సీసీ రోడ్డు, గొల్లవానితిప్పలో రూ 20 లక్షలతో జేఎస్ బి రోడ్డులకు భీమవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కలిదిండి సుజాతరామచంద్రరాజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు, సర్పంచ్లు, ఎంపీపిలు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, బ్యాంక్ సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



పెనుమంట్ర-ప్రభాతవార్త,: మండలంలోని మార్టేరు కూడలిలో మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి రొబ్బి భాస్కరరావు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి, కడలి సుబ్రహ్మణ్యం, పాల నాగవర ప్రసాద్, కడలి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటరమణ కుమార్ ,కడలి లక్ష్మీనారాయణ, కడలి శ్రీను, గుబ్బల వెంకటేశ్వరరావు, ఇళ్ల మహేష్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో మృతి పట్ల సంతాపం



మొగల్తూరు, జనవరి 3(ప్రభాతవార్త) మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయములో శనివారం ఉదయం గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ అధ్యక్షతన స్వర్గీయ మండల డిప్యూటీ ఎంపీడీవో ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్న) సంతాప సభ నిర్వహించారు. సభలో మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్. త్రిశూలపాణి పాల్గొని మాట్లాడుతూ నాగేశ్వరరావు మృతి వార్త వారి అభిమానులను ఎంతగానో బాధ కలిగించిందన్నారు. అందరి మనసులలోనూ మంచి వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు క్రింద స్థాయి సిబ్బందితో చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో సఫ్లికృతం అయ్యేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేసేవాడని, అతనితో తనకి గల అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పాలకవర్గం సహకారంతో ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బోనం వెంకట నరసింహారావు, ఫిషర్ మాన్ సొసైటీ అధ్యక్షుడు మోకా ఏడుకొండలు, పాల రాంబాబు, మెండే రాజేష్ కుమార్, దేశం శెట్టి శ్రీనివాస్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు



మొగల్తూరు జనవరి 3(ప్రభాతవార్త ) మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామపంచాయతీ పరిధి మొళ్లపర్రు గ్రామ సమీపంలో కనకదుర్గ బీచ్ లో వెలసి ఉన్న శ్రీ మత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ఉదయం యలమంచిలి లంక గ్రామానికి చెందిన పొన్నమండ నరసింహస్వామి, వరలక్ష్మి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు పలు గ్రామాలనుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన స్వీకరించాడు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా దగ్గరుండి నిర్వహించారు.

## విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులలో ప్రేరణ కలిగించాలి

### వట్లూరు జెడ్పి స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి.



ఏలూరు, డిసెంబర్ 03. (ప్రభాతవార్త ప్రతినిధి). :విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులలో ప్రేరణ కలిగించి నూరుశాతం ఉత్తీర్ణత దిశగా ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉపాధ్యాయులను ఆదేశించారు. వట్లూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కష్టంతో కాదు.. ఇష్టంతో చదివితే విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో విద్యార్థులలో విద్య ప్రాముఖ్యత పై అవగాహన కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణతో విద్యార్థులు శ్రద్ధతో చదువుతారని, దాంతో ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. తరగతిలో విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు ఏ సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, ఆయా సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు.

## సీసలిలో యదేచ్ఛగా మట్టి త్రవ్వకాలు

- అధిక లోడులు, మితిమీరిన వేగంతో వాహనాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



ఉండి, జనవరి 2, ప్రభాతవార్త :కాళ్ల మండలం సీషలి గ్రామంలో మట్టి త్రవ్వకాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి. రాజకీయ అండదండలతో మట్టి వ్యాపారులు అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారు. అధిక లోడులతో మితిమీరిన వేగంతోను వ్యాపారులు మట్టిని రవాణా చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకెళ్తే మండలంలోని సీసలి గ్రామంలో కొందరు ఆక్వా రైతులు చెరువులను పూడిక తీస్తున్నారు. దీనిని అదునుగా భావించిన మట్టి వ్యాపారులు వ్యాపారం వైపు మళ్లిస్తున్నారు. చెరువులో పూడుకను తొలగించి ఆ మట్టిని బయటకు తరలిస్తామని, తదనంతరం చెరువులను బాగు చేసి రైతులకు అప్పగించే విధంగా ఒప్పందం కుదుర్చుకొని స్థానికంగా కొందరు వ్యాపారులు మట్టి వ్యాపారం సాగిస్తున్నారు. అటు రెవెన్యూ అధికారులను, ఇటు మైనింగ్ అధికారులను సైతం కళ్ళు కప్పి లక్షల గడిస్తున్నారు. రాజకీయ నాయకుల పేర్లు చెప్పి అధికారులను బెదిరిస్తూ మట్టి వ్యాపారానికి బరితెగిస్తున్నారు. ట్రిప్పర్లలో అధిక లోడును వేసి మితిమీరిన వేగంతో భీమవరం తదితర ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నారు. గతంలో మట్టిలోడులకి కింద పడి అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయితే దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులు గానీ, పోలీసులు గాని నోరు విప్పకు పోవడం గమనార్హం. లంచాల మత్తులో జోగుతున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని కొందరు విమర్శిస్తున్నారు. ఈ విషయమై స్థానిక తహసీల్దారును వివరణ కోరగా పొంతన లేని సమాధానం ఇవ్వటం ఆశ్చర్యం. మట్టి త్రవ్వకాలపై వివరణ అడిగితే ఫెసరీస్ అధికారులను కలవండి అంటూ తాహసిల్దారే సూచించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కావున దీనిపై సంబంధిత ఉన్నతాధికారుల స్పందించి మట్టి తవ్వకాలపై విచారణ జరపాలని, అలాగే మితిమీరిన వేగాన్ని అదుపు చేసి అధికలోడులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ నందు ప్లేసెమెంట్ డ్రైవ్



ప్రభాతవార్త నరసాపురంస్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కాలేజీ నందు జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూ నందు 8 మంది కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థినులు 1.32 లక్షల వేతనం తో ఉజీశ్రీశ్రీజీనిబి ఇజీతీవవతీ గానీశ్రీశ్రీబీబితీనీనిబ ఖఱ. ఒఱ నకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.స్.కిరణ్మయి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థినులను కళాశాల యజమాన్యం చైర్మన్ కె .వి సత్యనారాయణ, కోశాధికారి కె .వి స్వామి ,డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మరియు అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

## మహిళా విద్యకు మార్గదర్శిని



ఏలూరు ప్రభాతవార్త: మహిళా విద్యకు బాటలు వేసి, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా ఈ రోజు జిల్లా పరిషత్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన ఆమె విగ్రహానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, సావిత్రి భాయ్ పూలే మహిళల విద్య, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా రిజిస్ట్రార్, బీసీ జేఏసీ నాయకులు లంక వెంకటేశ్వరావు , రాష్ట్ర బీసీ-ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ విఠల్ కుమార్ గారు, జిల్లా బీసీ-ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పామర్తి యేసురాజు గారు, బీసీ నాయకులు గోపాలకృష్ణ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ప్రభాతవార్త నరసాపురం నరసాపురం మండలంలోని వేములదీవి గ్రామంలో వెలసిన శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సతీసమేతంగా హాజరై శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒడుగు ఏసు మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా టీచర్లకు ఘన సత్కారం



ప్రభాతవార్త నర్సాపురం :మండలం వేములదీవి గ్రామంలోని కాపులకొడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు హాజరై మాట్లాడుతూ?స్త్రీ విద్యకు దిశానిర్దేశం చేసి, సామాజిక న్యాయ పోరాటానికి పునాది వేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే. మహిళలు, దళితులు, శూద్రులు విద్య పొందకూడదనే కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, విద్యే విముక్తికి మార్గమని నిరూపించిన ఆదర్శవంతురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, నరసాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు, నరసాపురం మండలం తెలుగు యువత అధ్యక్షులు దొంగ మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవల్లి నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బాలం ప్రతాప్,ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ సంకరపు వెంకటేశ్వర్లు, నంద్యాల హనుమంతు, మైలా జయరాం, మైలా అమ్మన్న,వేములదీవి గ్రామ సర్పంచ్ ఒడుగు ఏసుబాబు, వైస్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అబల చదువుకు ఆమె అడుగు జాడ

### వనమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుక



ప్రభాతవార్త నరసాపురం"సావిత్రి భాయి పూలే 195 వ జయంతి" సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్ ఇంటి వద్ద సావిత్రిబాయి పూలే కు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించటంజరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడాల సునీత, నియోజకవర్గం అధ్యక్షురాలు వాకా వర లక్ష్మి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మోకా శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోలా కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు కోప్పడి ప్రభు,కామడి గంగాధర్, ఉమా మహేశ్వరరావు, గుడాల నాని తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూసావిత్రీభాయి పూలే భారతదేశం తొలి మహిళా ఉపాధ్యాయురాలు.స్త్రీ విద్య కోసం ఎంతగానో కృషి చేసారు. 1848 లో మహిళల విద్య కోసం స్కూల్ స్థాపించి, ఎన్నో అవమానాలు ఎదురైనా వాటిని తట్టుకుని 4 సంవత్సరాల లో 20 స్కూల్స్ స్థాపించటం జరిగింది అనిఆడవాళ్ళకి చదువు లేకపోతే సమానత్వం లేదని ఆమె స్త్రీ విద్యకు కృషి చేసారని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ ఆ రోజుల్లో ఎన్నో అవమానాలు ఎదురైనా వాటిని తట్టుకుని ఆవిడ స్త్రీ విద్యకు కృషి చెయ్యటం వల్లే ఈ రోజు మహిళలు డాక్టర్లు గా ఇంజనీర్లు గా న్యాయవాదులుగా ఉన్నత స్థాయి లో వున్నారంటే అది సావిత్రిబాయి పూలే కృషే నని కొనియాడారు.

## కొత్త పాస్ పుస్తకాలు అందించిన జాయింట్ కలెక్టర్.



అత్తిలి/ గణపవరం-జనవరి3.( ప్రభాతవార్త):రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో భూమి రికార్డుల్లో తప్పులను సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు గణపవరం మండలంలోని సిహెచ్ అగ్రహారం చిలకంపాడు స్కూలు వద్ద ఏర్పాటుచేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంనకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని 20 మందికి పట్టాదారు పాస్ పుస్తకములు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో భూ రికార్డుల తప్పులు సరిచేసి మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. జనవరి 2వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రీసర్వే పూర్తి చేసుకున్న గ్రామాలలో ముందుగా షెడ్యూల్ లో ప్రకటించిన తేదీల ప్రకారం గ్రామ సభలు నిర్వహించి ప్రజాప్రతినిధుల సమక్షంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సేవలను ప్రజల ముంగిటికే వచ్చి అందిస్తున్నట్లు తెలిపారు. పాత పట్టాదారు పాస్ పుస్తకములను సంబంధిత రెవెన్యూ అధికారులకు అందజేసి కొత్త పాస్ పుస్తకములను పొందాలని సూచించారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సపట్ల ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు అన్ని విధాల సంతోషంగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వై కె వి అప్పారావు, డిటి విజయరత్నం, వీఆర్వో మాలతి, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.